సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.



సంపుటి 18 | సంచిక 165

ఆదివారం | 6 ఏప్రిల్ 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర శుద్ధ నవమి రా.11.38, పునర్వసు ఉ.10.00 వర్జ్యం సా.6.00 నుంచి 7.36 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.21 వరకు

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు



సూర్య పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీరామనవమి శుభాకాంక్షలు

## ప్రధానికి మరో దేశ అత్యున్నత
# పురస్కారం

- శ్రీలంకలో ప్రధాని మోడీకి గ్రాండ్ వెల్కమ్
- ఘనస్వాగతం పలికిన అధ్యక్షుడు దిసనాయకే
- సైనిక గౌరవ వందనం స్వీకరించిన ప్రధాని మోడీ
- భారత్, శ్రీలంక మధ్య తొలిసారి ప్రతిష్టాత్మక రక్షణ సహకార ఒప్పందం
- రక్షణ సహా పలు కీలక రంగాలకు సంబంధించిన ఒప్పందాలు
- అనేక సమయాలలో లంకకు భారత్ అండగా ఉందన్న మోడీ





6లో

భారత ప్రధాని నరేంద్ర మోడీకి మరో దేశ అత్యున్నత పురస్కారం లభించింది. శ్రీలంక అత్యున్నత పురస్కారమైన మిత్ర విభూషణ అవార్డును ఆ దేశ అధ్యక్షుడు దిసనాయకే ప్రధాని మోడీకి ప్రదానం చేశారు. శ్రీలంక అత్యున్నత పురస్కారం లభించటం 140కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు మోడీ తెలిపారు.

## ట్రంప్ చర్యలతో యూఎస్‌లో ఉద్యోగాలుండవ్

జేపీ మోర్గాన్ అమెరికా జీడీపీపై పెంచిన ట్రంప్ సుంకాల ప్రలాభం-0.3 శాతం వరకు ప్రభావం ఉంటుందని.. అంచనాఈ ఏడాదిలోనే ఆర్థిక మాంద్యం రావొచ్చని హెచ్చరికలుప్రముఖ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జేపీ మోర్గాన్ వెల్లడి


6లో

## 86 మంది మావోయిస్టులు లొంగుబాటు


7లో

భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఎదుట 86 మంది మావోయిస్టు దళ సభ్యులు ఈరోజు లొంగిపోయారు.

- మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో లొంగుబాటు
- లొంగిపోయిన వారికి రూ. 25 వేల చెక్కు అందజేత
- ఇటీవల కాలంలో 203 మంది మావోయిస్టుల లొంగుబాటు
- ప్రభుత్వ సహాయం అందుకోవాలని ఐజీ పిలుపు

## జనజీవన స్రవంతిలో
# కలవండి

**మావోయిస్టులు ఆయుధాలు వీడండి : అమిత్ షా**

- గతేడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగు బాటు
- ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే ఆయుధాలు విడిచిన 521 మంది మావోలు
- దంతేవాడలో పర్యటిస్తున్న కేంద్ర హోమ్‌మంత్రి అమిత్ షా


6లో

మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఛత్తీస్గఢ్లోని దంతేవాడలో పర్యటిస్తున్న ఆయన.. రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్డూమ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026 నాటికి నక్సల్ సమస్య అంతమవుతుందని అమిత్ షా ఉద్ఘాటించారు.

## తెలంగాణకు రెండు రోజులు వర్ష సూచన

- ద్రోణి ప్రభావంతో తెలంగాణలో కురుస్తున్న వర్షాలు
- 7, 8 తేదీల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయన్న వాతావరణ కేంద్రం
- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరిక



3లో

## శ్రమ పడండి ఫలితాలు చూస్తారు


3లో

- 1987లో ఎస్ఆర్ఆర్ అధ్యక్షుడిని
- 30 ఏళ్లు ఫుల్ టైమర్ గా పార్టీ కోసం పని చేశా
- గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## హెచ్‌సియు భూములపై
# దుష్ప్రచారం తగదు

- హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం
- కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన


3లో

కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్ బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్ లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు.

## రైతులను వ్యాపారవేత్తలుగా
# మారుస్తాం


3లో

- పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ అనుకూలం
- పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం
- లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను కోరిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

## సన్న బియ్యం పంపిణీ
# దేశానికే ఆదర్శం

- చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలకు పెద్దపీట
- పేద ప్రజల పక్షాన నిలిచే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- అటవీ,పర్యావరణం,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ


7లో

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ లో రేషన్ దుకాణాలను లబ్ధిదారులకు సన్న బియ్యం అందించారు.


## అంతా ఇంతే!




కంచ గచ్చిబౌలి భూములపై సర్కార్ మీద వదలడానికి బాణాలు సార్

## మళ్లీ భూకంపం

- ఇండియా సహా పలు దేశాల్లో ప్రకంపనలు
- పలు ప్రాంతాల్లో భూమి కొన్ని సెకండ్లపాటు కంపించినట్లు నివేదికలు
- భవిష్యత్తులో భారీ భూకంపం వచ్చే ప్రమాదం
- హెచ్చరించిన నిపుణులు


6లో

భారత పొరుగు దేశం నేపాల్ లో శుక్రవారం సాయంత్రం స్వల్ప తీవ్రత గల భూకంపం నమోదైంది. రిక్టర్ స్కేల్లో 5.0 తీవ్రతతో ఈ భూకంపం గర్ఖాకోట్కు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో, 20 కిలోమీటర్ల లోతులో ఏర్పడింది. ఈ ప్రభావం కారణంగా ఉత్తర భారతదేశంలో కూడా పలు ప్రాంతాల్లో భూమి కొన్ని సెకండ్లపాటు కంపించినట్లు నివేదికలు వచ్చాయి.నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రకారం.. ఈ భూకంపం శుక్రవారం సాయంత్రం 7.52 గంటలకు నమోదైంది.

## తొమ్మిదో షెడ్యూల్‌తోటే
# రిజర్వేషన్ల పరిరక్షణ

- మహనీయుల పోరాటంతోటే రిజర్వేషన్లు వచ్చాయి
- సామాజిక న్యాయ ఛాంపియన్ తమిళనాడు - తమిళనాడు ఎంపీ విల్సన్
- పెరియారు అన్నాదొరై కరుణానిధి వల్లనే బీసీల రిజర్వేషన్లు ఎంపీ విల్సన్
- చట్టాలు లేకుండా జీవోలు తెస్తే కోర్టులు కొట్టివేస్తున్నాయి: జస్టిస్ ఈశ్వరయ్య
- బీసీ సంఘాలు బీసీ ఉద్యోగాలు ఏకమై పోరాడాలి : రిటైర్డ్ ఐఏఎస్ టీ. చిరంజీవులు



3లో


భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చితేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పరిరక్షణ ఉంటుందని ప్రముఖ రాజ్యాంగ నిపుణులు న్యాయవాది తమిళనాడు ఎంపీ విల్సన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం, ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ సంయుక్తా ఆధ్వర్యంలో సామాజిక న్యాయానికి 42% బి సి రిజర్వేషన్లు దిక్సూచి అనే అంశంపై శనివారం నాడు హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో సదస్సు జరిగింది

## ప్రతి కార్పొరేట్ కంపెనీ ఓ గ్రామాన్ని దత్తత తీసుకోవాలి

- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపు
- నిర్మాణ్ ఆర్గనైజేషన్ నేతత్వంలోని వన్ కార్పొరేట్ వన్ విలేజ్


3లో

రాష్ట్రంలోని ప్రతి కార్పొరేట్ కంపెనీ ముందుకొచ్చి ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలనీ, గ్రామీణ తెలంగాణను మోడల్ తెలంగాణగా మార్చాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్. డి. అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. ములుగులో గిరిజన గ్రామాలకు గ్రామ దత్తత కార్యక్రమాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు.



## బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు పీ4తో శ్రీకారం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా వెనుకబడిన వర్గాలు ఉన్నత స్థానంలోకి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ4 అనే విప్లవాత్మకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. శిఖామణి సెంటర్ లో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. శిఖామణి సెంటర్ లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు ఎంపి కేశినేని శివనాథ్ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం పోరాడి నవయుగ వైతాళికుడు బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త, సమతా వాది, స్వాతంత్ర్య సమరయోధుడు జగ్జీవన్ రామ్ అన్నారు.
బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేసే పీ4 కార్యక్రమం వల్ల 40 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని, అట్టడుగు నుండే 20 శాతం మంది పేదలకు, ధనికులుగా ఉండే 10 శాతం మంది విద్యా, వైద్య, ఇతర మౌలిక వసతులు సహకారాలు అందించటమే పీ4 లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కొండపల్లి లక్ష్మణరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి దోమకొండ రవికుమార్, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, ఎపి బిల్డింగ్ అదర్స్ కన్స్ట్రక్షన్ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, 2వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు దాసరి గాబ్రియేల్, 3వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు బాబురావు, 6వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పడాల గంగాధర్, టిడిపి నాయకులు మాదిగాని గురునాథం, చాట్ల రాజశేఖర్, వేశ్యపోగు జాన్ భాస్కర్, నరసింహాచౌదరి, అబీద్ హుస్సెన్, వేదవ్యాస్,పట్నాల హరిబాబు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పిలుపుతో పీ4కి అనూహ్య స్పందన

● సొంత డబ్బులతో కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి ప్రసాద్ సీడ్స్ సంసిద్ధత ● లిఫ్ట్ స్కీం నిర్మాణానికి రూ. 10 కోట్ల వితరణ ఇస్తామన్న ప్రసాద్ సీడ్స్ చైర్మన్ ప్రసాద్ ● కొమ్మమూరు లిఫ్ట్‌తో కాకుమాను మండలంలో 5,315 ఎకరాలకు సాగునీటి స్థిరీకరణ ● రైతుల కోసం లిఫ్ట్ నిర్మాణానికి ముందుకు వచ్చిన ప్రసాద్ ఔదార్యాన్ని అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అట్టడుగున ఉన్న పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన పీ4 కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. ముఖ్యమంత్రి పిలువు మేరకు... పేదలకు చేయూతను అందించేలా పీ4 కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు సంపన్నవర్గాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు మార్గదర్శకులుగా ఉండి...బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో ఏకంగా సొంత నిధులతో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మించి ఇవ్వడానికి గుంటూరు జిల్లాలో ఒక పారిశ్రామిక వేత్త ముందుకు వచ్చారు. గుంటూరు జిల్లా కాకమాను మండలంలో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కెనాల్ ద్వారా నీటి సౌకర్యం ఉన్నా... చివరి భూములకు నీరు అందడం లేదు. ఇక్కడ లిఫ్ట్ నిర్మిస్తే ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయి. దీంతో ఈ సమస్యను పరిష్కరించడానికి పి4పై సిఎం ఇచ్చిన పిలువును అందుకుని ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ ముందుకు వచ్చారు. తమ సొంతూరులో రైతులు సాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడం ప్రముఖ విత్తన తయారీ సంస్థ ప్రసాద్ సీడ్స్ యాజమాన్యాన్ని కదిలించింది. సమస్య పరిష్కారం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వంతో భాగస్వాములు అవుతామని ఈ మేరకు ప్రసాద్ సీడ్స్ చైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రిని కలిసి వివరించారు. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్లు వితరణ ఇస్తామని చెప్పారు. తద్వారా తమ సొంతూరు కాకుమాను గ్రామంతో పాటు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో సాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ప్రసాద్ వితరణ ఎంతోమందికి స్ఫూర్తి

కారుమంచి ప్రసాద్ సూచించిన విధంగా కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు డీపీఆర్ సిద్ధం చేసి, త్వరగా అనుమతులు ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రసాద్ అందించే ఆర్థిక సాయం ద్వారా లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. సొంత గ్రామంలో రైతులకు మేలు చేసేందుకు పెద్దమనసుతో ప్రసాద్ ముందుకు రావడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. తాను ఏ ఆలోచనతో అయితే పి4 విధానాన్ని ప్రకటించానో.... దాన్ని అర్థం చేసుకుని వివిధ వర్గాల ప్రజలు ముందుకు రావడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని సిఎం అభిప్రాయ పడ్డారు.

### 4 దశాబ్దాలు గా సీడ్స్ బిజినెస్

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను గ్రామానికి చెందిన కారుమంచి ప్రసాద్ 4 దశాబ్దాలుగా విత్తన వ్యాపారంలో ఉన్నారు. 1995 నుంచి ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన సహాయం చేస్తూ వస్తున్నారు. పెదనందిపాడు లిఫ్ట్ స్కీంను పూర్తి చేయడానికి 1995లో ఆయన ఆర్థిక సాయం అందించారు.
43 కి.మీ పొడవున్న కొమ్మమూరు కాలువలో చివరి 10 కి.మీ. మేర భూములకు ఎన్నాళ్లగానో సాగునీరు సరిగ్గా అందడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ ను నిర్మించాల్సి ఉంది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాకారమైతే కాకమాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు పుష్కళంగా నీరు అందుతుంది. అలాగే కాకమాను మండలంలో ప్రజలకు తాగునీటి సమస్య తీరుతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి 10 కి.మీ. పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువ అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టుకు సాయం చేసేందుకు ప్రసాద్ ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.

## రైతన్న పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నిడదవోలు: రైతులు పండించిన ప్రతీ గింజను కొనాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం సాయంత్రం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం మోర్తా గ్రామంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడుతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు గొప్పదనాన్ని, రైతన్నల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును మంత్రి కందుల దుర్గేష్ స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రైతులకు తాము పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర కంటే అధిక ధర లభిస్తే నచ్చిన చోట అమ్ముకోవచ్చని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్ లో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని 2 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2.50 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ విషయమై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అంగీకారం తెలిపారని వివరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంతో రైతులంతా సంతోషంగా ఉన్నట్లు గమనించానన్నారు.గతంలో రైతన్న ఆరుగాలం శ్రమించి పండించి పంటకు నెలలు గడిచినా రైతుల ఖాతాల్లో నగదు పడని సందర్భం చూశామన్నారు.ఈ క్రమంలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో గత ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను అధిగమించి కూటమి ప్రభుత్వం కేవలం 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందన్నారు.గతంలో రైతు భరోసా అని పేరు పెట్టి అన్నదాతలను మోసం చేశారని మంత్రి గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.ధాన్యం తేమశాతం విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, అటు ఇటుగా ఎలా ఉన్నా సేకరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపామన్నారు. ధాన్యం అమ్ముకునేందుకు వచ్చే రైతును నిరీక్షణ చేయవద్దని ఆదేశించామన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతు వెంటనే అమ్ముకునే సౌకర్యాన్ని కల్పించామన్నారు. మిల్లర్లకు గోనె సంచుల కొనుగోలుకు ప్రభుత్వం రూ. 3.75 ఇస్తోందన్నారు. ఈ నేపథ్యంలో నాణ్యత లేని సంచులను ఇవ్వొద్దని హెచ్చరించామన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు ఆంధ్రప్రదేశ్ కు అన్నపూర్ణలాంటివని గుర్తుచేశారు. రైతు ధాన్యం పండిస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. అన్నం పెట్టి ఆదుకునే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, నాయకులు, అధికారులపై ఉందని తెలిపారు.రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని పిలువునిచ్చారు. ఈ క్రమంలో మిల్లర్లకు సహాయపడాలన్నారు.

## చంద్రబాబు సర్కార్‌పై సుప్రీం కోర్టులో పిటిషన్ వేయనున్న రేవంత్ సర్కార్



ఏపీ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై సుప్రీం కోర్టును ఆశ్రయించనున్న తెలంగాణ ఇరిగేషన్ శాఖ స్టాండింగ్ కమిటీ మరియు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్న ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సెంట్రల్ వాటర్ కమిషన్(సీడబ్ల్యూసీ), అపెక్స్ కౌన్సిల్, గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ), కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగే విధంగా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మిస్తే చేతులు కట్టుకొని చూస్తూ కూర్చోము. ఏపీ ప్రభుత్వం బనకచర్ల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేంద్రం నుండి అక్రమంగా నిధులు తెచ్చి, నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించనుంది. చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నాడు.. బనకచర్ల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను అడ్డుకునేందుకు సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రజల తరువున పోరాడి తీరుతాం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

## భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘన స్వాగతం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గారికి ఘన స్వాగతం లభించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ , చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి ఈ. భీమారావు, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి మౌర్య, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితరులు గౌ. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి గారికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## జగన్-షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్‌గా ఉంది

● జగన్‌పై షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారన్న వేంపల్లి ● షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని వ్యాఖ్య ● డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆస్తుల పంపకానికి సంబంధించి వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీశ్ రెడ్డి విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఆమెను సీఎం చంద్రబాబు తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని చెప్పారు.
ఆ ఆస్తుల ఆస్తులు ఇవ్వలేదని షర్మిల అంటున్నారని సతీశ్ రెడ్డి విమర్శించారు.
జగన్, షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉందని చెప్పారు. టీడీపీ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందని... ప్రజలను దాన్నుంచి డైవర్ట్ చేయడానికి షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శించారు.
చంద్రబాబుకు మేలు చేసేందుకే షర్మిల... జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న నాదెండ్ల కుటుంబం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల శ్రీవారిని దర్శించుకుని సామాన్య భక్తుల వలె వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్ నందు కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సామాన్య భక్తులతో భోజనం చేశారు.
శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనానంతరం రంగనాయక మండపం నందు మంత్రికి వేద పండితులు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్ నందు కుటుంబ సభ్యులతో కలిసి సామాన్య భక్తుల వలె అందరితో కలిసి భోజనం చేసారు.

## వైసీపీ ఎంపీ మిథున్ అరెస్టుకు రంగం సిద్ధం?



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, అరెస్టుకు రంగం సిద్ధమై నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో ఉన్న ఆయనను అరెస్టు చేసేందుకు ఏపీ సీఐడీ పోలీసులు ఢిల్లీ వెళ్లారు. ఏపీ మద్యం కేసుకు సంబంధించి ఏక్షణమైనా ఆయన్ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వైసీపీ హయాంలో మద్యం వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గతేడాది సెప్టెంబర్ లో సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఇటీవల మిథున్ రెడ్డి, ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు. అయితే, మిథున్ రెడ్డి పిటిషన్ ను కొట్టివేస్తూ కోర్టు తీర్పునిచ్చింది. విచారణ సమయంలో మద్యం విధానంపై దర్యాప్తు తొలి దశలోనే ఉందని ఏపీ సీఐడీ హైకోర్టుకు తెలిపింది. మిథున్ రెడ్డిని నిందితుడిగా పేర్కొనలేదని తెలిపింది. దీంతో ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. అయితే, తాజాగా.. ఏపీ సీఐడీ బృందాలు ఢిల్లీ వెళ్లాయి. ఎంపీ మిథున్ రెడ్డి,అరెస్టుకు ఢిల్లీలో రంగంలో చేసినట్లు తెలు స్తోంది. ఆయన్ను అరెస్టు చేసి ఏపీకి తీసుకొచ్చే పనిలో సీఐడీ బృందం నిమగ్నమైనట్లు సమాచారం.

## నేటి నుంచి కోదండరామయ్య బ్రహ్మోత్సవాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : ఆంధ్రా భద్రాద్రి ఒంటిమిట్ట కోదండ రాముని బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఈ నెల 15వ తేదీ వరకు జరగనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన సీతారాముల కల్యాణం 11వ తేదీ సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు నిర్వహించనున్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేయటమే మా లక్ష్యం




● ఒక్క రోజులో అత్యధిక ఎస్‌హెచ్‌జి ఉత్పత్తులు ఆన్‌లైన్‌లో అమ్మకం ద్వారా గిన్నిస్ బుక్ రికార్డు ● ఎస్‌హెచ్‌జి సంఘాల సమగ్ర సమాచారం ఆన్‌లైన్ చేయడం అభినందనీయం ● ఈ ఏడాది 80వేల సంఘాలకు రూ. 8వేల కోట్ల రుణాలను పట్టణ పేద కుటుంబాలకు అందించాలన్నదే ధ్యేయం ● సీఎం ఆదేశాలతో మెప్మా సిబ్బందికి హెచ్‌ఆర్‌ఎంఎస్ రూపొందిస్తున్నాం ● పొంగూరు నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రానున్న మూడేళ్లలో లక్ష మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు. విజయవాడ లోని ఓ ప్రైవేటు కన్వేన్షన్ లో మహిళా వ్యాపారాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికపై ఒక రోజు వర్క్ షావును మంత్రి నారాయణ శనివారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ. బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురష్కరించుకుని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ముందుగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసుకున్న అన్ని కార్యక్రమాల్లో వంద శాతం ప్రగతి సాధించినందుకు సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒక్క రోజులో అత్యధిక ఎస్ హెచ్ జీ ఉత్పత్తులు ఆన్లైన్ ద్వారా అమ్మి గిన్నిస్ రికార్డు, మూడు వరల్డ్ రికార్డు యూనియన్ ద్వారా ప్రపంచ రికార్డులు సాధించినందుకు ప్రతి ఒక్కరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కేవలం మూడు నెలల్లోనే ఎస్ హెచ్ జీ ప్రొఫైలింగ్ ను పూర్తిచేసి పట్టణాల్లోని సంఘాల సమగ్ర సమాచారం ఆన్లైన్ చేయడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది కనీసం 80వేల సంఘాలకు రూ. 8వేల కోట్ల రుణాలను బ్యాంకు లింకేజీ ద్వారా పట్టణ పేద కుటుంబాలకు అందించాలని మెప్మా సిబ్బందికి మంత్రి శ్రీ. పొంగూరు నారాయణ ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా లక్ష మందికి లబ్ధినందించాలన్నారు. స్వయం సహాయక సంఘ మహిళల 20వేల ఉత్పత్తులను ఈ-కామర్స్ లో ఆన్బోర్డ్ చేసి ఈ ఏడాది రూ. 10వేల కోట్ల విలువైన విక్రయాలు జరపాలని లక్ష్యాన్ని నిర్దేశిస్తున్నట్లు పేర్కొన్నారు. మెప్మా లో ఖాళీలను త్వరలో పూర్తి చేస్తామన్నారు. మెప్మా సిబ్బందికి గౌరవ ముఖ్యమంత్రి హెచ్ఆర్ పాలసీని ఇచ్చారన్నారు. ఇప్పుడు మెప్మా సిబ్బందికి హెచ్ఆర్ఎంఎస్ ను రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలలో సుయోగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి సింగల్ విండో సిస్టం ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాలు పట్టణ పేదలకు అందించాలన్నారు. మెప్మాలో అన్ని విభాగాలలో డిజిటల్ ఇనిషియేటివ్ ల ద్వారా పారదర్శకత పెంచుటకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. మెప్మా లో ఈ-కామర్స్ పాలసీని రూపొందించి తద్వారా మన ఉత్పత్తులను దేశ, ప్రపంచ వ్యాప్తంగా విస్తృత మార్కెట్ కల్పించాలన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ. ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చెప్పిన విధంగా విజన్-2047 లో పేదరిక నిర్మూలన ఒక అంశమని, అలాగే ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ఉండేలన్నదే లక్ష్యమని మెప్మా సిబ్బంది తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఒక ఏడాదిలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చేయడం మన లక్ష్యమని, అయితే అదనంగా మరో 20వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంగా ముందుకు వెళ్లాలని పిలువునిచ్చారు. మహిళా పారిశ్రామికవేత్తల వార్షిక టర్నోవర్ రూ. కోటి కి పైగా ఉండాలా వారిని ప్రోత్సహించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అసంఘటిత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ లిట్రసీ, ఫైనాన్షియల్ లిట్రసీ పై అవగాహన పెంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.
అనంతరం స్వయం సహాయక సంఘ మహిళల కోసం మెప్మా అధికారిక వెబ్ సైట్, మహిళాకాశం యాప్, పట్టణ నిరాశ్రయుల వసతి గృహం కోసం నివాసం యాప్, సంఘాలలోని సదుపాయం కోసం మెప్మా లోన్ ఛార్జ్ క్రియేషన్ మెకానిజం, మెప్మా సిబ్బంది కొరకు హెచ్ఆర్ఎంఎస్ డాష్ బోర్డ్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. అలాగే అసంఘటిత కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఈ-శ్రమ్ పథకంతో అనుసంధానం చేస్తూ వారికి ఆర్థిక భద్రత కల్పించేందుకు గాను మెప్మా, కార్మిక శాఖ మధ్య అవగాహన ఒప్పందం(ఎంఓయూ) చేసుకున్నారు. ఎస్సీ లబ్ధిదారులకు మార్చి 2025, బ్యాంకు లింకేజీ రుణం రూ. 143.55 కోట్లు, పీఎం స్వానిధి రుణం రూ. 2.21 కోట్లు చెక్ లను మంత్రి నారాయణ చేతుల మీదుగా అందచేశారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఎస్సీ మహిళా వ్యాపారవేత్తలకు ప్రశంసాపత్రాలు, ఎక్స్ లెన్స్ సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ. ఎం.వి. శేషగిరి బాబు, మెప్మా మిషన్ డైరెక్టర్ శ్రీ. ఎన్. తేజ్ భరత్, ఏడీ శ్రీమతి ఐ. మాధవి, ఉన్నతాధికారులు, ప్రాజెక్ట్ డైరెక్టర్లు, స్వయం సహాయక మహిళలు, స్టేట్ మిషన్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలోనే కాదు అమరావతిలోనూ లులూ మాల్స్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హైపర్ మార్కెట్లు, మాల్స్, మల్టీప్లెక్స్ ల నిర్మాణం, నిర్వహణలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లులూ గ్రూప్ ఇంటర్నేషనల్ ఏపీలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టేందుకు ఓ అంగీకారానికి వచ్చింది. ఏపీ వాణిజ్య రాజధాని విశాఖలో ఆ సంస్థ ఓ మాల్ సహా కన్వెన్షన్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. విశాఖలో ఈ కంపెనీ దాదాపుగా రూ. 1,500 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనుంది. ఇలాంటి తరుణంలో ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం నవ్యాంధ్ర నూతన రాజధాని అమరావతిలో పర్యటించారు. వీరికి సహకారం అందించిన సీఆర్డీఏ అధికారులు.. అమరావతిలోని పలు ప్రాంతాలను దగ్గరుండి మరీ చూపించారు. ఈ పర్యటన అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇప్పటికే విశాఖలో మాల్, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు అంగీకరించిన లులూ గ్రూప్ ఇంటర్నేషనల్ సంస్థ అమరావతిలోనూ పెట్టుబడులు పెట్టేందుకు తన సంసిద్ధతను వ్యక్తం చేసినట్లుగా సమాచారం. విశాఖలో పెట్టుబడుల కోసం టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడుతో లులూ గ్రూప్ సంస్థ అధినేత యూసుఫ్ అలీ అమరావతి గురించి కూడా వాకబు చేసినట్లుగా తెలుస్తోంది. అమరావతి ఫ్యూచర్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు చెప్పడంతో అక్కడ కూడా పెట్టుబడులు పెట్టేందుకు అలీ ఆసక్తి చూపారట. ఈ క్రమంలోనే ఓ సారి అమరావతిలో పర్యటించి అక్కడి స్థలాలు, వాతావరణం తదితరాలను పరిశీలించాలని చంద్రబాబు కోరారట. ఈ కారణంగానే లులూ గ్రూప్ ప్రతినిధి బృందం శుక్రవారం అమరావతిలో పర్యటించినట్లు సమాచారం. అమరావతిలో పర్యటన సందర్భంగా భవిష్యత్తులో నగరం ఎలా ఉండబోతోంది?. ఎక్కడెక్కడ ఎలాంటి నిర్మాణాలు రానున్నాయి? నవ నగరాల రూపు రేఖలు ఎలా ఉంటాయి? జనాభా ఏ మేర పెరుగుతుంది? తదితర వివరాలను సీఆర్డీఏ అధికారుల ద్వారా తెలుసుకున్న లులూ బృందం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందట. విశాఖలో మాదిరిగానే అమరావతిలోనూ ఓ హైపర్ మాల్, కన్వెన్షన్ సెంటర్, మల్టీప్లెక్స్, ఐమ్యాక్స్ తదితరాలను ఓ సమూహంగా ఏర్పాటు చేయాలని భావిస్తోందట. ఇందుకోసం విశాఖలో మాదిరిగానే అమరావతిలోనూ ఆ సంస్థ రూ. 1,500 కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ఒప్పందం కుదిరే అకాశాలున్నట్లు సమాచారం.

# కూటమి ప్రభుత్వంపై ఎస్సీల్లో గుస్సా





● టీడీపీ ప్రభుత్వంలోనే పీతల సుజాత, రావెల కిషోర్ బాబులకు అవమానం ● ఇప్పుడు కొలికపూడి ఉదంతం ● గత ప్రభుత్వంలో ఎస్సీలకు నాలుగు మంత్రి పదవులు ఇప్పుడు రెండు ● వాస్తవాలను తెలుసుకోడానికి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలంటున్న ఎస్సీలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్టీఆర్ జిల్లాలోని ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైన తిరువూరు ఎమ్మెల్యే పై టిడిపి నాయకుల కసుబుస్సులు తగవు .ఆయనకు సామాజిక మద్దతు చాలా అవసరం .విద్యావంతుడైన కొలికపూడి శ్రీనివాసరావు అమరావతి జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా పనిచేసినప్పుడు అందరి మన్ననలు పొందారు .అదే వ్యక్తి ఎమ్మెల్యే అయ్యాక ఇప్పుడు ఎందుకు నచ్చడం లేదో తెలియ రావడం లేదు .ముక్కుసూటి తనంతో వ్యవహరించే శ్రీనివాసరావు వైఖరి ఆయన సొంత పార్టీకే మింగుడు పడడం లేదు. ఆ పార్టీలో ఒక వర్గానికి ఆయన వైఖరి నచ్చడం లేదు. గత ప్రభుత్వంలో అమరావతి రాజధాని కి ఆటంకాలు ఏర్పడినప్పుడు ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా అడ్డంగా నిలబడ్డ నాయకుడు కొలికపూడి శ్రీనివాసరావు. ఆయనకు ఇప్పుడు కనీస మద్దతు లభించకపోవడం ప్రశ్నార్థకం. దీనిపై విస్తృతమైన ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి వుంది .తిరువూరు నియోజకవర్గంలో స్థానిక నాయకులను ఒప్పించడం ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేలకు కత్తి మీద సాములా ఉంటుంది. కోనేరు రంగారావు లాంటి నాయకులు మినహా మిగిలిన వారికి అవస్థలు తప్పడం లేదు .అదే కోవలో ఇప్పుడు కొలిక్కిపూడి ఆ నియోజకవర్గంలో ఎదురీత ఈదాల్సివస్తుంది .ఈ విషయంపై తెలుగుదేశం పార్టీలో లోతైన చర్చ జరగాల్సి వుంది . ముఖ్యంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. టిడిపి పార్టీలో ఉన్న 135 మంది ఎమ్మెల్యేలలో ఏ ఎమ్మెల్యే ఎదుర్కోని పార్టీ వ్యతిరేకతను తిరువూరులో కొలిక పూడి చవిచూస్తున్నారు. ఇందుకు కారణమైన ఘటనలను పార్టీ వాస్తవ రూపం లో విశ్లేషించాల్సివుంది.
కొలికపూడికి ఎమ్మెల్యే పదవి కొత్త కావచ్చు కాని ఆయనకు పరిపాలన విధానంపై పట్టు ఉంది .అలాంటి వ్యక్తికి సవాళ్లు ఎందుకు ఎదురవుతున్నాయి.ఆ నియోజకవర్గంలో ఈయనను ఎందుకు టార్గెట్ చేశారు .రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే ఎస్సీలలో అపోహలు న్నాయి . ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక జనాభా కలిగిన ఎస్సీలకు కూటమి ప్రభుత్వంలో సముచిత స్థానం దక్కడం లేదనే అభిప్రాయం కానవస్తుంది. గత ప్రభుత్వంలో ఎస్సీలకు నాలుగు మంత్రి పదవులు దక్కగా ఇప్పటి కూటమి ప్రభుత్వంలో ఇద్దరితో సరిపెట్టుకోవాల్సి రావడం అందుకు ఒక ఉదాహరణ . ఇంతకు ముందు చంద్రబాబునాయుడు క్యాబినెట్ లో పీతల సుజాత , రావెల కిషోర్ బాబులు అవమానానికి గురయ్యారు . ఆ క్యాబినెట్ లో మిగిలిన మంత్రులంతా ధర్మాన్ని నాలుగు పాదాల మీద నడిపిస్తున్నట్టు వీళ్ళిద్దరే అక్రమాలకు పాల్పడినట్టు సుజాత, రావెల కిషోర్ ను మంత్రి పదవుల నుంచి తొలగించడం అప్పట్లో ఎస్సీ సామాజిక వర్గంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాగే ఇప్పుడు కొలికపూడి శ్రీనివాసరావును టార్గెట్ చేయడం ఎస్సీలకు ఏమాత్రం రుచించడం లేదు. ఈయనపై చర్యలు తీసుకోమని ఆ పార్టీలో వర్గం కత్తికట్టుకుని కూర్చుంది .దానికి పార్టీ పెద్దలు వత్తాసు పలకడం సమంజసం కాదు. తిరువూరు నియోజకవర్గంలో పరిస్థితి ఏ స్థాయికి చేరిందంటే ఎమ్మెల్యే కొలికపూడిని పక్కనపెట్టి ఆ నియోజకవర్గానికి మరో ఇన్చార్జి ని నియమించాలంటూ పార్టీ అధిష్టానం పై ఒత్తిడి చేస్తున్నారు. ఇది ఏమాత్రం హర్షించదగ్గ విషయం కాదు .దీనిపై అధిష్టానం మేథోమధనం చేయాలి .లేదంటే ఇప్పటికే అభద్రతాభావంతో ఉన్న ఎస్సీలు తిరుగుబాటు దిశగా పయనించే అవకాశం వుంది. ఇదిలా వుంటే విద్యావంతుడైన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పై పార్టీలో జరుగుతున్న దాడిని ఆ పార్టీలో ఉన్న ఎస్సీ పెద్దలు ప్రశ్నించకపోవడం పెద్ద విడ్డూరంగా వుంది .ఆ నాయకులు నోరు మెదపని విధానాన్ని యావత్ సామాజిక వర్గం గమనిస్తుంది ... ప్రశ్నిస్తుంది. ఈ నేపథ్యంలో కొలికపూడికి సామాజిక వర్గం మద్దతు పలకాల్సి వుంది .పార్టీలో ఓ వర్గం చేస్తున్న దాడిని ఇప్పటికైనా ముక్తకంఠంతో అడ్డుకోవలసి వుంది.

## బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దివంగత భాదుక ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, సమాజ సంస్కర్త స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం తెలంగాణ బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తిత్వం. దళితుల హక్కులను కాపాడుతూ, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా పాలన అందించారు. ఆయన తీసుకొచ్చిన గ్రీన్ రెవల్యూషన్ స్ఫూర్తిగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోంది. బిజెపి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. ఆయన ఒక గొప్ప విద్యావేత్త, సామాజిక స్పృహ కలిగిన మానవతావాది, పరిపాలనదక్షుడు, రచయిత, అభ్యుదయవాది. మొదటిసారిగా బిహార్ నుంచి శాసనసభ సభ్యుడిగా ఎన్నికై, ఉపప్రధానిగా దేశానికి సేవలు అందించారు. నైతిక విలువలు కలిగిన నాయకుడిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. రక్షణశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో పాకిస్తాన్తో జరిగిన యుద్ధంలో కీలకపాత్ర పోషించారు.

ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ పాలనను వ్యతిరేకిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ అందరికీ సమాన హక్కుల కోసం పోరాటం చేశారనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రరెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ హరీష్ బాబు, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ పడండి తరువాత పలితాలు చూస్తారు

● 1987 లో ఎస్ఆర్ఆర్ అధ్యక్షుడిని

● 30 ఏళ్లు ఫుల్ టైమర్ గా పార్టీ కోసం పని చేశా ● గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన సమయంలో గుర్తింపు వస్తుందని రావాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శనివారం ఇందిరాభవన్ లో యూత్ కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి సెక్రటరీ విష్ణు నాథ్ ,మంత్రి పొన్నం ప్రభాకర్ , ఏఐసీసీ సభ్యులు సంపత్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ,కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఎన్ఎస్యూఐ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నేను కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా 1991- 92 లో పని చేశా. పార్లమెంట్ సభ్యుడిగా ,ఇప్పుడు మంత్రి గా అయ్యా దానికి కారణం ఎన్ఎస్యూఐ. 10 ఏళ్లు ఓపిక గా నియంతృత్వానికి వ్యతిరేకంగా కోట్లాడిన. 1999 – 2002 దాక ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా అయ్యాను. మీరు నిరాశ పడకుండా కష్టపడి పని చేయండి. మీరు ముందు శ్రమ పడండి తరువాత పలితాలు వస్తాయని మంత్రి పొన్నం తెలిపారు. 1987 లో ఎస్ఆర్ఆర్ అధ్యక్షుడిని 30 ఏళ్లు ఫుల్ టైమర్ గా పార్టీ కోసం పని చేశా. 33 ఆర్టీఏ మెంబెర్స్ లో సగానికి పైగా ఎన్ఎస్యూఐ యూత్ కాంగ్రెస్ వాళ్ళకి ఇచ్చాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,సన్న బియ్యం,సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తుంది.. గతంలో ఎవరు ఇన్ని కార్యక్రమాలు చేపట్టలేదు.

ఇన్ని చేస్తున్న ప్రభుత్వం ప్రజల్లోకి మరింత వెళ్లాలి అంటే మీరే సైనికులుగా పని చేయాలి. అపోజిషన్ అవాస్తవాలు సోషల్ మీడియా లో ప్రచారం చేస్తున్నారు.. వాస్తవాలు చెప్తూ తిప్పికొట్టండి. మీరు పని చేయండి.. అందరికీ అవకాశాలు వస్తాయి. జూన్ ,జులై ,ఆగస్టు లోపు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి.. టికెట్ లు యూత్ కాంగ్రెస్ కోటా లో వస్తాయి. గెలవాలి..కోట్లాడలి. రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్ళండి. హెచ్సీయూ పై వ్యతిరేక ప్రచారం జరుగుతుంది ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలు చెప్పండి. సోషల్ మీడియా లోనే కాదు ప్రజల్లోకి వెళ్లండి. ప్రజా సమస్యల పై దృష్టి సారించండి. కాంగ్రెస్ నాయకులు అంటేనే ప్రజల్లో ఉంటారు. గట్టిగా కొట్లాడి శ్రమ పడి..ప్రజా కార్యక్రమాల్లో ఇన్వాల్వ్ అయి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని మంత్రి పొన్నం సూచించారు.

**నేడు ఉత్తరాఖండ్ వెళ్లనున్న మంత్రి పొన్నం ప్రభాకర్**

సామాజిక న్యాయం సాధికారత పై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డా.,వీరేంద్ర కుమార్ అధ్యక్షతన ఈనెల 7,8 తేదీల్లో డెహ్రాడూన్ లో జరగనున్న చింతన్ శివిర్ కార్యక్రమం. చింతన్ శివిర్ లో పాల్గొననున్న దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చేసిన వెనుకబడిన తరగతుల , షెడ్యూల్ కులాలు , షెడ్యూల్ తెగల కు చెందిన మంత్రులు. రెండు రోజుల పాటు డెహ్రాడూన్ లో జరగనున్న చింతన్ శివిర్ లో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలు , వారి సంక్షేమం ,అభివృద్ధి ,దేశానికి దిక్సూచిగా కుల గణన ,బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాల పై ప్రసంగించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ చింతన్ శివిర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ శాఖల ద్వారా ఉన్న చట్టాలు , అమలు చేస్తున్న పథకాలు రాష్ట్రాలు ,కేంద్రం కలిసి పని చేసే అంశం పై చర్చ. వెనుకబడిన తరగతులు ,షెడ్యుల్ కులాలు ,షెడ్యూల్ తెగలు,సీనియర్ సెటిజన్లు ,మధ్య వ్యసనం,మాదక ద్రవ్యాల దుర్వినియోగ బాధితులు,లింగమార్పిడి వ్యక్తులు,యాచకులు, మెన్యువెల్ స్కవెంజర్స్,సంచార తెగలు ,ఆర్థికంగా వెనుకబడిన వారు వైకల్యాలున్న వ్యక్తులు సమాజంలోని వివిధ విభాగాల ద్వారా సంక్షేమం కోసం వివిధ చట్టాలు పథకాల అమలు పై చింతన్ శివిర్ లో చర్చ జరుగనుంది.

## రైతులను వ్యాపారవేత్తలుగా మారుస్తాం

● పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ అనుకూలం

● పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం

● లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను కోరిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం(జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో పార్క్ హయత్లో నిర్వహించిన ఇండియా – లాటిన్ అమెరికా, కరీబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్ రెండో ఎడిషన్కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందు కొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్బాబు పేర్కొన్నారు

# హెచ్ సి యు భూములపై దుష్ప్రచారం తగదు

● హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం

● కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్ బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్ లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు.అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

## పదవీ బాధ్యతల నుంచి తప్పుకోనున్న సీఎస్ శాంతకుమారి




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణకు కొత్త ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ వస్తున్నారు. ప్రస్తుతం ఆ బాధ్యతలు నిర్వహిస్తున్న సీఎస్ శాంతకుమారి రిటైర్మెంట్ కాబోతున్నారు. దీంతో శాంత కుమారి స్థానంలో కొత్త సీఎస్గా రా వ ు క ృ ా ఎ ష్ణా రా వ ు న ు నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇక, కొత్తగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించబోతున్న కే.రామకృష్ణారావు 1990 బ్యాచ్ ఐఏఎస్కు చెందిన వారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామకృష్ణారావు కూడా వచ్చే ఆగస్టులో రిటైర్ అవనున్నారు. ఇక, 1989 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన శాంతి కుమారి 2023 జనవరి 11వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అప్పటి వరకు సీఎస్గా ఉన్న సోమేశ్ కుమార్ ఏపీకి అలాట్ కావడంతో ఆమె సీఎస్గా బాధ్యతలు స్వీకరించారు.

# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ బరిలో ఎంఐఎం, బీజేపీ

● ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి

● బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ ఎన్. గౌతమ్ రావు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం, బీజేపీ పోటీ చేయనున్నాయి. ఈ మేరకు మజ్లిస్ పార్టీ అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ సీనియర్ నేత డాక్టర్ ఎన్. గౌతమ్రావులు శుక్రవారం తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈ ఎన్నికల్లో హైదరాబాద్ పరిధి నుంచి 81 మంది కార్పొరేటర్లతో పాటు 29 ఎక్స్అఫిషియో సభ్యులతో కలిపి మొత్తం 112మంది ఓటర్లున్నారు.

కార్పొరేటర్ నుంచి 2019లో మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి ఎమ్మెల్యేల కోటా నుంచి శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారు. ఆయన పదవీ కాలం గత మార్చి29న ముగిసింది.


కాగా ఆయనను జీహెచ్ఎంసీ నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా మజ్లిస్ మరోసారి ఖరారు చేయడం గమనార్హం. 2009లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆయన మొదటిసారి నూర్ఖాన్బజార్ డివిజన్ కార్పొరేటర్గా, రెండవసారి 2016లో డబీర్పురా కార్పొరేటర్గా ఎన్నికయ్యారు. పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీకి సన్నిహితునిగా, పార్టీ పట్ల అంకిత భావంతో పని చేయడంతో పాటు షియా వర్గం నాయకులు సిఫారసు చేయడంతో మజ్లిస్ మళ్లీ మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండిని శాసనమండలి ఎన్నికల్లో అభ్యర్థిగా ఖరారు చేసినట్టు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

ఏబీవీపీ నుంచి గౌతమ్రావు ప్రస్థానం..

ఉన్నత విద్యావంతుడు, విజ్ఞాన భారతి విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్. గౌతమ్రావుకు హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం బీజేపీ కల్పించింది. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, ఏబీవీపీలో విద్యార్థి దశ నుంచి ఆయన రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. గడచిన 15 ఏళ్లుగా బీజేపీలో కొనసాగుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులుగా ఇటీవలి వరకు పనిచేశారు. ఇటీవల జరిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఈ ఎన్నికపై దృష్టి సారించింది.

# ప్రతి కార్పొరేట్ కంపెనీ ఓ గ్రామాన్ని దత్తత తీసుకోవాలి

● మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపు ● నిర్మాణ్ ఆర్గనైజేషన్ నేతత్వంలోని వన్ కార్పొరేట్ వన్ విలేజ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రతి కార్పొరేట్ కంపెనీ ముందుకొచ్చి ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలనీ, గ్రామీణ తెలంగాణను మోడల్ తెలంగాణగా మార్చాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్. డి. అనసూయ సీతక్క పిలువునిచ్చారు. ములుగులో గిరిజన గ్రామాలకు గ్రామ దత్తత కార్యక్రమాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ జిల్లాలో నాలుగు ప్రత్యేకించి బలహీన గిరిజన గ్రామాల కోసం గ్రామ దత్తత కార్యక్రమాన్ని చేపట్టారు. హైదరాబాద్కు చెందిన ఎన్జీవో నిర్మాణ్ ఆర్గనైజేషన్ నేతత్వంలోని వన్ కార్పొరేట్ వన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా, హైదరాబాద్ లోని ప్రముఖ టెక్ దిగ్గజం ఓపెన్టెక్ట్స్, ములుగులోని మారుమూల, అభివృద్ధి చెందని గ్రామాలైన జగన్నపేట, ఎల్బీనగర్, కొడిశలకుంట, చంద్రు తండా గ్రామాలను దత్తత తీసుకుంది. మంత్రి సీతక్క నేతత్వంలో ఓపెన్టెక్స్, నిర్మాణ్ మధ్య అవగాహనా ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత ఈ చొరవ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నిర్మాణ్ ఆర్గనైజేషన్ వంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఓపెన్టెక్స్ సహకారంతో చేపట్టిన ఈ పరివర్తన కార్యక్రమం నాలుగు గ్రామాల్లోని 5వేల మందికి పైగా ప్రయోజనం పొందుతుందని ఉద్ఘాటించారు. చాలా కాలంగా జీవనోపాధితో పోరాడుతున్న ఈ గ్రామాల్లో ఈ కార్యక్రమం ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. వన్ కార్పొరేట్ వన్ విలేజ్ కార్యక్రమం ద్వారా ములుగులోని అనేక వెనుకబడిన గిరిజన గ్రామాలను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని తెలిపారు. ఈ ఈ చొరవ కింద, ఎపెన్ టెక్స్ట రూ.కోటి పెట్టుబడితో ఈ గ్రామాల్లో వివిధ అభివద్ధి అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఓపెన్ టెక్స్ట, అర్థవంతమైన మార్పును నడిపించే సహకారం శక్తిని మేం విశ్వసిస్తున్నాం.

వన్ కార్పొరేట్ వన్ విలేజ్ చొరవ ములుగులోని గిరిజన వర్గాల జీవితాల్లో నిజమైన మార్పును తెచ్చేందుకు మాకు ఒక అవకాశం. నిర్మాణ్ ఆర్గనైజేషన్, తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేయడం ద్వారా, మేం స్థిరమైన పరిష్కారాలను రూపొందించడానికి కట్టుబడి ఉన్నాం. జీవనోపాధి, మౌలిక సదుపాయాలను మెరుగు పర్చడం, మొత్తం అభివద్ధిని ప్రోత్సహించడం. ఈ భాగస్వామ్యం గ్రామీణ వర్గాల సాధికారత కోసం మా కొనసాగుతున్న ప్రయత్నాల్లో ఒక ముందడుగు. తెలంగాణను సమ్మిళిత వద్ధి నమూనాగా మార్చడానికి దోహదపడుతుంది అని ఓపెన్టెక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ నాగ్పాల్ అన్నారు.

## తెలంగాణకు రెండురోజులు వర్ష సూచన

ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల 7, 8 తేదీల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణం కేంద్రం హెచ్చరించింది. శని, ఆదివారాల్లో రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలు ఉంటాయని పేర్కొంది. ఆ తర్వాత మూడురోజుల్లో రెండు నుంచి 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని తెలిపింది. ఈ నెల 7న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించింది. ఈ నెల 8న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ను జారీ చేసింది. గడిచిన 24గంటల్లో వరంగల్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్క తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసినట్లుగా టీజీడీపీఎస్ పేర్కొంది.

# తొమ్మిదో షెడ్యూల్‌తోటే రిజర్వేషన్ల పరిరక్షణ

● మహనీయుల పోరాటంతోటే రిజర్వేషన్లు వచ్చాయి ● సామాజిక న్యాయ ఛాంపియన్ తమిళనాడు -తమిళనాడు ఎంపీ విల్సన్

● పెరియారు అన్నాదొరై కరుణానిధి వల్లనే బీసీల రిజర్వేషన్లు ఎంపీ విల్సన్ ● చట్టాలు లేకుండా జీవోలు తెస్తే కోర్టులు కొట్టివేస్తున్నాయి: జస్టిస్ ఈశ్వరయ్య ● రాజ్యాంగ అధ్యయనం అవసరం: జస్టిస్ ఈశ్వరయ్య ● మేము బీసీల కోసం పోరాటం చేస్తున్నము. జస్టిస్ ఈశ్వరయ్య ● శాస్త్రీయ కులగణనతోనే రిజర్వేషన్లకు చట్టబద్ధత: బి ఎస్. ప్రసాద్

● బీసీ సంఘాలు బీసీ ఉద్యోగాలు ఏకమై పోరాడాలి: రిటైర్డ్ ఐఎఎస్ టీ. చిరంజీవులు ● బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో విజయవంతమైన 42% బీసీ రిజర్వేషన్ల అమలుపై అవగాహన సదస్సు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చితేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పరిరక్షణ ఉంటుందని ప్రముఖ రాజ్యాంగ నిపుణులు న్యాయవాది తమిళనాడు ఎంపీ విల్సన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం, ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ సంయుక్తా ఆధ్వర్యంలో సామాజిక న్యాయానికి 42% బి సి రిజర్వేషన్లు దిక్సూచి అనే అంశంపై శనివారం నాడు హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి. చిరంజీవులు అధ్యక్షత వహించగా ఎంపీ విల్సన్, ఆల్ ఇండియా ఓబీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య, మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్, ప్రముఖ డాక్టర్ వుంజాల వినయ్ కుమార్, ఓబీసీ లాయర్స్ జేఏసీ చైర్మన్ రాజు, దేవరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ విల్సన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ మౌలిక స్వరూపానికి అనుకూలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే పాలసీలను చట్టాలను కోర్టులు కొట్టివేయలేవని ఆయన వివరించారు. 1994 సంవత్సరం నుంచే తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం వల్లనే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం 45 పై 1994 చట్టం ఏకగ్రీవంగా ఆమోదించి రాష్ట్రపతికి పంపడం జరిగింది అని వివరించారు ఈ చట్టాన్ని భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని వివరించారు దీంతో కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్లో చేర్చడం జరిగిందని చెప్పారు. తమిళనాడులో సామాజిక న్యాయ ఉద్యమ ఫలితంగా నేడు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయానికి తమ రాష్ట్ర ముఖ్యమంత్రి ఛాంపియన్ గా నిలిచారని చెప్పారు. 10% ఆధిపత్య కులాల రిజర్వేషన్లలో జస్టిస్ దినేష్ మహేశ్వరి న్యాయ సమీక్ష నుంచి రిజర్వేషన్లను మినహాయింపు ఉంటుందని తీర్పునిచ్చినట్లు పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్రంలో పెరియార్, అన్నాదురై, కరుణానిధి వంటి మహనీయులు రిజర్వేషన్ల కోసం రోడ్ల మీదకు వచ్చి ఉద్యమాలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రిజర్వేషన్లు 50% మించ కూడదన్న కోర్టు తీర్పులను అధిగమించి రిజర్వేషన్లు అమలు చేయడానికి ప్రధాన కారణం ఆనాడు తమిళనాడులోని అన్ని రాజకీయ పక్షాలు ఒకట్టైనందునే ఇది సాధ్యమైంది అన్నారు. రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూలులో చేర్చడం వల్ల ఒక పెద్ద గోడ నిర్మించినట్లు అవుతుందని అందులో ఎవరు జోక్యం చేసుకోవడానికి వీలు ఉండదని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరైన దిశగా అడుగులు వేస్తుందని సురక్షితమైన మార్గంగా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి ఎందుకు ప్రయత్నాలు చేయాలని సూచించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొందరపడి రిజర్వేషన్లు అమలు చేయకుండా కట్టుదిట్టమైన రక్షణలతో అమలు చేయాలని సూచించారు. ప్రస్తుతం భారత దేశంలో డీ లిమిటేషన్ చేయడం వల్ల దక్షిణ భారతదేశంలో ఎంపీల సంఖ్య తగ్గి భవిష్యత్తులో చట్టాలు తయారు చేయడంలో చాలా నష్టం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు జరగబోయే డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా మనం ఉద్యమం చేయని పక్షంలో భవిష్యత్తులో ఎవరు దక్షిణాది రాష్ట్రాలను పట్టించుకోకుండానే నిర్ణయాలు జరుగుతాయని దానివల్ల దక్షిణ భారతదేశ ప్రజలు హక్కులు కోల్పోతారని చాలా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య మాట్లాడుతూ గతంలో చట్టం చేయకుండా జీవోలు తెస్తూ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు తెస్తే ఆయా హైకోర్టులు, సుప్రీంకోర్టు కొట్టి వేసిన పలు తీర్పులను వుటంకిస్తూ వివరాలు చెప్పారు.

ఎమ్మార్ బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లను నిలిపివేసిందని చెప్పారు. జార్ఖండ్ హైకోర్టు సుప్రీంకోర్టు 73% నుంచి 50% రిజర్వేషన్ల పరిమితి విధించిందని 2006 సంవత్సరంలో తీర్పు వచ్చిందని చెప్పారు. 2006, 2007,2010 ,2018,2021 సంవత్సరాలలో రిజర్వేషన్లపై వచ్చిన తీర్పులన్నీ రిజర్వేషన్ అమలుకు ఆటంకంగా మారాయని ఈశ్వరయ్య వివరించారు. రాజ్యాంగము, చట్టాల మీద, రిజర్వేషన్ల మీద అవగాహన లేనివారు తమను విమర్శిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ ఆధారాలతో కూడిన కులగణన లెక్కలు చట్టాలు లేకుండా జీవోలు తెస్తే కోర్టులు కొట్టివేసినయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ఉద్యమకారులు, సంఘాలు వివిధ రాజకీయ పార్టీల బీసీ నేతలందరూ ఏకమై బీసీల రిజర్వేషన్లు అమలుకై పోరాటాలు చేయాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫారం చైర్మన్ టీ చిరంజీవులు పిలువునిచ్చారు. సంఘాల మధ్య నేతల మధ్య మనస్పర్ధలు వీడి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అందుకు అనుగుణంగా ఉద్యమం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి ఇంటలెక్చువల్స్ కోర్ కమిటీ సభ్యులు సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కె వి గౌడ్, కోలా జనార్దన్, అవ్వారు వేణు, కొండల గౌడ్, బొమ్మ రఘురాం, ఒంటెద్దు నరేందర్, కిరణ్ కుమార్, వీరస్వామి, చెన్న శ్రీకాంత్, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, గోరా శ్యాంసుందర్, మారోజు రామన్న, రిటైర్డ్ ఎమ్మార్వో బాలరాజ్, రిటైర్డ్ డిఎస్పి కళ్యాణ్, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## శ్రీరామ చరితం..వసుదైక కుటుంబకం..!

● రామో విగ్రహవాన్ ధర్మః సాధు సత్య పరాక్రమ..!

● రాజ సర్వస్యలోకస్య మఘ వానివ..!!

తెలంగాణ బ్యూరోప్రతినిధిః శరీరము ధరించి దిగివచ్చిన ధర్మమే రాముడు. సకల ప్రాణికోటికి హితము కలిగించే సాధు జీవుడు రాముడు. అతని పరాక్రమానికి తిరుగులేదు. దేవేంద్రుడు దేవతలకు ప్రభువైనట్లే, ఈ సమస్త చరాచర సృష్టికి ప్రభువైన పరమాత్ముడు శ్రీరామచంద్రుడు. జై శ్రీరామ్ ఈ పదం వింటుంటేనే మదిలో తెలియని అనుభూతి ఉప్పొంగుతుంది. లోక కళ్యాణం కోసం శ్రీరామచంద్రుడు చేసిన త్యాగాలు, సేవలు, అజరామరం. సూర్యచంద్రాదులు ఉన్నంతవరకు శ్రీరాముడు చరిత్ర దేదీప్యమానం విలువలు, సంస్కారం, సభ్యత క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధత ఒకటేమిటి..సర్వం శ్రీరామచంద్రుడే ఆదర్శం. ఈ లోకంలో భార్యాభర్తలు.. అన్నదమ్ములు.. తల్లిదండ్రులు.. పరిపాలకులు.. కుటుంబ విలువలు ఏ విధంగా ఉండాలో ఆచరించి చూపిన మహనీయుడు శ్రీరాముడు. ఈ సృష్టికి మార్గదర్శి. అందుకే ప్రపంచాన్ని ఆకర్షించే రీతిలో రామ భక్తులు రాముల వారి కళ్యాణం నిర్వహించుకుంటున్నారు. ఊరు.. వాడ.. పల్లె.. పట్టణం.. ప్రతి ఇల్లు జై శ్రీరామ్ నినాదాలతో దద్దరిల్లుతుండటం అత్యంత విశేషం. శ్రీరాముడు ప్రపంచానికి ఆదర్శ పురుషుడు. సనాతన ధర్మానికి, సమస్త లోకానికి మార్గదర్శి. పరాయి పాలన కారణంగా సనాతన ధర్మం, సంప్రదాయాలపై తీవ్రస్థాయిలో దాడి జరిగింది. దాదాపు 500 సంవత్సరాల క్రితం మొగలుల కారణంగా ధ్వంసమైన రామ మందిరాన్ని ఇటీవల కోర్టు తీర్పు ద్వారా పరిష్కరించి, అయోధ్యలో భవ్య.. దివ్య శోభాయమానమైనటువంటి రామ మందిరం నిర్మాణం చేసుకున్నాము.

ఈ శ్రీరామనవమికి రెండోసారి అయోధ్యలో వైభవంగా రాముల వారి కళ్యాణం చేసుకోవడం శుభ సందర్భం. ప్రపంచవ్యాప్తంగా రామభక్తులు కనుల పండుగగా రాముల వారి కళ్యాణం నిర్వహించుకోవడం ఆనందదాయకం. రాముడు ఆదర్శ పురుషుడు.. మర్యాద పురుషుడు.. ఏకపత్ని వ్రతుడు.. పితృవాక్య పరిపాలకుడు.. పరిపాలన దక్షకుడు.. పేదల సంక్షేమం కోరే మహనీయుడు. అటువంటి రాముడిని స్మరించుకోవడం మన కర్తవ్యం.

హెచ్ సి యు జీవ వైవిధ్యం ఇక సురక్షితమేనా ?

హైదరాబాద్ సెంట్రల్ యునివర్సిటి ఇప్పుడు తెలంగాణా రాష్ట్రానే అట్టుడికిస్తున్న అంశం. ఇప్పటికే కాలుష్యంలో ముందు స్థానాల్లోకి దూసుకుపోతున్న హైదరాబాద్ లో ఉన్న రెండు లంగ్ స్పేస్ లలో ఒకటి ఈ హైదరాబాద్ సెంట్రల్ యునివర్సిటీ కూడా. తెలంగాణా అంటేనే ఉద్యమాలతో పుట్టిన రాష్ట్రం. కాంగ్రెస్ ప్రభుత్వం రాక రాక తెలంగాణాలో అధికారంలోకి వచ్చింది. ఉద్యమ నేపథ్యం ఉన్న ఈ రాష్ట్రంలో ప్రభుత్వ నియంతృత్వం చెల్లదని ఎన్నికల్లో తెలంగాణాను సాధించినట్టు చెప్పే కెసి ఆర్ పార్టిని తిప్పి కొట్టే ప్రజలు స్పష్టం చేసారు.ఆ విషయం మర్చిపోయి ప్రభుత్వం విద్యార్థులను ఉద్యమించేలా చేసింది. ప్రభుత్వం ఆ నాలుగు వందల ఎకరాల భూమిని తీసుకోవడం గురించి విద్యార్థులు లేదా ఇతర ప్రజానీకం తప్పు పట్టడం లేదు. కాని అక్కడ ఉన్న జీవ వైవిధ్యాన్ని నాశనం చేస్తూ భూమిని చదును చేస్తూ,అక్కడున్న జీవుల ఘోషను పట్టించుకోకపోవడమే ఇప్పుడు ఈ అంశాన్ని తీవ్రతరం చేసింది. ఈ విషయంలో న్యాయస్థానాలు పర్యావరణ పరిరక్షణకు సానుకూలంగా ఉండటం మాత్రం అభినందనీయ విషయం.

2025 ఏప్రిల్ 2న, తెలంగాణ హైకోర్టు కంచ గచ్చిబౌలి గ్రామంలోని 400 ఎకరాల భూమిలో జరుగుతున్న చెట్ల తొలగింపు పనులను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ

## హెచ్ సి యు జీవ వైవిధ్యం ఇక సురక్షితమేనా ?

సమీపంలో ఈ భూమిని ఐటీ పార్క్ అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంపై విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు వ్యతిరేకత వ్యక్తం చేశారు. వారు ఈ భూమిని "అటవీ-సమాన" భూమిగా గుర్తించి, పర్యావరణ పరిరక్షణ కోసం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు (పిల్స్ ) దాఖలు చేశారు. ఈ పిటిషన్లను పరిశీలించిన హైకోర్టు, తదుపరి విచారణ వరకు చెట్ల తొలగింపు పనులను నిలిపివేయాలని ఆదేశించింది.

భూమి స్వాధీనం మరియు పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సుప్రీంకోర్టు పలు కీలక తీర్పులు వెలువరించింది. ఉదాహరణకు, 1996లో ఎం సి . మెహతా వర్సెస్ కమల్ నాథ్ కేసులో, సుప్రీంకోర్టు పబ్లిక్ ట్రస్ట్ సిద్ధాంతాన్ని ప్రస్తావించింది. ఈ సిద్ధాంతం ప్రకారం, ప్రకృతి సంపదలు ప్రభుత్వ పరిరక్షణలో ఉండాలి మరియు వాటిని ప్రైవేట్ వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించడం అనుచితం. ఈ తీర్పు ప్రకృతి వనరుల పరిరక్షణకు మార్గదర్శకంగా నిలిచింది. ఇంకా, 2024లో సుప్రీంకోర్టు పర్యావరణ అనుమతులకు సంబంధించిన కేసులో, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మధ్య సమతుల్యత అవసరమని మరియు పర్యావరణ అనుమతులు తప్పనిసరి అని స్పష్టం చేసింది.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని 400 ఎకరాల భూమిని "డీమ్డ్ ఫారెస్ట్"గా గుర్తించాలనే డిమాండ్లు పలు పిటిషన్ల ద్వారా వచ్చాయి. ఈ భూమి కంచ గచ్చిబౌలి ప్రాంతంలో ఉంది, ఇది పచ్చని కప్పు, వృక్షజాలం మరియు జంతువులతో సమృద్ధిగా ఉంది. ప్రభుత్వం ఈ భూమిని ఐటీ పార్క్ అభివృద్ధి కోసం స్వాధీనం చేసుకోవాలని యోచిస్తోంది, కానీ విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

"డీమ్డ్ ఫారెస్ట్" అనేది అధికారికంగా అటవీగా ప్రకటించబడని, కానీ వృక్షజాలం మరియు పర్యావరణ లక్షణాల ఆధారంగా అటవీగా పరిగణించబడే భూమిని సూచిస్తుంది. ఇవి ప్రభుత్వ రికార్డుల్లో అటవీగా నమోదు కాకపోయినా, ప్రకృతి పరిరక్షణ దృష్ట్యా అటవీగా గుర్తించబడతాయి. భారత సుప్రీంకోర్టు 1996లో టి.ఎన్. గోదావర్మన్ తిరుమలపాడ్ కేసులో ఇచ్చిన తీర్పులో, అటవీ అనే పదానికి విస్తృత నిర్వచనం ఇచ్చి, డీమ్డ్ ఫారెస్టను కూడా చేర్చింది. కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాల భూమిని డీమ్డ్ ఫారెస్టా గుర్తించాలనే పిటిషన్లు విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు మరియు స్థానికులు దాఖలు చేశారు. వారు ఈ భూమి పచ్చని కప్పు, వృక్షజాలం మరియు జంతువులతో సమృద్ధిగా ఉండడంతో పాటు, హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న వేడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

అటవీ భూములు వాయు నాణ్యతను మెరుగుపరచడంలో, మట్టి క్షీణతను తగ్గించడంలో, మరియు నీటి వనరులను సంరక్షించడంలో సహాయపడతాయి. ఈ అటవీ ప్రాంతాలు వివిధ జాతుల వృక్షాలు మరియు జంతువులకు నివాసంగా ఉండి, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంలో ముఖ్యమైనవి. అటవీ భూములు స్థానిక వాతావరణాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి, ముఖ్యంగా నగర ప్రాంతాల్లో వేడిని తగ్గించడంలో.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తీసుకుంటున్న ప్రతి చర్య ఎంతోకొంత ప్రజలకు ఎదో రకంగా వ్యతిరేకంగానే మారుతూ ఉంది. ముందు బిసిల వర్గీకరణ దగ్గర మొదలుకుని, తాజాగా రేవతి ఉదంతం ,తర్వాత ఈ హెచ్ సి యు వివాదంబీ మొత్తం మీద ఈ జాతీయ పార్టీకి తెలంగాణలో ముప్పు ఏర్పడే వాతావరణం కనబడుతూ ఉంది. ఏ విషయంలోనూ ప్రతి పక్షానికి గట్టిగా సమాధానం చెప్పే పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ లేదు. తెలంగాణలో ఉద్యమాలు రాజకీయ చిత్రాలనే మార్చేస్తాయి అన్న విషయాన్ని ఇప్పటికే ఈ పదేళ్ళ చరిత్ర నిరూపించింది. ఇప్పటికే అంతర్గతంగా పార్టీలో ఘర్షణలు, ఇంకో పక్క సీనియర్ నేతలకు, రేవంత్ కు మధ్య ఏవో ఒక భేదాలు వస్తూ ఉండటం, ఇవన్ని కాంగ్రెస్ లో ఉన్న విభేదాలను బయటకే కనిపించేలా చెస్తూ ఉన్నాయి. అసలే ఐక్యంగా లేని కాంగ్రెస్ పోయిన సారి యువత వల్లే బి ఆర్ ఎస్ ఓడిపోయిందన్న విషయాన్ని మర్చిపోయి, తానూ కూడా అంతే నియంత ధోరణిలో వ్యవహరిస్తే మాత్రం ప్రజలు బి ఆర్ ఎస్ కి చెప్పిన తీరులోనే సమాధానం చెప్పే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం అన్నాక కేవలం వ్యాపార ప్రయోజనాలను మాత్రమె కాకుండా రాష్ట్ర భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకోవాలి. ఇప్పుడు పర్యావరణానికి ముప్పు కలుగుతుందన్న వాస్తవం కనిపిస్తూ ఉన్నా,అక్కడ మొక్కలు ,పక్షులు ,జంతువులే లేవన్నట్టు మాట్లాడుతున్న రేవంత్ ధోరణి మాత్రం తెలంగాణానే నివ్వేరపడేలా చేస్తూ ఉంది.ఏదేమైనా ఈ విషయంలో కాంగ్రెస్ వెనక్కి తగ్గకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిందే!

# ట్రంప్ పై విరుచుకుపడ్డ సెనేటర్ బుకర్!



- సెనేట్ చరిత్రలోనే అత్యంత దీర్ఘకాల ప్రసంగం
- మస్క్ నేతృత్వంలోని సామర్థ్య విభాగం చర్యలపై తీవ్ర విమర్శలు
- సమగ్ర ప్రక్షాళన కోసం సంస్కరణలను చేపట్టాల్సిన అవసరం
- ట్రంప్ పాలనలో ప్రజాస్వామ్య సంస్థలపై వస్తున్న ముప్పు
- ట్రంప్ కి వ్యతిరేకత అమెరికాతోనే మొదలవుతుందని హెచ్చరికలు


తేజస్వి
హైదరాబాద్


అమెరికా సెనేటర్ కోరీ బుకర్ ఇటీవల సెనేట్లో 25 గంటల 4 నిమిషాల పాటు నిరంతరంగా ప్రసంగించి, సెనేట్ చరిత్రలోనే అత్యంత దీర్ఘకాల ప్రసంగంగా రికార్డు సృష్టించారు. ఈ ప్రసంగం ద్వారా ఆయన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను తీవ్రంగా విమర్శించారు.

సెనేటర్ బుకర్ తన ప్రసంగాన్ని సోమవారం రాత్రి ప్రారంభించి, మరుసటి రోజు రాత్రి వరకు కొనసాగించారు. ఈ ప్రసంగంలో, బుకర్ అధ్యక్షుడు ట్రంప్ మరియు ఎలోన్ మస్క్ నేతృత్వంలోని ప్రభుత్వ సామర్థ్య విభాగం తీసుకుంటున్న చర్యలను తీవ్రంగా విమర్శించారు. ఆయన ప్రభుత్వ కార్యక్రమాలను రద్దు చేయడం, మెడికెయిడ్ మరియు సోషల్ సెక్యూరిటీ వంటి సామాజిక కార్యక్రమాలపై దాడులు, వలస పాలసీలను, విద్యా విధానాలను, మరియు విదేశాంగ విధానాలను నిరసించారు. వలస విధానాల విషయంలో, సెనేటర్ బుకర్ ట్రంప్ పాలనలో అమలు అవుతున్న కఠినమైన విధానాలను తీవ్రంగా విమర్శించారు. ఆయన వలసదారులను అనాగరికంగా వ్యవహరించడం, కుటుంబాలను విడదీయడం వంటి చర్యలను నిరసించారు. అంతేకాకుండా, వలసదారులకు మానవీయంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని మరియు సమగ్ర వలస సంస్కరణలను చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. విద్యా విధానాల విషయంలో, సెనేటర్ బుకర్ ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలకు నిధులను తగ్గించడం, విద్యార్థుల రుణాలను పెంచడం వంటి చర్యలు విద్యా వ్యవస్థను దెబ్బతీస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థికి సమానమైన విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఈ విధంగా, సెనేటర్ కోరీ బుకర్ తన ప్రసంగంలో ఎలోన్ మస్క్ నేతృత్వంలోని ప్రభుత్వ సామర్థ్య విభాగం, వలస విధానాలు, విద్యా విధానాలు వంటి అంశాలను ప్రస్తావించి, ట్రంప్ పాలనలో జరుగుతున్న చర్యలను తీవ్రంగా విమర్శించారు.

ఈ ప్రసంగం ద్వారా, బుకర్ ట్రంప్ పాలనలో ప్రజాస్వామ్య సంస్థలపై వస్తున్న ముప్పును హైలైట్ చేశారు. ఆయన ఈ సందర్భాన్ని "నైతిక క్షణం"గా పేర్కొన్నారు మరియు ప్రజలను సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ప్రసంగం ముగిసినప్పుడు, డెమోక్రాటిక్ పార్టీ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు. బుకర్ ప్రసంగం డెమోక్రాటిక్ పార్టీకి ప్రేరణనిచ్చింది, మరియు అధ్యక్షుడు ట్రంప్ పాలనపై ప్రజల దృష్టిని ఆకర్షించింది. అయితే, వైట్ హౌస్ ఈ ప్రసంగాన్ని నాటకీయతగా కొట్టిపారేసింది.

ఇంతకు ముందు, సెనేటర్ స్ట్రామ్ థర్మండ్ 1957లో పౌర హక్కుల చట్టాన్ని అడ్డుకోవడానికి 24 గంటల 18 నిమిషాల పాటు ప్రసంగించారు. అలాగే, 1986లో సెనేటర్ అల్ఫోన్స్ డి అమాటో 23 గంటల 30 నిమిషాల పాటు ప్రసంగించారు. సెనేటర్ బుకర్ తన ప్రసంగంలో ట్రంప్ విధానాలను తీవ్రంగా విమర్శించారు. అయితే, ఈ ప్రసంగం అధికారికంగా ఫిలిబస్టర్ కాదు, ఎందుకంటే ఇది ఎలాంటి ఓటింగ్ను ఆలస్యం చేయలేదు.

కోరీ ఆంథోనీ బుకర్ 1969 ఏప్రిల్ 27న వాషింగ్టన్ డి.సి.లో జన్మించారు. న్యూజెర్సీలో పెరిగిన ఆయన స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రం ( 1991) మరియు సమాజ శాస్త్రం (1992)లో పట్టభద్రుడయ్యారు. రోడ్స్ స్కాలర్షిప్ ద్వారా ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చరిత్రలో బాచిలర్స్ డిగ్రీ (1994) పొందారు. తరువాత యేల్ లా స్కూల్లో జెరిస్ డాక్టర్ ( 1997) పట్టా పొందారు.


1998లో న్యూవార్క్ సిటీ కౌన్సిల్కు ఎన్నికై, డ్రగ్ దుర్వినియోగంపై పోరాటం చేశారు. 2002లో న్యూవార్క్ మేయర్గా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, 2006లో విజయవంతమయ్యారు. మేయర్గా గన్ కంట్రోల్ మరియు హింస తగ్గింపు కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషించారు. 2013లో సెనేటర్ ఫ్రాంక్ లౌటెన్బర్గ్ మరణంతో ఖాళీ అయిన సీటుకు ప్రత్యేక ఎన్నికలో గెలిచి, న్యూజెర్సీకి ప్రాతినిధ్యం వహించారు.

ఇక స్ట్రామ్ థర్మండ్ విషయానికి వస్తే, 1957 ఆగస్టు 28న సెనేటర్ స్ట్రామ్ థర్మండ్ పౌర హక్కుల చట్టాన్ని అడ్డుకోవడానికి 24 గంటల 18 నిమిషాల పాటు ఫిలిబస్టర్ చేశారు. ఈ ప్రసంగంలో ఆయన ప్రతి రాష్ట్ర ఎన్నికల చట్టాలు, సుప్రీం కోర్ట్ నిర్ణయాలు, జార్జ్ వాషింగ్టన్ ఫేర్వెల్ అడ్రస్ వంటి పత్రాలను చదివారు. 1986లో సెనేటర్ అల్ఫోన్స్ డి'అమాటో న్యూయార్క్లోని ఫెయిర్చైల్డ్ రిపబ్లిక్ కంపెనీకి సంబంధించిన జెట్ ట్రైనర్ ప్రాజెక్ట్ను రక్షించేందుకు ఫిలిబస్టర్ చేశారు. ఆయన సెనేట్లోని ఖర్చు బిల్లును నిలిపివేసేందుకు ఈ చర్య తీసుకున్నారు.

అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం ప్రకారం, సెనేట్ అనేది కాంగ్రెస్ యొక్క పై సభ. ఇది నైతికత, చట్టాలు, మరియు ప్రభుత్వ విధానాలపై చర్చలు జరిగే ముఖ్యమైన వేదిక. ఈ వేదికలో సెనేటర్లు పలుమార్లు తమ అభిప్రాయాలను, విశ్లేషణలను మరియు ప్రతిపాదనలను దీర్ఘకాలంగా గంటల తరబడి వ్యక్తపరచే సంప్రదాయం ఉంది.ఈ ప్రసంగాలను "ఫిలిబస్టర్" అని కూడా పిలుస్తారు, ముఖ్యంగా ఒక చట్టం ఆమోదం కాకుండా ఆలస్యపరచడానికి లేదా అడ్డుకునే ఉద్దేశ్యంతో చేసిన ప్రసంగాలను. అయితే, ఇవి కేవలం వ్యతిరేకతకు మాత్రమే కాకుండా, కొన్ని సందర్భాలలో చరిత్ర మార్పు తెచ్చిన ప్రసంగాలుగా నిలిచాయి.ఈ ప్రసంగాల ప్రాముఖ్యత మూడు కోణాల్లో చూడవచ్చు.మొదటిది,ప్రజల దృష్టిని ఆకర్షించడం అంటే సమస్యలపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు వీటిని వేదికగా వాడటంబీచట్టాల నిరోధం అంటే కొన్ని చట్టాలు దాని తత్వసారాన్ని లేదా నైతికతను ప్రశ్నిస్తూ అడ్డుకునే ప్రయత్నంగా ప్రసంగాలు కొనసాగించడంబీచరిత్రను మలుపు తిప్పే రీతిలో కొన్ని ప్రసంగాలు కొనసాగాయి.ఈ సుదీర్ఘ ప్రసంగం ట్రంప్ పాలనా పద్ధతులు కేవలం ప్రపంచానికే కాకుండా అమెరికాకి కూడా అభ్యంతరకరంగానే ఉన్నాయన్న విషయాన్ని అయితే స్పష్టం చేశాయి. దీన్ని ట్రంప్ కొట్టి పారేసినప్పటికి కూడా అమెరికా ప్రజలు మాత్రం ఈ అంశాల గురించి ఆలోచిస్తారు. ట్రంప్ కి వ్యతిరేకత అమెరికాతోనే మొదలవుతుంది అన్న దానికి ప్రత్యక్ష సంకేతమే ఈ సుదీర్ఘ ప్రసంగం అనడంలో అతిశయోక్తి లేదు.

# దేశ ఆర్థికాభివృద్ధిలో సముద్ర వాణిజ్యం కీలకం

- గ్లోబల్ ర్యాంకింగ్లో 22వ స్థానం అందుకున్న భారత్
- సుమారు 7516.60 కి.మీ కంటే ఎక్కువ పొడవైన తీరప్రాంతాన్ని కలిగి ఉన్న దేశం
- 2024 ఆర్థిక సంవత్సరంలో 819.22 మిలియన్ టన్నుల కార్గో సేవలు
- 1,000 నౌకలతో నౌకాశ్రయాలను విస్తరించే దిశగా సర్కారు యోచన
- సముద్ర పర్యావరణాన్ని పరిరక్షించడం సముద్ర భద్రతలో కీలకం




జనక మోహన రావు దుంగ
8247045230


దేశ ఆర్థికాభివృద్ధిలో సముద్ర వాణిజ్యం కీలకపాత్ర పోషిస్తుంది. 1919 ఏప్రిల్ 5 న సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ తయారు చేసిన ఎస్ఎస్ లాయల్టీ ఓడ సముద్ర జలాల ద్వారా బొంబాయి నుండి లండన్కు ప్రయాణించింది. భారతదేశ ఆధునిక సముద్ర చరిత్రకు నాంది పలికే తొలి సముద్రయానాన్ని గుర్తుచేసుకోవడానికి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన జాతీయ సముద్రయాన దినోత్సవాన్ని 1964 నుండి జరుపుకుంటున్నాం.

దేశ వాణిజ్య విలువలో 70 శాతం, పరిమాణంలో 90 శాతం సముద్రంయానం ద్వారా జరుగుతుంది. ప్రపంచంలో పదహారవ అతిపెద్ద సముద్ర దేశంగా ఇండియా ప్రపంచ షిప్పింగ్ లేన్లలో కీలక స్థానాన్ని ఆక్రమించింది. సుమారు 7516.60 కి.మీ కంటే ఎక్కువ పొడవైన తీరప్రాంతాన్ని కలిగి ఉండే మన దేశంలో పెద్ద ఓడరేవులు పన్నెండు, చిన్న ఓడరేవులు రెండు వందలు కంటే ఎక్కువ ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు లాజిస్టిక్స్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ 2023 ప్రకారం ఇండియా అంతర్జాతీయ షిప్మెంట్స్ విభాగంలో గ్లోబల్ ర్యాంకింగ్లో 139 దేశాలలో 22వ స్థానాన్ని, లాజిస్టిక్స్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ స్కోర్లో 38 వ స్థానంలో ఉంది. 2030 నాటికి ఈ విభాగంలో టాప్ 25 దేశాలలో ఒకటిగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో సరుకుల ఎగుమతులు 447.46 బిలియన్ల అమెరికన్ డాలర్లకు చేరుకున్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో భారతీయ ఓడరేవులు 819.22 మిలియన్ టన్నుల కార్గోను నిర్వహించాయి. ఇది ముందటేడాది కంటే 4.45 శాతం పెరుగుదలను సూచిస్తుంది. ఈ వృద్ధి వస్తువుల ఎగుమతుల పెరుగుదలతో సమానంగా ఉంది. ఓడరేవు, నౌకాశ్రయ ప్రాజెక్టులకు ఆటోమేటిక్ మార్గంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని అనుమతించడం, ఓడరేవు అభివృద్ధిలో నిమగ్నమైన సంస్థలకు పది సంవత్సరాల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం వంటి విధానాలు ఈ రంగాన్ని బలోపేతం చేశాయి. ఈ చర్యలు దేశంలో విస్తరిస్తున్న వాణిజ్య నెట్వర్క్తో కలిపి దేశ సముద్ర పరిశ్రమను దాని ఆర్థిక ఆశయాలకు మూలస్తంభంగా ఉంచాయి. 2023-24లో ప్రధాన భారతీయ ఓడరేవులు కంటైనర్ టర్నరౌండ్ సమయాన్ని 22.57 గంటలకు తగ్గించి ప్రపంచ ప్రమాణాలను అధిగమించాయి. టర్నరౌండ్ సమయం అనేది ఒక నౌక ఒక ఓడరేవు వద్ద గడిపే వ్యవధిని సూచిస్తుంది. ఇది నౌక రాక నుండి తిరిగి బయలుదేరే వరకు ఉండే కాలాన్ని తెలుపుతుంది. ఇది ఓడరేవు సామర్థ్యానికి కీలక సూచిక.

ఒక దశాబ్దంలోపు1,000 నౌకలతో నౌకాశ్రయాలను విస్తరించడానికి, కొత్త షిప్పింగ్ కంపెనీని స్థాపించాలని మనదేశం యోచిస్తోంది. 2047 నాటికి విదేశీ సరుకు రవాణా ఖర్చులను మూడింట ఒక వంతు తగ్గించడం, వాణిజ్య ఆదాయాన్ని పెంచడం, 2030 నాటికి 23 జలమార్గాలను ప్రారంభించాలని, 2035 నాటికి పోర్టు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో 82 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని మనదేశం లక్ష్యంగా పెట్టుకుంది. ఒక్కొక్కటి 300 మిలియన్ టన్నులకు పైగా సామర్థ్యం ఉండే మూడు మెగా మేజర్ ఓడరేవులను నిర్మించాలని, దేశంలో రవాణా చేసే భారతీయ కార్గో స్థాయిని 25 శాతం నుంచి 75 శాతానికి పెంచాలని లక్ష్యించింది. ఇంకా బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ మయన్మార్లతో కనెక్టివిటీని పెంపొందించడం ద్వారా వాటర్వేస్ కనెక్టివిటీ ట్రాన్స్పోర్ట్ గ్రిడ్ను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది.

దేశం అంతటా పోర్టు ఆధారిత అభివృద్ధిని ప్రోత్సహించడం, దేశంలోని 7,500 కి.మీ తీరప్రాంతాన్ని, 14,500 కి.మీ నౌకాయాన జలమార్గాలను ఉపయోగించుకోవడంపై దృష్టి సారించి వివిధ పోర్టు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, తీరప్రాంత అభివృద్ధి, కనెక్టివిటీ మెరుగుదలకు సాగరమాల కార్యక్రమాన్ని కేంద్రం చేపట్టింది. కోస్టల్ బెర్తు, రోడ్డు, రైలు కనెక్టివిటీ, ఫిష్ హార్బర్లు, నైపుణ్య అభివృద్ధి, క్రూయిజ్ టెర్మినల్స్, రోపాక్స్ ఫెర్రీ సేవలు వంటి ప్రాజెక్టుల కోసం రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రభుత్వాలకు సాగరామాల సహాయం అందిస్తుంది. అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ 26 కొత్త జాతీయ జలమార్గాలను గుర్తించింది. సాధ్యాసాధ్యాల అధ్యయనాలను అనుసరించి వాటిని నౌకాయానానికి అనుకూలంగా మార్చింది. దేశంలోని ప్రధాన ఓడరేవులలో సాంప్రదాయ, ఇంధన ఆధారిత హార్బర్ టగ్లను దశలవారీగా తొలగించాలని లక్ష్యంగా గ్రీన్ టగ్ ట్రాన్సిషన్ ప్రోగ్రామ్ నిర్దేశించింది. భారతదేశాన్ని ప్రపంచ సముద్ర వాణిజ్యంలో అగ్రస్థాయిలో నిలబెట్టడానికి, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ మారిటైమ్ ఇండియా విజన్ 2030 ను ప్రారంభించింది.

సముద్ర పర్యావరణాన్ని పరిరక్షించడం సముద్ర భద్రతలో కీలకమైన అంశం. చమురు చిందటం అక్రమంగా డంపింగ్ చేయడం ఇతర పర్యావరణ నేరాలు సముద్ర పర్యావరణ వ్యవస్థలకు ఇబ్బంది కలిగించే అంశాలు. వీటిని ఎదుర్కోవడానికి సమర్థవంతమైన నిఘా, ప్రతిస్పందన సామర్థ్యాలు అవసరం. ఆయుధాలు పేలుడు పదార్థాల స్మగ్లింగ్తో సహా ఉగ్రవాద కార్యకలాపాలకు సముద్ర మార్గం అనుకూలం కావడంతో తిరుగుబాటు గ్రూపులు సముద్రతీర ప్రాంతాలను చట్టవిరుద్ధ కార్యకలాపాల కోసం ఉపయోగించుకోవచ్చు. భారతదేశానికి సముద్ర సరిహద్దు వివాదాలు ఉన్నాయి. సర్ క్రీక్ ప్రాంతంపై పాకిస్తాన్తోను, సముద్ర సరిహద్దుపై బంగ్లాదేశ్తో దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయి. ప్రాదేశిక జలాల భద్రతను నిర్ధారించేటప్పుడు ఈ వివాదాలను నిర్వహించడం పరిష్కరించడం ఒక క్లిష్టమైన సవాలు. నివేదించబడని, నియంత్రణ లేని ఫిషింగ్ దేశ సముద్ర భద్రత ఆర్థిక ప్రయోజనాలకు ముప్పు కలిగిస్తుంది. మన జలాల్లో అక్రమ చేపలు పట్టే కార్యకలాపాలలో నిమగ్నమైన విదేశీ నౌకలు సముద్ర వనరులను క్షీణింపజేస్తాయి. స్థానిక మత్స్యకారుల జీవనోపాధిపై ప్రభావం చూపుతాయి. సముద్ర అమలు సామర్థ్యాలను దెబ్బతీస్తాయి. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా నౌకాశ్రయాలు సముద్ర మౌలిక సదుపాయాలను భద్రపరచడం భారతదేశ మొత్తం భద్రతకు కీలకం. మాదకద్రవ్యాలు, ఆయుధాలు ఇతర నిషిద్ధ వస్తువులను స్మగ్లింగ్ చేయడానికి సముద్ర మార్గం అక్రమంగా ఉపయోగించబడుతోంది. మానవ అక్రమ రవాణా సముద్ర మార్గాల ద్వారా అక్రమ వలసదారుల తరలింపు అదనపు సవాళ్లను కలిగిస్తుంది. భారతదేశ కోస్ట్ గార్డ్, సముద్ర భద్రతా ఏజెన్సీలు ఈ సమస్యలు రాకుండా దేశాన్ని కాపాడుతున్నారు. నావికా రంగంలో డిజిటల్ టెక్నాలజీలపై పెరుగుతున్న ఆధారపడటం సైబర్ బెదిరింపులకు లోనయ్యేలా చేస్తుంది. సైబర్ సెక్యూరిటీ సవాళ్లలో కీలకమైనవి కమ్యూనికేషన్ నెట్వర్క్లు. ఇవి దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి.

# దేశభక్తి చిత్రాలకు కేరాఫ్ సినీనటుడు, దర్శకుడు మనోజ్ కుమార్



సుప్రసిద్ధ నటుడు,రచయిత,ఎడిటర్, నిర్మాత,దర్శకుడు,అన్నింటికీ మించి ఆనాటి బాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో దేశభక్తి అనే అంశాన్ని సినిమాకు ఫార్ములాగా మార్చగలిగిన గొప్ప మేధావి,మేరుగరణధీరుడు,భారతజాతి యావత్తు మెచ్చిన నటశిఖరం,మిస్టర్ భారత్ గా పేరుగాంచిన మనోజ్ కుమార్ శాశ్వత నిష్క్రమణ కేవలం బాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమకే కాదు,దేశభక్తి మెండుగా వున్న ప్రతి ఒక్క మానవాళికి కూడా ఒక తీరనిలోటు అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు.ఒక విధంగా చెప్పాలంటే మనోజ్ కుమార్ నిజమైన దేశభక్తి ప్రేమికుడు,తన సినిమాల్లో అన్ని మతాల,వర్గాల వారి పాత్రలు సృష్టించి ' దేశమంటే మనుషులోయ్ ' అని నిరూపించిన ఒక గొప్ప మానవతామూర్తి,సినిమా అనే మాధ్యమం ద్వారా ఈ సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో,సామాజిక స్ఫూర్తితో తన జీవిత అధ్యంతం కృషి సల్పిన ఓ మహోన్నతమైన వ్యక్తి,నటుడు అనే పదానికి నిజమైన నిర్వచనం ఈ మనోజ్ కుమార్ అనే మాట సత్యదూరం కాదు. అంతలా తన పేరును ఎప్పటికి,ఎన్నటికీ చిరస్థాయిగా బాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమలో నిలిచిపోయేలా చేసుకున్న మనోజ్ కుమార్ ప్రస్తుత,భవిష్యత్ తరాల నటులకు ఓ ఆదర్శ ప్రాయుడు అనే మాట అక్షర సత్యం.అందులో భాగంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ లాంటి కేరెక్టర్ నేపథ్యంగా తీసుకోని 1965 లో అయన తీసిన తొలి భారతీయ చిత్రం' షహీద్ ' అప్పట్లో బంపర్ హిట్ గా నిలిచింది. అంతేకాదు ఇందులో నటించిన అలనాటి నటిమణి 'నర్గీస్ దత్ ' జాతీయ పురస్కారం గెలుచుకుంది. ఈ ప్రత్యేక సందర్భంగా మనోజ్ కుమార్ ఢిల్లీకి వెళ్ళినప్పుడు నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్రి గారు ఈ సినిమాను చూసి ముచ్చటపడి మరుసటి రోజు టికి ఆహ్వానించి మనోజ్ తో నేను 'జై జవాన్,జై కిసాన్' అనే నినాదం ఇచ్చాను కదా! ఆ నినాదంపై సినిమా తీయరాదు అని మనోజ్ కుమార్ ను అడగడం అప్పట్లో ఓ సంచలనాత్మక విషయంగా పరిణమించింది.అయితే ప్రధాని తనతో చెప్పిన మాటతో ఎంతో స్ఫూర్తి పొంది సైనికుడు,రైతులకు బాసటగా నిలిచేలా ' ఉపకార్ ' చిత్రాన్ని నిర్మించి మరీ అశేష బాలీవుడ్ సినిమా అభిమానుల, ప్రేక్షక మహాశయుల హృదయాలను గెలుచుకోగలిగిన దీరోదత్తుడు,ఒక గొప్ప చరిత్ర సృష్టికర్త ఈ మనోజ్ కుమార్.ఇక ఆ సినిమాలోని ' మేరీ దేశ్ కీ ధర్తీ ' పాట జనాన్ని ఒక ఊపు ఊపడం తద్వారా సినిమాలో పాత్రకు పెట్టిన పేరు భారత్ మనోజ్ కుమార్ నిక్ నేమ్ అయ్యింది.' మిస్టర్ భారత్ ' గా. ఇలా చెప్పుకుంటూ పోతే పాచ్చాత్య సంస్కృతి చెడ్డది కాకపోయినా దానిని చెడుగా ఇమిటేట్ చేస్తున్న వారిపై ' పూరబ్ ఔర్ పశ్చిమ్ ' తీశాడు.దాంతో మనోజ్ మన సంస్కృతి మనకు ముఖ్యం అని చాటాడు.ఇక దేశంలో నిరుద్యోగం, యువకుల్లో పేరుకుపోతున్న అనిచ్ఛితిపై ' రొటీ కపడా ఔర్ మకాన్ ' తీశాడు.నేటికీ కూడా మన ప్రభుత్వాలు ఈ మూడింటిని అందించడానికి నానా యాతన పడుతూనే వుంటారు.

ఏదిఏమైన సినిమా జీవితమే శ్వాస,నిశ్వాసగా తన జీవిత ప్రయణాన్ని అత్యంత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లిన మనోజ్ కుమార్ బ్రిటిష్ వారు అక్రమించుకున్న చిన్న సంస్థానాల నుంచి వారిపై సాయుధ పోరాటం చేసిన వారి కథలో అయన తీసిన ' క్రాంతి ' చిత్రం సూపర్ డూపర్ హిట్ అయ్యి భాష తెలియని రాష్ట్రాలలో సైతం భారీస్థాయిలో కలెక్షన్లను రాబట్టి అందరిచే శేభాష్ అనిపించుకుంది.అదే మాదిరి కార్మికుల సమస్యతో ఆయన తీసిన ' షోర్ ', నిరుద్యోగం తరపున ఆయన తీసిన' క్లర్క్' బాలీవుడ్ సినిమా ప్రేమికుల నీరాజనాలు అందుకోవడం ఒక గొప్ప విశేషం.ఏమైనా ఒకప్పటి అలనాటి మేటి బాలీవుడ్ నటదిగ్గజం,ట్రాజెడీ చిత్రాలకు మారుపేరుగా నిలిచిన దిలీప్ కుమార్ నటించిన ' జుగ్ను ', ' షహీద్ ', ' షబ్నమ్ ' వంటి చిత్రాలను చూసి ఎంతో స్ఫూర్తి పొందడమే కాదు తాను కూడా ఏనాటికైనా దిలీప్ కుమార్ లా పెద్ద హీరో కావాలని కలలు కనడమే కాదు, ఆ కలను సాకారం చేసుకున్న గొప్ప కృషివలుడు,' కృషితో నాస్తి దుర్భిక్షం ' అనే నీతి పదానికి ఎనలేని సార్థకత చేకూర్చుకున్న మహా నటుడు మనోజ్ కుమార్ బాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమపై చెరగని ముద్ర వేసి మరీ నింగికి పయనమై వెళ్లిన ఈ విషాద సమయాన ఒక్క బాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమ అభిమానులే కాదు,భారతదేశ వ్యాప్తంగా వున్న యావత్ సినిమా ప్రియులందరూ కూడా ఆయనకు చాలా గొప్పగా నివాళులు అర్పించాల్సిన గొప్ప తరుణం ఇదే! మా తుజే సలాం!


- బుగ్గన మధుసూదనరెడ్డి

## హెచ్ఎన్‌డబ్ల్యూ ఇండియాస్ బెస్ట్'గా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎంపిక

నేషనల్: యూరోమనీ ప్రైవేట్ బ్యాంకింగ్ అవార్డ్స్ 2025లో భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ అయిన హెచ్ డిఎఫ్సి బ్యాంక్ 'హెచ్ ఎన్ డబ్ల్యూ కోసం ఇండియాస్ బెస్ట్'గా ఎంపికైంది. యూరోమనీ మ్యాగజైన్ ఈ అవార్డులను నిర్వహించింది. యూరోమనీ తన వెబ్‌సైట్‌లో, 'హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తన ఫ్లాగ్ షిప్ ఇంపీరియా ప్రోగ్రామ్ ద్వారా భారతదేశపు అధిక నికర-విలువ విభాగంలో ఊపందుకుంటున్నది, వ్యక్తిగతీకరించిన సంపద పరిష్కారాలను అందించే ప్రీమియం సేవ. ఈ ఆఫర్లో వెల్త్ రిలేషన్ షిప్ మేనేజర్లు బ్యాంక్ స్పెషలిస్ట్‌తో సన్నిహితంగా సహకరించే నమూనా మరియు బ్యాంకింగ్ టైలర్ పెట్టుబడి అందించడం వంటి వాటిని అందించారు. (గ్రూప్ హెడ్-ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకింగ్, ప్రైవేట్ బ్యాంకింగ్, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, డిజిటల్ ఎకోసిస్టమ్స్ మరియు బాస్, హెచ్ డిఎఫ్ సి బ్యాంక్, హెచ్డిఎఫ్సి బ్యాంక్ మాట్లాడుతూ , "హెచ్ఎన్‌డబ్ల్యూ కోసం భారతదేశం యొక్క ఉత్తమమైనదిగా గుర్తించబడినందుకు మేము గౌరవించబడ్డాము. క్లయింట్ యొక్క సంపదను కాపాడే వ్యాపారంలో మేము ఉన్నామని మేము విశ్వసిస్తున్నాము. మా దృఢమైన ప్రక్రియలు మరియు శ్రద్ధగల పరిశోధనా పద్ధతి ద్వారా ఈ నమ్మకాన్ని బలోపేతం చేశాము, అల్ట్రా-హెచ్ ఎన్డబ్ల్యు మరియు సూపర్-అఫ్లుయెంట్ నుండి మాస్-అఫ్లుయెంట్ సెగ్మెంట్ వరకు, మా రిలేషన్షిప్ మేనేజర్లు మా క్లయింట్ల యొక్క ప్రత్యేకమైన మరియు ఎప్పటికప్పుడు మారుతున్న పెట్టుబడి అవసరాలు మరియు లక్ష్యాలను అర్థం చేసుకోవడానికి సన్నద్ధమయ్యారు.

## ఫ్లిప్‌కార్ట్ హోల్ సేల్ వారి వ్యాపారీ దివస్




బెంగళూరు : తమ కిరాణా భాగస్వాములకు ఆదా, లాభాలు పెంచేందుకు భారతదేశంలోని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌కు చెందిన బి2బి మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ వ్యాపారీ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సేల్ తన సభ్యులకు సాధికారత కల్పించడంలో ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ నిబద్ధతకు నిదర్శనం. వారితో బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ, వారికి మరింత విలువ ఇస్తుంది. 2025 ఏప్రిల్ 5 నుంచి ఏప్రిల్ 13 వరకు ఈ సేల్ కొనసాగుతుంది. ఈ సేల్ అన్ని ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ స్టోర్స్, ఆన్ లైన్ ప్లాట్ ఫాం/మొబైల్ అప్లికేషన్‌లో అందుబాటులో ఉంటుంది. ముఖ్యమైన సరుకులు, వ్యక్తిగత సంరక్షణ, గృహ సంరక్షణ, ఆహార, పానీయాలతో సహా వివిధ విభాగాల్లో ఆకర్షణీయమైన డీల్స్‌ను ఇది అందిస్తుంది.

ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్, ఫ్లిప్కార్ట్ హోల్‌సేల్ అధిపతి దినకర్ అయిలవరపు మాట్లాడుతూ, "కిరాణా దుకాణాలు, ఎంఎస్ ఎంఈలకు సాధికారత కల్పించాలన్న ఫ్లిప్కార్ట్ హోల్‌సేల్ తత్వానికి అనుగుణంగా వ్యాపారి దివస్ అనేది వారి వృద్ధి, విజయాలకు మా నిబద్ధతకు ఓ నిదర్శనం. ఈ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమంలో అసాధారణ డీల్స్, ప్రత్యేక ఆఫర్లు, తిరుగులేని విలువ ఉంటాయి. వీటితో మా భాగస్వామిఉలు గరిష్ఠ ప్రయోజనాలు పొందొచ్చు. మా బలమైన సాంకేతిక పరిజ్ఞానం, సప్లైచైన్ సామర్థ్యాలను ఉపయోగించుకుంటూ, డిజిటైజేషన్తో పాటు క్రెడిట్ సదుపాయాలను కూడా విస్తరిస్తున్నాం. దీంతో చిన్న వ్యాపారులు తమ వ్యాపారన్ని బలోపేతం చేసుకుని, జీవనవ్యయాలను మెరుగుపరుచుకుని, దేశవ్యాప్తంగా స్థానిక వ్యాపార వ్యవస్థకు మేలు చేయాలని భావిస్తున్నాం" అని తెలిపారు.

## జీఎల్ పీ-1 సొల్యూషన్‌ను ఆవిష్కరించిన ది గుడ్ బగ్




ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు తోడ్పడే ఉత్పత్తులను అందించే ది గుడ్ బగ్ సంస్థ సహజసిద్ధమైన జీఎల్పీ-1 ఆధారిత అడ్వాన్స్ మెటాబోలిక్ సిస్టంను ఆవిష్కరించింది. బరువు తగ్గించుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. క్లినికల్ ట్రయల్ డేటా ప్రకారం దీనితో 90 రోజుల్లో బరువు 12.01 శాతం, 9.64 శాతం నడుం చుట్టుకొలత, బీఎంఐ 12.14 శాతం తగ్గాయి. అడ్వాన్స్ మెటాబోలిక్ సిస్టం అనేది శరీరంలో జీఎల్ పీ-1 స్థాయిలను సహజసిద్ధంగా పెంచుతుంది. ది గుడ్ బగ్ దీన్ని అమెరికా సహా అంతర్జాతీయ మార్కెట్లలో ప్రవేశపెట్టే ప్రణాళికల్లో ఉంది. ఇది నెలకు రూ. 2,000 లేదా మూడు నెలలకు రూ. 5,000కు లభిస్తుంది. ఆన్ లైన్ ప్లాట్ఫాంలు, రిటైల్ స్టోర్స్ లో ఇది అందుబాటులో ఉంటుంది. "అధునాతనమైన గట్ మైక్రోబయోమ్ పరిశోధనలతో సహజసిద్ధమైన జీఎల్ పీ-1 యాక్టివేషన్ ద్వారా బరువును తగ్గించే విధంగా ప్రొబయోటిక్స్, ప్రీబయోటిక్స్ మేళవింపుగా అడ్వాన్స్ మెటాబోలిక్ సిస్టం రూపొందింది. బరువును తగ్గించే ఔషధాల సంబంధిత దుష్ప్రభావాలేమీ దీనితో ఉండవు. ఇది 90 రోజుల్లోనే 12 శాతం వరకు బరువును తగ్గించగలిగే వినూత్నమైన సొల్యూషన్. ఇది పూర్తిగా భారత్లోనే కనుగొనబడి, తయారుచేయబడింది" అని ది గుడ్ బగ్ సహ వ్యవస్థాపకుడు కేశవ్ బియానీ తెలిపారు.

## ఐబి కార్ట్ 3.0ని ఆవిష్కరించిన క్విక్ హీల్ టెక్నాలజీస్



పూణే : క్విక్ హీల్ టెక్నాలజీస్ లిమిటెడ్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్లో గ్లోబల్ లీడర్, ఇన్స్టిట్యూట్ ఫర్ డెవలప్మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్ బ్యాంకింగ్ టెక్నాలజీ సహకారంతో దాని ఎంటర్ప్రైజ్ ఆర్మ్, సెక్రైట్, ఐబి కార్ట్ 3.0 3.0 ను ప్రారంభించినట్లు ప్రకటించడం గర్వంగా ఉంది, ఇది నెక్స్ట్-జనరేషన్ వెర్షన్ భారతీయ బ్యాంకులు-ప్రమాదాలు మరియు బెదిరింపుల విశ్లేషణ కేంద్రం భారతదేశంలోని అతిపెద్ద మాల్వేర్ విశ్లేషణ సౌకర్యం అయిన సెక్రైట్ ల్యాబ్స్ నుండి బెదిరింపు ఇంటెలిజెన్స్ మద్దతుతో రూపొందించబడింది. ఈ అధునాతన వేదిక భారతదేశంలో బ్యాంకింగ్ మరియు ఆర్థిక సేవల రంగానికి సైబర్ భద్రతను బలోపేతం చేయడంలో కీలక మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఐడిఆర్బిటి పాలక మండలి, ఫ్యాకల్టీ సభ్యులు, మరియు మిస్టర్. లలిత్ మోహన్, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్, క్విక్ హీల్ టెక్నాలజీస్ లిమిటెడ్ హాజరయ్యారు.

## సామ్‌సంగ్ గెలాక్సీ ట్యాబ్ ఎస్10ఎఫ్ఈ సిరీస్ విడుదల



గురుగ్రామ్ : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రా నిక్స్ బ్రాండ్ అయిన సామ్ సంగ్, నేడు గెలాక్సీట్యాబ్ ఎస్10ఎఫ్ఈ, గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10ఎఫ్ఈ + లను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది ప్రీమియం టాబ్లెట్ డిజైన్ లో గెలాక్సీ పర్యావరణ వ్యవస్థకు సరికొత్త అంశాలను అందిస్తుంది. గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10ఎఫ్ ఈ సిరీస్ లో ఇప్పటివరకు అతిపెద్ద స్క్రీన్ మరియు దాని డిస్ ప్లేను విస్తరించే స్లిమ్మర్ బెజెల్ తో కూడిన గెలాక్సీ ట్యాబ్ ఎస్10ఎఫ్ ఈ+ వినోదం నుండి అధ్యయన, రోజువారీ పనుల వరకు ప్రతిదానికీ ఆహ్లాదకరమైన, లీనమయ్యే వీక్షణ అనుభవాన్ని అందిస్తుంది. సామ్‌సంగ్ యొక్క తెలివైన లక్షణాలు వినియోగదారులను సులభంగా మరిన్ని చేయడానికి శక్తినిస్తాయి, అయితే సన్నని డిజైన్ వినియోగదారులు ప్రయాణంలో సైతం తమ సృజనాత్మకత మరియు ఉత్పాదకతను సాధించడంలో సహాయపడుతుంది. "సామ్‌సంగ్ వద్ద , మేము ప్రపంచ స్థాయి ఆవిష్కరణలను అందరికీ అందించడానికి కట్టుబడి ఉన్నాము. కొత్త గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10ఎఫ్ఈ సిరీస్ విడుదల ఆ లక్ష్యంకు నిదర్శనం. గెలాక్సీ ఏఐ సామర్థ్యాలు మా ఎఫ్ఈ టాబ్లెట్‌లలో ప్రవేశించటంతో, మేము అత్యాధునిక సాంకేతికతను గతంలో కంటే మరింత అందుబాటులోకి తెస్తున్నాము. గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10ఎఫ్ ఈ సిరీస్ గెలాక్సీ వినియోగదారులు తమ సృజనాత్మకత మరియు ఉత్పాదకతను పెంచుకోవడానికి శక్తినిస్తుంది. భారతదేశ టాబ్లెట్ విభాగంలో మా మార్కెట్ నాయకత్వాన్ని ఏకీకృతం చేయడంలో మాకు సహాయపడుతుంది" అని సామ్సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ ఆదిత్య బబ్బర్ అన్నారు.

## ప్రీ-ఐపీవోలో డీ సిరీస్ కింద టోన్‌బో ఇమేజింగ్ 175 కోట్లు సమీకరణ

ఇండియా: వ్యూహాత్మక డిఫెన్స్ టెక్నాలజీల్లో అంతర్జాతీయంగా అగ్రగామిగా కొనసాగుతున్న టోన్‌బో ఇమేజింగ్ (Tonbo Imaging) తమ ప్రీ-ఐపీవో ఫండింగ్ సిరీస్-డీలో భాగంగా ఫ్లోరిన్ ట్రీ అడ్వైజర్స్, టెనేసిటీ వెంచర్స్, ఎక్స్‌పోర్ట్-ఇంపోర్ట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ. 175 కోట్లు సమీకరించింది. ఆధునిక యుద్ధ రీతుల్లోని ముప్పులను సమర్ధవంతంగా ఎదుర్కొనగలిగే కొత్త తరం ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్లను అభివృద్ధిచేసేందుకు, అత్యంత శక్తివంతమైన మైక్రోవేవ్ టెక్నాలజీలను వినియోగంలోకి తెచ్చేందుకు, అలాగే అంతర్జాతీయంగా కార్యకలాపాలను విస్తరించేందుకు నిర్వహణ మూలధనంగా ఈ నిధులను ఉపయోగించుకోనుంది. వేగంగా వృద్ధి చెందుతున్న డ4ఐఎస్ఆర్ మార్కెట్లో అవకాశాలను అందిపుచ్చుకునే క్రమంలో టోన్‌బో సంస్థ ఐపీవోకి దరఖాస్తు చేసుకునే ప్రయత్నాల్లో ఉన్న నేపథ్యంలో ఈ నిధుల సమీకరణ కీలకంగా మారింది.

టోన్‌బో గతంలో ఆర్టిమాన్, క్వాల్ కామ్, సెలెస్టా, ఎడెల్విజ్, హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్ వంటి ఇన్వెస్టర్ల నుంచి రూ. 300 కోట్లు సమీకరించింది. కంపెనీ టెక్నాలజీని 30 పైగా దేశాల్లోని రక్షణ బలగాలు ఉపయోగిస్తున్నాయి. ఇజ్రాయెలీ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్),యూ.ఎస్.నేవీ సీల్స్, నాటో, ఆర్మేనియా రక్షణ శాఖ, భారతీయ రక్షణ శాఖ మొదలైనవి ఈ జాబితాలో ఉన్నాయి.

"అధునాతన డిఫెన్స్ టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో టోన్‌బో ఏర్పాటైంది. అధునిక యుద్ధ రీతులు పెరుగుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో మెరుగైన సెన్సార్లు, తక్కువ విద్యుత్తును ఉపయోగించే కంప్యూటర్ విజన్, సంప్రదాయేతర ఆయుధాలు మొదలైనవి కీలకంగా ఉంటాయి. ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్, డైరెక్టెడ్ ఎనర్జీ సొల్యూషన్స్‌లో కొత్త ఆవిష్కరణలు చేసేందుకు, అంతర్జాతీయంగా కార్యకలాపాలు విస్తరించేందుకు ఈ పెట్టుబడులు మాకు ఉపయోగపడతాయి. ప్రపంచవ్యాప్తంగా రక్షణ బలగాలరకు తక్కువ ఖర్చుతో కూడుకున్న, అధునాతన భద్రతా సాధనాలను అందించడంపై మరింతగా దృష్టి పెడుతున్నాం"అని టోన్బోఇమేజింగ్ ఫౌండర్, సీఈవో అరవింద్ లక్ష్మీకుమార్ తెలిపారు.

## వేసవిలో ఉషా ఏరోస్టైల్ కూలర్లు వచ్చేసాయి




ఏరోస్టైల్ కూలర్ల యొక్క టాప్ సెల్లింగ్ రేంజ్‌తో, ఉషా ఇంటర్నేషనల్ ఇక తన వినూత్నమైన, అత్యాధునిక టెక్నాలజీ పరిజ్ఞానం, మంచి డిజైన్ మరియు అద్భుతమైన పనితీరు అందించే ప్రొడక్ట్‌లను తన కస్టమర్లకు తీసుకురావడం కొనసాగిస్తోంది. నాణ్యతలో రాజీపడటానికి ఇష్టపడని వారి కోసం రూపొందించిన ఈ రెండు కూలర్లలో ఎక్కువ కూలింగ్ సామర్థ్యం కోసం మంచి-పనితీరు కలిగిన హనీకోంబ్ కూలింగ్ ప్యాడ్లు, ఇంటిగ్రేటెడ్ ఐస్ చాంబర్లు మరియు షవర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ఇందులో ఉన్నాయి. బిల్ట్-ఇన్ డస్ట్ ఫిల్టర్, ఆటో-స్వింగ్ ఫంక్షనాలిటీతో మోటరైజ్డ్ వర్టికల్ లూవర్స్ మరియు పూర్తిగా క్లోజ్ చేయ దగిన ఫ్రంట్ లూవర్లు దుమ్ము మరియు దోమలను దూరంగా ఉంచి స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. మూడు-స్పీడ్ సెట్టింగ్స్‌తో, వాటర్ లెవల్ ఇండికేటర్స్ మరియు ఇన్వర్టర్ కంపాటబిలిటీతో, ఏరోస్టైల్ రేంజ్ విద్యుత్ హెచ్చు తగ్గుల సమయంలో కూడా నిరంతర కూలింగ్ అందిస్తుంది. బాగా పెద్ద చోటు కోసం రూపొందించిన ఏరోస్టైల్ 100 లీటర్ల కూలర్ శక్తివంత మైన 45.5 సెంటీమీటర్ల బ్లేడ్ ఫ్యాన్‌ను కలిగి ఉంటుంది, ఇది 12 మీటర్ల వరకు గాలిని అందించగలదు, 48మీ వరకు శీతలీకరణ ప్రాంతాలను సమర్థవంతంగా చల్లబరుస్తుంది. దీని మాన్యువల్ హ్యూమిడిటీ కంట్రోల్ మరియు ఆటో-డ్రెయిన్ ఫంక్షన్ మనకు పని లేకుండా చేస్తుంది, అయితే బాల్ బేరింగ్-తో ఉండే ఫ్యాన్ మోటారు మంచి,చాలాకాలంమన్నికైన ఆపరేషన్‌ను ఇస్తుంది. అదనంగా సౌకర్యంగా ఉండేలా, బాగా సులభంగా తిరిగేలా సురక్షితమైన లాక్‌తో కూడిన కాస్టర్ చక్రాలు ఉంటాయి, ఇది పెద్ద హాల్ వంటి ప్రదేశా లకు కూడా మంచి కూలింగ్‌పరిష్కారంగా మారు తుంది. 70 లీటర్ల వేరియంట్లో కూడా లభ్యం అవుతుంది.

## ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలు బ్రాండ్ ప్రచారకర్తగా నాని




ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్‌గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని ఎంచుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా "దమ్ముమీదే, స్టార్ మీరే" అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన (టీవీసీ)ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ... జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన, శక్తివంతమైన, అద్భుతమైన రుచి, పూర్తి స్థాయి దమ్ము ను సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు. తన నటనతో ప్రేక్షకులను నాని ఆకర్షించినట్లే, ఆశీర్వాద్ మసాలాలు ప్రతి వంటకాన్ని శక్తివంతమైన రంగు సాటిలేని రుచితో ఉన్నతీకరిస్తాయన్నారు. ఈ భాగస్వామ్యంతో, బ్రాండ్ ఈ ప్రాంతంలోని వినియోగదారులతో తమ అనుబంధాన్ని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదే సమయంలో మసాలాల విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు వెల్లడించారు.

తరతరాలుగా తెలుగు వంటకాలు ఆకర్షణీయమైన రుచులు, సుగంధ ద్రవ్యాలు సిగ్నేచర్ 'తెలుగు కారం' తో వృద్ధి చెందాయని, తమ విస్తృత శ్రేణి అధిక-నాణ్యత, ప్రామాణికమైన మసాలాల ద్వారా ఈ పాకశాస్త్ర వారసత్వాన్ని ఆశీర్వాద్ మసాలా గౌరవిస్తుందన్నారు. ఇవి రోజువారీ వంట యొక్క గొప్పతనాన్ని, రుచిని పెంచుతాయి.

ప్రతిష్టాత్మక గుంటూరు మిరపకాయల నుండి చక్కగా మిళితం చేసిన సుగంధ ద్రవ్యాల వరకు, మొత్తం జాబితా రుచిని అందించే పదార్థాలతో సజీవ సాంప్రదాయ రుచులను తీసుకురావడానికి ఆశీర్వాద్ మసాలాలు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయని చెప్పారు.

ఈ టీవీసీ యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్తో సహా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో పాటు ప్రముఖ ప్రాంతీయ టెలివిజన్ ఛానెల్లలో ప్రసారం చేయబడుతుందని తెలిపారు.

## సో టెస్టీ, యు వన్నా హ్యావ్‌మోర్ కొత్త ప్రచారం




భారతదేశం అత్యంత ఇష్టపడే ఐస్‌క్రీమ్ బ్రాండ్లలో ఒకటైన లాట్టీ వెల్‌ఫుడ్ కంపెనీ లిమిటెడ్‌లో భాగమైన హ్యావ్ మోర్ ఐస్‌క్రీమ్ ప్రజలు మరింత కోరుకునేలా చేసే అద్భుతమైన రుచి, క్రీమీ ఆనందాన్ని అందిస్తూ 'సో టేస్టీ, యు వన్నా మోర్' అంటూ సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించింది.

సరదాగా ఉండే ఈ ప్రచారం బ్రాండ్ సొంతమైన ఆనందాన్ని నొక్కి చెప్పడమే కాదు తన పేరు హ్యావ్‌మోర్ (Havmor)ని తెలివిగా ప్రతిధ్వనింపజేస్తుంది. మీరు పదేపదే కోరుకునే రుచికరమైన అనుభూతిని అందిస్తామన్న వాగ్దానాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది.

క్రికెట్ ఐకాన్ హార్థిక్ పాండ్యాకు తోడుగా బాలీవుడ్ సెన్సేషన్ తమన్నా భాటియాను తన సరికొత్త బ్రాండ్ అంబాసిడర్గా స్వాగతిస్తూ హ్యావ్మోర్ తన తళుకుల ప్రచారాన్ని మరో స్థాయికి తీసుకెళ్తోంది. హార్థిక్ పాండ్యా డైనమిక్ ఎనర్జీ, మాస్ అప్పీల్ ఇప్పటికే ఆయనను బ్రాండ్కు పర్ఫెక్ట్ ఫిట్‌ను చేసింది.

ఇప్పుడు తమన్నా రాకతో మేము క్రికెట్, బాలీవుడ్ అభినేతలను ఒక్క చోటుకు తీసుకొస్తున్నాం. దీని ద్వారా వినియోగదారులతో తన అనుబంధాన్ని హ్యావ్మోర్ మరింత బలోపేతం చేసుకుంటూ ప్రతీ బైట్ను సంతోషకరంగాచేస్తుంది.

తమన్నా భాటియా, హార్థిక్ పాండ్యా నటించిన ఈ ప్రచారం ఉల్లాసభరి తమైన దృశ్యాలతో హాస్యాన్ని అందిస్తుంది.

ఇందులో ఈ ఇద్దరూ చివరి బైట్ కోసం విచిత్రమైన విన్యాసాలకు పాల్పడతారు. ఎందుకంటే అది హ్యావ్‌మోర్ అయితే ఆపుకోలేనంత రుచికరంగా ఉంటుంది కాబట్టి. దీని ట్యాగ్ లైన్ "సో టేస్టీ, యు వన్నా హ్యావ్ మోర్"ఆ అనుభూతిని ఒడిసిపడుతూ బ్రాండును ఆనందానికి పర్యాయ పదంగా చేస్తుంది.

భారతదేశంలో అత్యంత ఇష్టపడే ఐస్‌క్రీం బ్రాండ్‌గా హవ్‌మోర్ స్థానాన్ని బలోపేతం చేయడం ఈ ప్రచారం లక్ష్యం.

## నో-షుగర్ ఎక్స్‌ఫోర్స్‌ను ప్రారంభించిన థమ్స్ అప్




థమ్స్ అప్, కోకాకోలా ఇండియా ఐకానిక్ బిలియన్ డాలర్ల స్వదేశీ బ్రాండ్, తన తాజా విడుదల అయిన థమ్స్ అప్ ఎక్స్‌ఫోర్స్‌తో నో-షుగర్ పానీయాల విభాగాన్ని కొత్త పుంతలు తొక్కించడానికి సిద్ధంగా ఉంది. శక్తివంతమైన మరియు అధిక ఫిజ్తో, ఈ కొత్త నో-షుగర్ పానీయం వినియోగదారులకు "ఆల్ థండర్" అనుభవాన్ని అందించనుంది. బ్రాండ్ తన 50వ వార్షికోత్సవం సమీపిస్తున్న సందర్భంగా, ఈ ప్రయోగం థమ్స్ అప్ యొక్క శక్తివంతమైన, ధైర్యమైన గుర్తింపును మరో మెట్టు పైకి తీసుకెళ్లే ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. తమ ఐకానిక్ బలమైన రుచిలో రాజీ పడకుండా, పూర్తిగా చక్కెర లేని ఈ వినూత్న సమర్పణ బ్రాండ్ స్థాయిని మరింత బలోపేతం చేస్తుంది.

కేటగిరీ హెడ్-స్పార్క్లింగ్ ఫ్లేవర్స్, కోకాకోలా ఇండియా మరియు నైరుతి ఆసియాశ్రీమతి సుమేలి ఛటర్జీ మాఈట్లాడుతూ, "థమ్స్ అప్‌తో, మేము ఎల్లప్పుడూ ట్రెండ్కు ముందుగానే ఉంటాము. థమ్స్ అప్ ఎక్స్‌ఫోర్స్ ఈ దిశలో మరొక సాహసోపేతమైన అడుగు -వినియోగదారులు ఇష్టపడే అదే బలమైన రుచి మరియు థండర్ కిక్కుతో కూడిన చక్కెర లేని సమర్పణ. ఇది థమ్స్ అప్‌ను ఐకానిక్‌గా నిలబెట్టే మా విలువలకు కట్టుబడి ఉండటంతో పాటు, ఆవిష్కరణపట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. జెప్టోతో భాగస్వామ్యంతో, వినియోగదారులు ఈ కొత్త ఉత్పత్తిని మరింత త్వరగా పొందేలా చేయడం ద్వారా, పరిశ్రమలో కొత్త బెంచ్‌మార్క్‌లను స్థాపించేందుకు బ్రాండ్లు మరియు ప్లాట్ఫారమ్లు కలిసి ఎలా పని చేయగలవో మేము పునర్నిర్వచించామన్నారు.

## విమలేష్ ఇండస్ట్రీస్‌ను కొనుగోలు చేసిన డివైన్ పవర్ ఎనర్జీ

హైదరాబాద్ : ఇన్సులేటెడ్ వైర్లు మరియు స్ట్రిప్స్ తయారీలో అగ్రగామిగా ఉన్న డివైన్ పవర్ ఎనర్జీ లిమిటెడ్వి మ్లేష్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ని 100% స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది.

ఈ లావాదేవీతో అధికారికంగా డివైన్ పవర్ ఎనర్జీ లిమిటెడ్వి పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థగా మారింది, దాని వ్యూహాత్మక వృద్ధి ప్రణాళికలో మైలురాయి అభివృద్ధిని సూచిస్తుంది.

డివైన్ పవర్ ఎనర్జీ లిమిటెడ్వి మేనేజింగ్ డైరెక్టర్. రాజేష్ గిరి మాట్లాడుతూ, "డివైన్ పవర్ ఎనర్జీ లిమిటెడ్వి కుటుంబం లోకి విమలేష్ ఇండస్ట్రీస్‌ను స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ కొనుగోలు పరిశ్రమలో వృద్ధి మరియు శ్రేష్ఠతకు మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. మా ఉమ్మడి బలాన్ని పెంచడం ద్వారా, మేము మా ఉత్పత్తి ఆఫర్లను మరియు మార్కెట్ స్థానాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాము. సామర్థ్యాలు రెట్టింపు కావడం వల్ల వచ్చే ఆదాయాలు, ఈ లావాదేవీని నిశితంగా అమలు చేయడంలో కీలకపాత్ర పోషించిన సాగర్ భగవాన్ భూతదానికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

ఇంపెల్ వెంచర్స్ సహ వ్యవస్థాపకుడు మరియు అనుభవజ్ఞుడైన ఫైనాన్స్ నిపుణుడైన సాగర్ భగవాన్ భుతాడ, డివైన్ పవర్ ఎనర్జీ ద్వారా విమలేష్ ఇండస్ట్రీస్ ను విజయవంతంగా కొనుగోలు చేయడంలో కీలక సలహాదారు పాత్రను పోషించారు. లావాదేవీ యొక్క క్లిష్టమైన అంశాలను నావిగేట్ చేయడంలో డీల్ స్ట్రక్చరింగ్, డ్యూ డిలిజెన్స్ మరియు టాక్స్ ప్లానింగ్‌లో అతని లోతైన నైపుణ్యం కీలకంగా ఉందన్నారు.

## నంబర్ 1 ఈవీ తయారీ సంస్థగా నిల్చిన

### మహీంద్రా లాస్ట్ మైల్ లిమిటెడ్

ముంబై: భారతదేశపు దిగ్గజ కమర్షియల్ ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ సంస్థ మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ (ఎంఎల్ ఎంఎంఎల్) వరుసగా నాలుగోసారి, 2025 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ పై ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. కంపెనీ ఫ్లాగ్ షిప్ బ్రాండ్లు అయిన ట్రియో, జోర్ గ్రాండ్ వాహనాలు, ఎల్5 కేటగిరీలో ఈవీల సెగ్మెంట్ వాటా 24.2 శాతం పెరిగేందుకు దోహదపడ్డాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 16.9 శాతంతో పోలిస్తే ఇది గణనీయమైన వృద్ధి. ఇతర సంస్థల నుంచి గట్టి పోటీ నెలకొన్నప్పటికీ ఎల్5 కేటగిరీలో 37.3 శాతం మార్కెట్ వాటాతో మహీంద్రా లాస్ట్ మైల్ లిమిటెడ్ పటిష్టంగా ఉంది. -2 లక్షల పైగా కమర్షియల్ ఈవీలు విక్రయించిన తొలి సంస్థ - భారతదేశపు నంబర్ 1 ఎలక్ట్రిక్ ఆటో అయిన ట్రియో వాహనాలు 1 లక్ష పైగా విక్రయం. 2025 ఆర్థిక సంవత్సరంలో మెటల్ బాడీతో ట్రియోను, తొలి 4 వీలర్ ఎలక్ట్రిక్ ఎస్సీవీ అయిన మహీంద్రా ZEOను ఆవిష్కరించడం ద్వారా మహీంద్రా లాస్ట్‌మైల్ లిమిటెడ్తమ ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియోను మరింతగా విస్తరించింది. ఇతర సహచర ఎలక్ట్రిక్ 3 వీలర్లతో కలిసి మహీంద్రా జీఈఓ, 4 వీలర్ కార్గో విభాగాన్ని విద్యుదీకరించే ప్రస్థానాన్ని ప్రారంభించింది.

## ఇండియన్ నేవీ నుంచి అవంటెల్‌కు 11.37 కోట్ల కాంట్రాక్ట్

హైదరాబాద్ 5: అవంటెల్ లిమిటెడ్ గోవా షిప్యార్డ్ లిమిటెడ్)తో ఒక ఆర్డర్‌ను అందుకుంది, దీని విలువ రూ. 11.37 కోట్లు, రక్షణ రంగంలో భారతదేశం యొక్క స్వావలంబనకు దాని నిబద్ధతను బలపరుస్తుంది. భారత నౌకాదళానికి సరఫరా చేయబడిన గోవా షిప్ యార్డ్ లిమిటెడ్ కొత్త నౌకలపై సాట్ కామ్ పరికరాల సరఫరా, ఇన్ స్టాలేషన్ మరియు కమీషన్ చేయడం ఈ ఒప్పందం భారతదేశ సముద్ర రక్షణ పర్యావరణ వ్యవస్థ అంతటా కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తుంది. అవంటెల్ దాని ప్రయత్నాల ద్వారా, మేక్ ఇన్ ఇండియా మరియు ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలకు కట్టుబడి ఉంది, తద్వారా దేశీయ రక్షణ పరిశ్రమలో వృద్ధిని పెంచుతూ జాతీయ భద్రతా అవసరాలకు మద్దతు ఇస్తుంది. ఇంకా, గోవా షిప్ యార్డ్, భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ యొక్క పరిపాలనా నియంత్రణలో ఉన్న సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్, ఇది భారతదేశం యొక్క వెస్ట్ కోస్ట్ లోని ఒక షిప్ యార్డ్, ఇది రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద పని చేస్తుంది మరియు భారత నౌకాదళం, కోస్ట్ గార్డ్ మరియు వాణిజ్య నౌకలతో సహా ఇతర వినియోగదారుల కోసం ఓడల రూపకల్పన మరియు నిర్మాణానికి ప్రసిద్ధి చెందింది. షిప్ యార్డ్ డేటా మార్పిడి, కార్యాచరణ కమాండ్ మరియు సముద్రంలో నిఘాను మెరుగుపరచడానికి శాటిలైట్ కమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అవంటెల్ లిమిటెడ్ డైరెక్టర్ సిద్ధార్థ అబ్బూరి మాట్లాడుతూ, "ఈ క్రమంలో గోవా షిప్ యార్డ్ లిమిటెడ్ తో కలిసి పనిచేయడం మాకు గౌరవంగా ఉంది. ఇది భారతదేశ సముద్ర అవసరాలకు అనుగుణంగా శాటిలైట్ కమ్యూనికేషన్ సొల్యూషన్స్ ను అభివృద్ధి చేయడంలో మా ప్రయత్నాలను నొక్కి చెబుతుంది. సముద్ర భద్రత మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి అవంటెల్ అంకితం చేయబడింది." అని అన్నారు.

## మార్చి 2025లో అత్యధికంగా అమ్ముడైన మోడల్‌గా హ్యుందాయ్ క్రేటా




గురుగ్రామ్ : భారతదేశంలోని ప్రముఖ ప్రీమియం స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఐకానిక్ హ్యుందాయ్ క్రేటా మార్చి 2025లో భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమలో అత్యధికంగా అమ్ముడైన మోడల్గా అవతరించిందని, ఇది 18,059 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసిందని గర్వంగా ప్రకటించింది. దేశంలో SUV సెగ్మెంట్ కోసం కొత్త బెంచ్ మార్క్‌లను సెట్ చేస్తూ, హ్యుందాయ్ క్రేటా 52,898 యూనిట్ల సంచిత విక్రయంతో ఆర్థిక ఏడాది 2024-2025 (జనవరి-మార్చి) క్యూ4లో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఎస్యువిగా తన నాయకత్వాన్ని కొనసాగించింది. మార్కెట్ ఫేవరెట్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేస్తూ, క్రేగా భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన మూడవ ప్యాసింజర్ వాహనంగా ఆర్థిక ఏడాది 24-25ని ముగించింది, ఆకట్టుకునే 1,94,871 యూనిట్లు అమ్ముడయ్యాయి, అమ్మకాల పరిమాణంలో సంవత్సరానికి 20% వృద్ధిని సాధించింది, ఇది హ్యుందాయ్క్రేటాకి అత్యధిక వార్షిక అమ్మకాలు జరిగాయి.. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "హ్యుందాయ్ క్రెటా భారతదేశ ఆటోమోటివ్ ల్యాండ్ స్కేప్ లో కొత్త బెంచ్ మార్క్‌లను సెట్ చేస్తూనే ఉంది. SUV సెగ్మెంట్‌లో దాని స్థిరమైన బ్రాండ్ నాయకత్వం మరియు ఇప్పుడు భారతీయ వినియోగదారులతో అత్యధికంగా విక్రయించబడుతున్న మోడల్. భారతీయ రహదారులపై 1.2 మిలియన్లకు పైగా క్రేటాలు మరియు దాని వెనుక ఒక దశాబ్దం పాటు విశ్వాసం ఉంది, హ్యుందాయ్ CRETA కొత్తదనం, ఆకాంక్ష మరియు విశ్వసనీయతకు చిహ్నంగా మారింది, మొత్తం విక్రయాలలో ఎసప్‌యువిల వాటా గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 68.5%కి పెరిగింది బ్రాండ్ యొక్క ఆకర్షణను విస్తరించింది, మరింత స్థిరమైన భవిష్యత్తు కోసం మేము మా వినియోగదారులను ఆహ్లాదపరిచే మరియు స్ఫూర్తినిచ్చే వాహనాలను అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

## బౌట్ ఆర్‌ఈతో ఈవి 91 భాగస్వామ్యం



ఎలక్ట్రిక్ వాహనాల ప్రముఖ అగ్రిగేటర్ ఈవీ 91టెక్నాలజీస్, భారతదేశంలో బి2బి ద్విచక్ర వాహన ఎలక్ట్రిక్‌మొబిలిటీ సొల్యూషన్స్‌లో మార్గదర్శక సంస్థ అయిన బౌట్ ఆర్‌ఈ ఎలక్ట్రిక్ వెహికల్స్ మరియు ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్ వెహికల్ ఫైనాన్సింగ్ సొల్యూషన్ సంస్థ అయిన evpeతో వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి ప్రవేశించింది. సంయుక్తంగా 10,000 ఈవీలను అందుబాటులోకి తీసుకురానున్నారు. తద్వారా పట్టణ, గ్రామీణ రవాణా రెండింటి భవిష్యత్తును పునర్నిర్వచించాలని ఈ భాగస్వామ్యం ప్రయత్నిస్తుంది. బౌట్ఆర్ ఈ ఎలక్ట్రిక్ మొబిలిటీ మరియు ఈవీ 91 టెక్నాలజీస్ మధ్య కీలక భాగస్వామ్యాన్ని స్టార్టప్ ఎనేబుల్ అయిన బిజ డేట్ అప్ సులభతరం చేసింది. ఈ భాగస్వామ్యం గురించి, బౌట్ ఆర్ ఈ వ్యవస్థాపకుడు & ఎండి నిశ్చల్ చౌదరి మాట్లాడుతూ నాణ్యత, సాంకేతికతలో అత్యున్నత స్థాయి ఎలక్ట్రిక్ స్కూటర్ ను అందించడమే తమ లక్ష్యం. ఈ భాగస్వామ్యం పరస్పర ప్రయోజనకరంగా ఉంటుందని విశ్వసిస్తున్నామన్నారు. "ఈవీ 91టెక్నాలజీస్ ఆగస్టు 2023లో కార్యకలాపాలను ప్రారంభించి, వేగవంతమైన వృద్ధితో ముందుకు సాగుతోంది. మహిళలకు మరిన్ని ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తూ బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ముంబై, పూణే వంటి నగరాలతో పాటుగా టైర్ I మరియు II నగరాల్లోకి విస్తరిస్తున్నాము. "అనిఈవీ 91 వ్యవస్థాపకుడు, సీఈఓ అరుణ్ కుమార్ అన్నారు.

# వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ టార్గెట్ అదే..

వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు.
ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు.
ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.
వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. ఆర్ఎస్ఎస్ క్రైస్తవుల వైపు దృష్టి మరల్చడానికి ఎక్కువ సమయం పట్టలేదు. ఇటువంటి దాడుల నుంచి ప్రజల్ని రక్షించే ఏకైక కవచం రాజ్యాంగం, దానిని రక్షించడం అందరి విధి" అని ట్వీట్ చేశారు.
వక్ఫ్ బిల్లు ఆమోదం సమయంలో కాంగ్రెస్, రాహుల్ గాంధీ బీజేపీ, ఆర్ఎస్ఎస్ తర్వాతి టార్గెట్ క్రైస్తవులే అని చెప్పారు. ఆర్ఎస్ఎస్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సమాజం చేతిలో 7 కోట్ల ఎకరాలు ఉన్నాయని స్పష్టంగా పేర్కొందని, తదుపరి వారి టార్గెట్ కాథలిక్ కమ్యూనిటీనే అని కాంగ్రెస్ నేత రమేశ్ చెన్నితల ఆరోపించారు.
"భారతదేశంలో ఎవరికి ఎక్కువ భూమి ఉంది..? కాథలిక్ చర్చి వర్సెస్ వక్ఫ్ బోర్డు చర్చ" అనే టైటిల్‌తో కూడిన వ్యాసంలో, కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది.
వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది.



అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.

# ప్రధాని మోదీకి 'శ్రీలంక మిత్ర విభూషణ'

- ప్రధానికి మరో దేశ అత్యున్నత పురస్కారం
- శ్రీలంకలో ప్రధాని మోడీకి గ్రాండ్ వెల్కమ్
- ఘనస్వాగతం పలికిన అధ్యక్షుడు దిసనాయకే
- సైనిక గౌరవ వందనం స్వీకరించిన ప్రధాని మోడీ
- భారత్, శ్రీలంక మధ్య తొలిసారి ప్రతిష్టాత్మక రక్షణ సహకార ఒప్పందం
- రక్షణ సహా పలు కీలక రంగాలకు సంబంధించిన ఒప్పందాలు
- అనేక సమయాలలో లంకకు భారత్ అండగా ఉందన్న మోడీ



కొలంబో : భారత ప్రధాని నరేంద్ర మోదీకి మరో దేశ అత్యున్నత పురస్కారం లభించింది. శ్రీలంక అత్యున్నత పురస్కారమైన మిత్ర విభూషణ అవార్డును ఆ దేశ అధ్యక్షుడు దిసనాయకే ప్రధాని మోదీకి ప్రదానం చేశారు. శ్రీలంక అత్యున్నత పురస్కారం లభించటం 140కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు మోదీ తెలిపారు. 2019 ఉగ్ర దాడి, కొవిడ్, ఆర్థిక సంక్షోభం సహా ప్రతి క్లిష్ట పరిస్థితిలో శ్రీలంకకు భారత్ అండగా నిలిచినట్లు ప్రధాని గుర్తుచేశారు. భారత్, శ్రీలంక మధ్య తొలిసారి ప్రతిష్టాత్మక రక్షణ సహకార ఒప్పందం జరిగింది. ఈ మేరకు అందుకు సంబంధించిన ఒప్పందం పై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ, రాజధాని కొలంబోలో అధ్యక్షుడు దిసనాయకేతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ భేటీలో రక్షణ సహా పలు కీలక రంగాలకు సంబంధించిన ఒప్పందాలు జరిగాయి. ట్రింకోమలీని ఇంధన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు జరిగిన ఒప్పందంపై ఇరుదేశాలు సంతకం చేశాయి. అలాగే శ్రీలంకకు బహుళ రంగాల గ్రాంటును సులభతరం చేసే మరో ఒప్పందం కూడా జరిగింది. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే వద్ద తమిళ జాలర్ల సమస్యను లేవనెత్తారు ప్రధాని మోదీ. తమిళ జాలర్లను వెంటనే విడుదల చేయాలని, వారి పడవలను విడిచిపెట్టాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్లో జరిగిన బిమ్ సెక్ట్ సదస్సు ముగిసిన అనంతరం శ్రీలంక చేరుకున్న ప్రధానికి ఘనస్వాగతం లభించింది. కొలంబో నడిబొడ్డున ఉన్న చారిత్రక ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద అధ్యక్షుడు దిసనాయకే ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. తర్వాత సైనిక గౌరవ వందనం స్వీకరించారు. లంక ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద ఓ విదేశీ అధినేతకు స్వాగతం లభించడం ఇదే ప్రథమమని విదేశాంగ శాఖ పేర్కొంది.
మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం పలుమార్లు కోరింది. మోదీ శ్రీలంక పర్యటన నేపథ్యంలో ఇటీవల దీనిపై అభ్యర్థనలు చేసింది. కచ్ఛతీవు వద్ద రాష్ట్ర జాలర్లు చేపలు పట్టేందుకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు సీఎం స్టాలిన్ కోరారు. తమ రాష్ట్ర మత్స్యకారులను భారతీయ జాలర్లుగా కేంద్రం చూడాలని తెలిపారు. కచ్ఛతీవులో చేపలు పట్టడానికి వీలుగా శ్రీలంకతో కొత్త ఒప్పందం అవసరమని, 2010 తర్వాత శ్రీలంక-భారత్ మధ్య జాలర్ల అంశంపై చర్చలు జరపలేదని వివరించారు. ఈ క్రమంలోనే తాజాగా ప్రధాని మోదీ దీనిపై అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.







## నేడు మధ్యాహ్నం 12గంటలకు అయోధ్యలో అద్భుత ఆవిష్కృతం!



నేడు మధ్యాహ్నం 12 గంటలకు అయోధ్యలోని బాలరాముడి ఆలయంలో అద్భుతం ఆవిష్కృతం కానుంది. చైత్రశుద్ధ నవమి రోజున శ్రీరాముడు జన్మించాడు. అందుకే శ్రీరామనవమిని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు పెద్ద పండుగలా జరుపుకుంటారు. అదే రోజున సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తారు. ఇప్పటికే శ్రీరామనవమి ముందస్తు వేడుకలు దేశవ్యాప్తంగా ప్రారంభం అయినట్లు తెలుస్తోంది.
నేడు బాలరాముడికి సూర్యభగవానుడు సూర్య తిలకం దిద్దే దృశ్యాలు భక్తులు వీక్షించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. నేడు మధ్యాహ్నం 12 గంటలకు ఈ అద్భుత దృశ్యం కనువిందు చేయనుంది. గతేడాది శ్రీరామనవమికి తొలిసారి ఆదిత్యభగవానుడు బాలరాముడిని తాకిన విషయం తెలిసిందే. ప్రతి ఏడాది శ్రీరామనవమికి బాలరాముడి నుదిటి పైకి భానుడి కిరణాలు ప్రసరించేలా ఆలయాన్ని నిర్మించారు. కాంతి గుడి శిఖరాన్ని తాకే మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని విగ్రహాన్ని చేరేలా కుంభాకార, పుటాకార కటకాలను నిర్మాణ సమయంలో అమర్చిన విషయం తెలిసిందే.

## అలహాబాద్ హైకోర్టు జడ్జిగా జస్టిస్ వర్మ



న్యూఢిల్లీ: నోట్ల కట్టల వివాదంలో చిక్కుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ శనివారంనాడు అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేశారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా ప్రైవేటు ఛాంబర్‌లో ఆయన ప్రమాణస్వీకారం జరిగింది. సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ విచారణను ఆయనను ఎదుర్కొంటున్నందున అలహాబాద్ హైకోర్టులో ఎలాంటి న్యాయ విధులను అప్పగించలేదు. ప్రస్తుతం అలహాబాద్ చీఫ్ జస్టిస్ తర్వాత సీనియారిటీలో జస్టిస్ వర్మ ఆరో స్థానంలో ఉన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. దీనిని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ వ్యతిరేకించనప్పటికీ కొలీజియం సిఫారసును మార్చి 28న కేంద్ర ఆమోదించింది. బార్ అసోసియేషన్ డిమాండ్‌ను పరిశీలిస్తామని సీజేఐ సంజీవ్ ఖన్నా హామీ ఇవ్వడంతో తమ ఆందోళనను అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విరమించింది. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ గత వారంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే దీనిని' ప్రీమెచ్యూర్' పిటిషన్‌గా సుప్రీంకోర్టు భావిస్తూ దానిని కొట్టివేసింది. త్రిసభ్య కమిటీ విచారణ జరుపుతున్నందున అది పూర్తి కాగానే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విషయంలో నిర్ణయం తీసుకుంటామని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మార్చి 14న జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆయన సిటీలో లేరు. అగ్నిమాపక సిబ్బంది అక్కడి చేరుకుని మంటలు ఆర్పారు. ఆ సమయంలో స్టోర్ రూమ్‌లో పెద్దఎత్తున కాలిన నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఆ నోట్ల కట్టలతో తనకు సంబంధం లేదని జస్టిస్ వర్మ పేర్కొన్నారు. ఈ ఘటన పెద్దఎత్తున విమర్శలకు దారితీయడంతో నిజానిజాలు వెలికి తీసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని సీజేఐ నియమించారు.

## ట్రంప్ టారిఫ్‌ల ఎఫెక్ట్.. స్టోర్లకు పరిగెడుతున్న అమెరికన్లు



వాషింగ్టన్: చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అగ్రరాజ్యంలో ఈ నిర్ణయంతో అనేక వస్తువుల ధరలు మరింత ప్రియం కానున్నాయి. దీంతో అమెరికన్లు స్టోర్లకు క్యూ కడుతున్నారు. ధరలు పెరగముందే వస్తువుల కొనుగోళ్లు చేపడుతున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది.
తైవాన్‌పై ట్రంప్ 32శాతం సుంకాలు విధించడంతో ఆ దేశం నుంచి దిగుమతియ్యే ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. దీంతో ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, కెమెరాలకు ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. కార్లు, ఇతర గృహోపకరణాలకు కూడా పెద్దఎత్తున ఆర్డర్లు వస్తున్నాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి. "ఏడాది కాలంగా కొత్త ల్యాప్‌టాప్ కొనాలని చూశా. తైవాన్ బ్రాండ్ కావాలని ఆశపడ్డా. ఇప్పుడు ధర పెరగనుండటంతో అధ్యక్షుడు సుంకాలు ప్రకటించిన రోజే ల్యాప్‌టాప్‌కు ఆర్డర్ పెట్టా" అని టెక్సాస్‌కు చెందిన యువకుడు జాన్ గుటిరెచ్ వెల్లడించారు.
ఈ సుంకాల కారణంగా అమెరికాలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతాయని ఇప్పటికే ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికే నిరుద్యోగ సమస్య, ద్రవ్యోల్బణం వల్ల కుదేలవుతున్న అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థకు ఇది మరింత విఘాతం కలిగించనుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలు మాంద్యానికి దారితీయొచ్చని అనుమానిస్తున్నారు.

**మొదలైన సుంకాల వసూలు..**

ఇదిలాఉండగా.. ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. అమెరికా కాలమానం ప్రకారం ఏప్రిల్ 5వ తేదీ ప్రారంభమయ్యే 12 గంటల నుంచి ఈ సుంకాల వసూలు ప్రారంభించారు. ప్రస్తుతం ఆయా దేశాలపై విధించిన టారిఫ్‌ల్లో బేస్‌లైన్ 10శాతాన్ని నేటినుంచి అమలుచేస్తున్నారు. మిగతా మొత్తాన్ని ఏప్రిల్ 10 నుంచి విధిస్తామని ఇప్పటికే అగ్రరాజ్య సర్కారు వెల్లడించింది. ఈక్రమంలోనే యూఎస్ సముద్ర పోర్టులు, ఎయిర్‌పోర్టులు, కస్టమ్స్ వేర్‌హౌస్‌ల వద్ద ఈ అర్ధరాత్రి నుంచి (అమెరికా కాలమానం ప్రకారం) దిగుమతులపై సుంకాల వసూలు చేపట్టినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.
అయితే, యూఎస్ కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ బులిటెన్ ప్రకారం.. కొన్ని దిగుమతులకు 51 గ్రేస్ పీరియడ్ వర్తించనుంది. టారిఫ్‌ల అమలు సమయానికి ముందే నౌకలు, విమానాల్లో లోడ్ అయి, రవాణా మధ్యలో ఉన్న కార్గోలకు ఈ మినహాయింపు కల్పించారు. అయితే ఈ కార్గోలన్నీ మే 27లోగా అమెరికాకు వస్తే 10శాతం సుంకం వర్తించదని అధికారులు వెల్లడించారు.

# జనజీవన స్రవంతిలో కలవండి... మావోయిస్టులు ఆయుధాలు వీడండి

- గతేడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగు బాటు
- ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనేఆయుధాలు విడిచిన 521 మంది మావోలు
- దంతేవాడలో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా




దంతేవాడ: మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడలో పర్యటిస్తున్న ఆయన.. రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్డుమ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026 నాటికి నక్సల్ సమస్య అంతమవుతుందని అమిత్ షా ఉద్ఘాటించారు.
"బస్తర్లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిశాయి. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నా. మీరు కూడా మాలో భాగమే. ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం లేదు. ఆయుధాలు అడ్డం పెట్టుకొని స్థానిక గిరిజనుల అభివృద్ధిని ఆపలేరు" అని అమిత్ షా పేర్కొన్నారు. లొంగిపోయి అభివృద్ధిలో భాగమైన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందన్నారు. గతేడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా.. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 521 మంది లొంగిపోయినట్లు చెప్పారు.

**50 ఏళ్లుగా అభివృద్ధికి దూరం..**

50 ఏళ్లుగా బస్తర్ అభివృద్ధికి దూరమైందన్న అమిత్ షా.. వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే నిశ్చయంతో ప్రధాని మోదీ ఉన్నారని చెప్పారు. అయితే, స్థానికులు వైద్య, విద్య సదుపాయాలతోపాటు ఆధార్, రేషన్ కార్డులు, ఆరోగ్య బీమా పొందినప్పుడే ఇది సాధ్యమవుతుందన్న ఆయన.. నక్సల్స్ సమస్య తొలగిపోతేనే బస్తర్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక మావోయిస్టురహిత గ్రామాల్లో రూ.కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఛత్తీస్ గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ హామీ ఇచ్చారు.

# ట్రంప్ చర్యలతో యూఎస్‌లో ఉద్యోగాలుండవ్: జేపీ మోర్గాన్

- అమెరికా జీడీపీపై పెంచిన ట్రంప్ సుంకాల ప్రలాభం
- -0.3 శాతం వరకు ప్రభావం ఉంటుందని అంచనా
- ఈ ఏడాదిలోనే ఆర్థిక మాంద్యం రావొచ్చని హెచ్చరికలు
- ప్రముఖ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జేపీ మోర్గాన్ వెల్లడి



వాషింగ్టన్ : ట్రంప్ చర్యలతో ఈ ఏడాదిలోనే అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ప్రముఖ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జేపీ మోర్గాన్ (JP morgan) అంచనా వేసింది. ఇంతకుముందు 40 శాతం ఉన్న ఈ అవకాశం ఇప్పుడు 60శాతానికి పెరిగినట్లు పేర్కొంది. అంతేకాకుండా దేశ స్థూల దేశీయోత్పత్తి (GDP)పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ప్రపంచ దేశాలపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలే దీనికి ప్రధాన కారణమని జేపీ మోర్గాన్ సీఈవో మైఖేల్ ఫెరోలి పేర్కొన్నారు. మాంద్యం వల్ల అమెరికాలో నిరుద్యోగ రేటు 5.3 శాతానికి పెరుగుతుందని.. దీనివల్ల అగ్రరాజ్యంలో ఉద్యోగాలుండవని పేర్కొన్నారు.
**అమెరికా మార్కెట్లు విలవిల :** ప్రపంచదేశాల నుంచి యూఎస్‌కు వచ్చే దిగుమతులు 20శాతం కంటే ఎక్కువగా తగ్గే అవకాశం ఉందని యూఎస్ ఆర్థికవేత్త జోనాథన్ పింగిల్ పేర్కొన్నారు. రాబోయే త్రైమాసికాలలో జీడీపీలో దిగుమతులు 1986కు ముందు స్థాయిలకు తిరిగి వెళ్లే అవకాశం ఉందన్నారు. అమెరికా నూతన సుంకాల విధానంపై ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ సైతం ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్ యంత్రాంగం అమలుచేస్తున్న సుంకాలు దేశానికి గతంలో ఊహించిన దానికంటే చాలా ఎక్కువ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తాయ న్నారు. బార్క్లేస్, బోఫా గ్లోబల్ రీసెర్చ్, డ్యూష్ బ్యాంక్, యూబీఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ వంటి ఇతర పరిశోధనా సంస్థలు సైతం అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు అమెరికా ఆర్థిక వ్యవస్థను పతనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా అన్ని ప్రపంచదేశాలపై సుంకాలతో విరుచుకుపడ్డారు. తమతో వాణిజ్య లావాదేవీలు ఉన్న దేశాలన్నింటిపైనా ఆయన టారిఫ్‌లు వేశారు. భారత్-27శాతం, వియత్నాం- 46 శాతం, ఇజ్రాయెల్- 17 శాతం సుంకాలు విధించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.. అయితే కనీసం 10% సుంకం చెల్లించాలని ఆయన స్పష్టంచేశారు. మొత్తం 27శాతం టారిఫ్లో 10శాతం సుంకం ఏప్రిల్5 నుంచి అమల్లోకి రానుండగా.. మిగతా 17 శాతం ఏప్రిల్ 10 నుంచి విధించనున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ ప్రకటన (Trump Tariffs)తో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. అమెరికా సహా అన్ని ప్రధాన మార్కెట్లు పతనమవుతున్నాయి.


## సుంకాల అమలు వేళ.. ట్రంప్‌ను కలవనున్న నెతన్యాహు



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సోమవారం అమెరికా వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన పన్నులు నేటి నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. సోమవారం ట్రంప్‌తో భేటీలో భాగంగా నెతన్యాహు తమ దేశంపై విధించిన 17శాతం టారిఫ్‌లపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ఇరుదేశాల దౌత్యసంబంధాలు, ఇరాన్ అణుసంక్షోభం, హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధం వంటి విషయాలపైనా చర్చించుకోనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే సుంకాల విషయంలో ట్రంప్‌తో నేరుగా చర్చించనున్న మొదటి నేతగా నెతన్యాహు నిలవనున్నారు. కాగా నెతన్యాహు వాషింగ్టన్ పర్యటనపై అక్కడి అధికారిక కార్యాలయం ఎటువంటి ప్రకటన చేయలేదు. హంగేరీ పర్యటనలో ఉన్న ఇజ్రాయెల్ ప్రధానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేసి వాషింగ్టన్‌కు రావాలని ఆహ్వానించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంపై అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో మాట్లాడుతూ.. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతును తెలియజేయడానికి ట్రంప్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడారని తెలిపారు. బందీల విడుదల, సుంకాల అమలు మొదలైన విషయాలపైన వారు చర్చలు జరిపారని అన్నారు. టారిఫ్‌లు అమల్లోకి రాకముందే ఆయా దేశాలపై ప్రతిపాదిత సుంకాలను తగ్గించడానికి వీలయ్యే వాణిజ్య ఒప్పందాలపై మాట్లాడడానికి ట్రంప్ భారత్, ఇజ్రాయెల్, వియత్నాం మొదలైన దేశాల ప్రతినిధులకు ఫోన్‌కాల్ చేశారన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా అన్ని ప్రపంచదేశాలపై విధించిన సుంకాలు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. భారత్‌పై- 27శాతం, వియత్నాం- 46 శాతం, ఇజ్రాయెల్- 17 శాతం సుంకాలు విధించినట్లు ట్రంప్ ప్రకటించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.. అయితే కనీసం 10% సుంకం చెల్లించాలని ఆయన స్పష్టంచేశారు.

# మళ్లీ భూకంపం... ఇండియా సహా పలు దేశాల్లో ప్రకంపనలు

- పలు ప్రాంతాల్లో భూమి కొన్ని సెకండ్లపాటు కంపించినట్లు నివేదికలు
- భవిష్యత్తులో భారీ భూకంపం వచ్చే ప్రమాదం
- హెచ్చరించిన నిపుణులు



న్యూఢిల్లీ : భారత పొరుగు దేశం నేపాల్‌లో శుక్రవారం సాయంత్రం స్వల్ప తీవ్రత గల భూకంపం నమోదైంది. రిక్టర్ స్కేల్‌లో 5.0 తీవ్రతతో ఈ భూకంపం గరా?కోట్‌కు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో, 20 కిలోమీటర్ల లోతులో ఏర్పడింది. ఈ ప్రభావం కారణంగా ఉత్తర భారతదేశం లో కూడా పలు ప్రాంతాల్లో భూమి కొన్ని సెకండ్లపాటు కంపించినట్లు నివేదికలు వచ్చాయి.నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రకారం.. ఈ భూకంపం శుక్రవారం సాయంత్రం 7.52 గంటలకు నమోదైంది. ఆ సమయంలో ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్ ప్రాంతాల్లోని పలు చోట్ల భూమి కంపించడం గమనించబడింది.

**భూకంపానికి కారణాలివే..**

నేపాల్ హిమాలయ ప్రాంతంలో భారత టెక్టోనిక్ ప్లేట్, యూరేషియన్ ప్లేట్ మధ్య రాపిడి వల్ల ఈ భూకంపం ఏర్పడింది. భారత ప్లేట్ ప్రతి సంవత్సరం సుమారు 4-5 సెంటీమీటర్ల వేగంతో ఉత్తర దిశగా కదులుతూ యూరేషియన్ ప్లేట్ కిందకి జారిపోతోంది. ఈ ప్రక్రియ వల్ల ఈ ప్రాంతంలో తరచుగా భూకంపాలు సంభవిస్తాయి. ఈ సారి భూకంపం తక్కువ తీవ్రత కలిగినప్పటికీ, దాని ప్రభావం ఉత్తర భారతదేశంలో విస్తృతంగా కనిపించింది.

**ఉత్తర భారతదేశం భూగర్భంలో ఏం జరుగుతోంది?**

ఉత్తర భారతదేశం.. ముఖ్యంగా హిమాలయ పర్వత శ్రేణులు, భూకంపాలకు అత్యంత అనుకూలమైన ప్రాంతంగా ఉన్నాయి. ఈ ప్రాంతం సిస్మిక్ జోన్5, జోన్ 6లోకి వస్తుంది. ఇక్కడ భూకంప తీవ్రత MSK IX లేదా దానికన్నా ఎక్కువగా ఉండవచ్చు. భారత ప్లేట్ ఒత్తిడి వల్ల భూమి లోపల శక్తి పేరుకుపోతుంది. ఈ శక్తి తరచూ బయటకు రావాలని ప్రయత్నిస్తోందని, ఈ కారణంగా ఈ ప్రాంతంలో సిస్మిక్ కార్యకలాపాలు జరుగుతాయని నిపుణులు తెలిపారు.

**వరుస భూకంపాలు ఎందుకు సంభవిస్తున్నాయి?**

నేపాల్, ఉత్తర భారతదేశంలో వరుసగా భూకంపాలు సంభవించడం టెక్టోనిక్ ప్లేట్ల కదలికల వల్ల జరుగుతోంది. 2015లో నేపాల్లో సంభవించిన 7.8 తీవ్రత గల భూకంపం ఈ ప్రాంతంలో భూమి లోపల కదలికలు తీవ్రంగా ఉన్నాయని నిర్ధారించింది. చిన్న తీవ్రత గల భూకంపాలు క్రమంగా ఒత్తిడి విడుదల చేస్తాయి, కానీ పెద్ద భూకంపాలు ఒకేసారి భారీ శక్తిని విడుదల చేసి భారీ నష్టాన్ని కలిగిస్తాయి.
నిపుణులు హెచ్చరికల ప్రకారం.. హిమాలయ ప్రాంతంలో భారీ భూకంపం (8.0 లేదా అంతకంటే ఎక్కువ తీవ్రత) వచ్చే అవకాశం ఎప్పుడూ ఉంది. గత 50 ఏళ్లలో ఈ ప్రాంతంలో నాలుగు పెద్ద భూకంపాలు సంభవించాయి. 1897 షిల్లాంగ్ భూకంపం, 1905 కాంగ్రా భూకంపం, 1934 బీహార్-నేపాల్ భూకంపం, 1950 అస్సాం-టిబెట్ భూకంపం. సిస్మాలజిస్టులు శక్తి పేరుకుపోతున్నదని హెచ్చరిస్తూ.. ఆ శక్తి ఎప్పుడు, ఎక్కడ బయటకు వస్తుందో అంచనా వేయడం సాధ్యం కాదని తెలిపారు.


**ఇతర ప్రాంత్యాల్లో కూడా భూకంపాలు**

ఇటీవల జపాన్లో కూడా భూకంపాలు సంభవించాయి. గత 24 గంటల్లో జపాన్‌లో నాలుగు సార్లు భూమి కంపించింది. హొక్కాయిడో ఒట్రాడాలో 4.7 తీవ్రతతో భూకంపం చోటు చేసుకుంది.అలాగే రెండురోజులక్రితం కాగోషిమా నిషినూమోటో కేంద్రంగా 6.2 తీవ్రత గల భూకంపం సంభవించింది.

**పపువా న్యూ గినియాలో భారీ భూకంపం:**

మరోవైపు, పపువా న్యూ గినియాలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌లో 6.9 తీవ్రతతో ఈ భూకంపం పశ్చిమ న్యూబ్రిటన్ ప్రావిన్స్‌లోని కింబే పట్టణానికి 194 కిమీ దూరంలో, 10కిమీ లోతులో సంభవించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. దీనివల్ల సునామీ హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. అంతకుముందు మార్చి 28న మయన్మార్, థాయ్‌లాండ్‌లలో 7.7 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. ఈ ఘటనలో మయన్మార్ లోనే మూడువేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో గాయపడగా, పలు మంది గల్లంతయ్యారు. ఆ దేశంలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

## డాలరుకు 10 లక్షల రియాల్స్.. ఇరాన్ కరెన్సీ కుదేలు!



ఇరాన్: ఇరాన్ కరెన్సీ మళ్లీ పతనమైంది. చరిత్రలో అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఒక అమెరికన్ డాలరుతో పోలిస్తే 10 లక్షల ఇరానియన్ రియాల్స్‌కు పతనమైంది. రానున్న రోజుల్లో ఇది ఏ మేరకు తగ్గుతుందనే విషయంపై అనిశ్చితి నెలకొంది. దీంతో దేశంలో కరెన్సీ మారకానికి కేంద్రంగా ఉండే టెహ్రాన్‌లోని ఫెర్దౌసీ వీధిలో అనేక మంది వ్యాపారులు తమ నగదు బదిలీ వ్యాపారాన్ని నిలిపివేశారు. పర్షియన్ కొత్త సంవత్సరం నౌరూజ్ ఇటీవలే మొదలు కాగా.. సెలవుల నేపథ్యంలో అక్కడి కరెన్సీ మార్కెట్లు మూతపడ్డాయి. కేవలం వీధుల్లో మాత్రమే అనధికారిక ట్రేడింగ్ కొనసాగింది. దాంతో మార్కెట్‌పై మరింత ఒత్తిడి పెరిగింది. సెలవుల అనంతరం శనివారం పని రోజులు ప్రారంభం కాగా.. రియాల్ విలువ ఒక్కసారిగా డాలరుకు 10,43,000 పడిపోయింది. అణ్వాస్త్ర కార్యక్రమాల కారణంగా అంతర్జాతీయ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కొన్నేళ్లుగా పతనావస్థలో ఉంది. 2015లో అగ్రరాజ్యంతో ఇరాన్ అణు ఒప్పందం చేసుకునే నాటికి ఒక డాలర్‌కు 32వేల రియాల్స్ ఉండేవి. కొంతకాలంగా భారీగా పతనమవుతూ వస్తోన్న దీని విలువ.. ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మరింత పతనం దిశగా కొనసాగుతోంది. తాజాగా 10.43లక్షల రియాల్స్‌కు పడిపోయి చరిత్రలో అత్యంత కనిష్ఠం వద్ద ట్రేడ్ అవుతోంది.



# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

- చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలకు పెద్దపీట
- పేద ప్రజల పక్షాన నిలిచే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- అటవీ,పర్యావరణం,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ లో రేషన్ దుకాణాలను లబ్ధిదారులకు సన్న బియ్యం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే వినియో గించుకుంటూ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజుల లో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేం దుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు.

## లొంగిపోయిన 86 మంది

# మావోయిస్టు దళ సభ్యులు

- పోలీస్ హెడ్ క్వార్టర్స్లో ఆపరేషన్ చేయూత
- ఐజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు
- అందులో బీజాపూర్ జిల్లా, సుఖ్మ జిల్లా సభ్యులు
- అందరికీ రూ.25 వేల చొప్పున చెక్కులు అందజేత

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట మావోయిస్టు పార్టీకి చెందిన 86 మంది సభ్యులు లొంగిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను తెలంగాణ మల్టీ జోన్–1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయుత కార్యక్రమానికి ఆకర్షితులైన ఎంతోమంది మావోయిస్టులు స్వచ్ఛందంగా వచ్చి లొంగిపోతున్నారని తెలిపారు. హింసాత్మకమైన నక్సలిజాన్ని విడిచిపెట్టి స్వేచ్ఛయుత జీవితాన్ని గడిపేందుకు చత్తీస్గఢ్ క్యాడర్కు చెందిన 86 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయినట్లు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. లొంగిపోయిన వారిలో 85 మంది బీజాపూర్ జిల్లాకు చెందిన వారు కాగా, ఒకరు సుకుమా జిల్లాకు చెందినవారు ఉన్నట్లు చెప్పారు. కాగా భద్రాద్రి జిల్లా పోలీస్ అధికారుల ఎదుట లొంగిపోయిన వారిలో ఒక ఏరియా కమిటీ మెంబర్, ముగ్గురు పార్టీ సభ్యులు, 27 మంది మిలీషియా సభ్యులు, 8 మంది కమిటీ సభ్యులు, 20 మంది డీఏకేఎంఎస్– కేఎంఎస్ సభ్యులు, 13 మంది చైతన్య నాట్య మండలి సభ్యులు, 9 మంది గ్రామ రక్షక దళం సభ్యులు ఉండగా.. ములుగు జిల్లా పోలీసుల ఎదుట ముగ్గురు ఏరియా కమిటీ సభ్యులు, ఒక పార్టీ సభ్యుడు, ఒక మిలీషియా కమాండర్ ఉన్నట్లు ఐజీ తెలిపారు. వీరంతా మావోయిస్టు పార్టీ కాలం చెల్లిన సిద్ధాంతాలపై అసంతృప్తి కలగడంతో రాష్ట్ర ప్రభుత్వం పునరావాస పథకం కింద అందిస్తున్న ప్రతిఫలాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా లొంగిపోతున్నారని ఐజీ చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు.

ఏడాదిలో జిల్లాలో వివిధ స్థాయిల్లో పనిచేసిన 224 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు జనజీవన స్రవంతిలో కలిసినట్లు ఐజీ స్పష్టం చేశారు. ఇప్పటికే వీరందరికీ ప్రభుత్వ ప్రయోజనాలను అందించినట్లు చెప్పారు. లొంగిపోవాలనుకునే మావోయిస్టులు నేరుగా లేదా బంధువులు, స్నేహితుల ద్వారా ముందుకు రావచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు, ములుగు ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ, ప్రొబేషనరీ ఐపీఎస్



కొత్త రుత్విక్ సాయి, సీఆర్పీఎఫ్ 141వ బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ కమల్ వీర్, ప్రీత్, 81వ బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ హిమాన్షు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఉత్తరాఖండ్‌కు మంత్రి సీతక్క

### 7,8 తేదీల్లో డెహ్రాడూన్‌లో చింతన్ శిబిర్ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః నేటి మధ్యాహ్నం ఉత్తరాఖండ్ వెళ్లనున్న పంచాయతీరాజ్ గ్రామీణ అభివృఎద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7,8 తేదీల్లో డెహ్రాడూన్ లో చింతన్ శివిర్ కార్యక్రమం ఈ చింతన్ శివిర్ లో పాల్గొనున్న అన్ని రాష్ట్రాల సంక్షేమ శాఖల మంత్రులు. తెలంగాణ రాష్ట్రంలో వయోవృఎద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం, అభివృఎద్ధి కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృఎషి, అమలవుతున్న పథకాలు తదితర అంశాలపై ప్రసంగించనున్న మంత్రి సీతక్క. సామాజిక న్యాయ సాధనలో, ఆయా వర్గాల సాధికారతలో కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోరనున్న మంత్రి సీతక్క. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సమన్వయంతో పని చేయడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్న విషయాన్ని వివరించనున్న మంత్రి సీతక్క.

## సెలెక్షన్ కమిటీ సమావేశానికి కేసీఆర్ గైర్హాజరు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమాచార సెలక్షన్ కమిటీ సమావేశం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డుమ్మాకొట్టారు. ప్రతిపాదిత పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్లు అత్యంత కీలకమైన కమిషన్లు. హెచ్ఆర్సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృఎష్టి సారించింది. ఆ మూడు కమిషన్ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా ఈరోజు (శనివారం) సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్గా ఉండటంతో పాటు పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీలో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ సమావేశాలు ముగిశాయి. హెచ్ఆర్సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు విస్తృఎతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.




# విద్యార్థులు, తల్లిదండ్రుల ధర్నా

### తెలుగును రెండో భాషగా తప్పనిసరి చేయడంపై నిరసప

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో తెలుగును రెండో భాషగా తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఆదేశాలను పలువురు నిరసిస్తున్నారు. అందులో భాగంగా శాంతియుత సంఘీభావ ప్రదర్శనగా పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు, సాధారణ ప్రజానీకం ఈరోజు ధర్నా నిర్వహించడానికి సమావేశమయ్యారు. తెలంగాణ విద్యా శాఖ ఇటీవలి ఆదేశం పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులలో విస్తృఎత ఆందోళనను రేకెత్తిం చింది. ఇది వారి విద్యా స్వేచ్ఛను పరిమితం చేస్తుందని, వారి భాషా ప్రాధాన్యతలను విస్మరిస్తుందని వారు అంటున్నారు. చాలా మంది తల్లిదండ్రులు, ముఖ్యంగా తెలుగు మాట్లాడని వర్గాలకు చెందిన పిల్లలు, తరచుగా వేరే ప్రాంతాలకు వెళ్లే కుటుంబాల తల్లిదండ్రులు ఈ విధానం ఇప్పటికే వైవిధ్యమైన విద్యా వాతావరణంలో సృఎష్టించే సవాళ్లను ఉటంకిస్తూ తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

ఈ కొత్త ఆదేశం విద్యార్థులలో అనవసరమైన విభజనను సృఎష్టిస్తోంది. ఇది గందరగోళం, ఆందోళనకు దారి తీస్తుంది. చేకూర్పును పెంపొందించే బదులు, ఈ విధానం భాష ద్వారా మనల్ని వేరు చేస్తోంది అని ఒక విద్యార్థి ప్రతినిధి అన్నారు. తెలుగు ద్వారా ప్రాంతీయ గుర్తింపు, సంస్కృఎతిని కాపాడుకోవడం ప్రాముఖ్యతను నిరసనకారులు గుర్తిం చారు. అయితే, తల్లిదండ్రులు, విద్యార్థులు తమ విద్యా ఎంపికలలో, ముఖ్యంగా భాషా ఎంపికలకు సంబం ధించి, తమ సొంత అభిప్రాయం కలిగి ఉండటం కూడా అంతే ముఖ్యమైనదని వారు విశ్వసిస్తున్నారు. తెలుగును రెండో భాషగా తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాన్ని పునఃపరిశీలించడం. విద్యార్థులు తమ అవసరాలు, ఆసక్తులు, నేపథ్యాలకు బాగా సరిపోయే రెండో భాషను ఎంచుకో డానికి అనుమతించడం. తెలుగును దశలవారీగా తప్పనిసరి 3వ భాషగా చేయడం. తదితర డిమాండ్లు వినిపించారు.

## మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ

- వక్ఫ్ బోర్డు బిల్లుపై పార్లమెంటులో చర్చ
- రాహుల్ గాంధీ వెన్నుచూపారన్న కవిత



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః వక్ఫ్ బోర్డు బిల్లుపై పార్లమెంటులో రాహుల్ గాంధీ వెన్నుచూపారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థతో ఆమె మాట్లాడారు. మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ చూయిస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసి కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. ప్రియాంక గాంధీ అతి ముఖ్యమైన ఈ బిల్లు సమయంలో పార్లమెంటుకు హాజరు కాకపోవడం అత్యంత దారుణమని విమర్శించారు.

భారతదేశంలోని కోట్లది మంది ప్రజలకు సంబంధించిన అంశంలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం ఏమిటి? అని ప్రశ్నించారు. కేవలం ఎన్నికల సమయంలోనే వీళ్లకు మైనారిటీలు గుర్తొస్తారా? అని నిలదీశారు. దేశంలోని మైనారిటీలను కాపాడుతామని ప్రగల్భాలు పలికే రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లుపై చర్చలో ఎందుకు మాట్లాడలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ, మైనారిటీల హక్కులను కాలరాసే వాక్ఫ్ చట్ట సవరణ బిల్లు పై ఎందుకు మాట్లాడలేదని అడిగారు. కాగా.. మోడీ సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వక్ఫ్ (సవరణ) బిల్లు2025ను లోక్సభ, రాజ్యసభలు ఆమోదించాయి. లోక్సభలో బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 ఓట్లు వేశారు. అంతకుముందు మంగళవారం.. మధ్యాహ్నం 12 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల దాకా వాడీవేడీగా చర్చ కొనసాగింది. ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీయడానికి మోడీ ప్రభుత్వం కుట్ర పన్నిందని విపక్షాలు మండిపడ్డాయి. ఈ సమావేశాలకు సోనియా గాంధీ దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరైనప్పటికీ ఈ బిల్లుపై ఏం మాట్లాడలేదు.

## ఓబీసీ ఆజాది దీక్షకు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మద్దతు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుండడం తీవ్ర విచారకరమని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, తెలంగాణ బీసీ బిల్ లను పార్లమెంట్ లో ఆమోదించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్,ఓబీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపకులు జక్కని సంజయ్ తదితరులు ఆమరణ దీక్ష చేపట్టారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో ఈనెల ఒకటవ తేదీ నుంచి కొనసాగుతున్న ఈ దీక్షా శిబిరాన్ని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ శనివారం మధ్యాహ్నం సందర్శించి తమ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలతో పాటుగా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని వారు స్పష్టం చేశారు.అయితే, దీనికి ముందు దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాల్సి ఉంటుందన్నారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80ఏండ్లు సమీపిస్తున్నా కూడా ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం శోచనీయమన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో 42%రిజర్వేషన్స్, విద్య, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్రంలో అసెంబ్లీ తీర్మానం చేశామని ఆ బిల్ లను పార్లమెంట్ లో ఆమోదించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని కేంద్రంపై పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు.

దేశంలో సగ భాగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాలలో అభివృఎద్ధికి దూరంగా ఉన్నారని బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో 1931 వరకు బీసీల లెక్కలు జరిగాయని కానీ స్వతంత్ర దేశంలో బీసీల లెక్కలు లేవని, లెక్కలు లేకపోవడం వలన హక్కులు లేవని, ఈ దేశం గణతంత్ర దేశంగా పరిడావిళ్ళలంటే కులాల లెక్కలు చేసి, హక్కులు పంచాలని కోరారు, ఈ పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతును తెలువుతుందని ప్రకటించారు. ఈ దీక్షలో రజక రిజర్వేషన్స్ పోరాట సమితి అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, అంబేద్కర్ అజాదీ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి, ఓబీసీ ఆజాదీ ఫెడరేషన్ నాయకులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రాం బాటలో

# యువత పయనించాలి

### బీఆర్ఎస్ రాష్ట్ర నేత దూసరి శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మాజీ ఉప ప్రధాని, దివంగత నేత బాబూ జగ్జీవన్ రాం బాటలో యువత పయనించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం గోల్నాక డివిజన్లోని గోల్నాక చౌరస్తాలో ఏర్పాటుచేసిన జగ్జీవన్రాం విగ్రహానికి పూలమాలలువేసి 117వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, అంబర్పేట్ కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్, సిపిఎం మహేందర్, ఆర్ఎస్. మహేష్, రెడ్డపాక రాము, భూపతి లక్ష్మణ్, రఫిక్, ఆర్కే బాబు, గోపాల్, మల్లేష్ గౌడ్, మహేష్, అరవింద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దూసరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రాం రాజకీయ జీవతంలో తనదైన శైలితో అన్నివర్గాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కోసం పోరాటం చేశారని కొనియాడారు. యువత రాజకీయాల్లోకి రావాలని, ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

## బాబూ జగ్జీవన్ రాం సేవలు మరువలేనివి

### టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః దివంగత నేత, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్ పేర్కొన్నారు. శనివారం బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బషీర్బాగ్లోని జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు తెలుగు దేశం పార్టీ నాయకులు బాను ప్రకాశ్, యస్.కృఎష్ణ కే వై సి సత్యనారాయణ. భవానీ శ్రీనివాస్ నర్సింగ్ గౌడ్ అశోక్ గౌడ్ శ్యామ్ రావు శ్రీహరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడారు.

భారత మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రాం జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలు పెరుగని పోరాటం చేశారన్నారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోని ముందుకెళ్లా లని ఆయన పేర్కొన్నారు. అలాగే అంబర్పేట నిజయోజకవర్గంలోని అంబర్పేట, గొల్నాకలో జగ్జీవన్ రాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

# భూ భారతి చట్టంతో.. రైతులకు మేలు.. ఉద్యోగులకు భరోసా



- గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం
- రైతులకు మెరుగైన సేవలు, ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు
- 10,954 మంది జీపీవోల నియామకంతో రైతులకు మెరుగైన రెవెన్యూ సేవలు
- అప్షన్లతో వస్తున్న జీపీవోలు సర్వీసు పరమైన అభద్రతకు గురికావద్దు
- గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పంను నెరవేర్చే బాధ్యత జీపీవోలదే
- దేశ చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సృష్టించాము
- భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ
- సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఉమ్మడి మెదక్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి

సిద్దిపేట జిల్లా, ఏప్రిల్ 5 : తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అమలులోకి రాబోతున్న భూ భారతి చట్టంతో రైతులకు మేలు, రెవెన్యూ ఉద్యోగులకు భరోసా ఉంటుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. ఈ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని దీమా వ్యక్తం చేశారు. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం అవుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభ శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో తహసీల్దార్ సరిత అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ... రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగ భద్రతకు సమీప భవిష్యత్తులోనే ఓ భరోస దొరుకుతుందన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వ పెద్దలు ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి వస్తున్న జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జీపీవో పోస్ట్ కొత్తగా క్రియేట్ చెసిందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగానే పదోన్నతులు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణమైతుందన్నారు. ఆప్షన్ల ద్వారా నియామకం అవుతున్న జీపీవోలందరికీ కామన్ సర్వీస్ ఉంటుందన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వచ్చిట్లుగానే ప్రతి జీపీవోకు పదోన్నతులు వస్తాయన్నారు. ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారులను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. అయితే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేదుకు రెవెన్యూ ఉద్యోగులు పునరంకితం కావాలన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్షకు ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను క్రమంగా సాధించుకుంటున్నామన్నారు. అయితే అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ, అభివృఎద్ధి పథకాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు.

భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే... మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని చైర్మన్ వి. లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజాభవన్ లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ సీఎం కు వివరించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తో పాటు రాష్ట్ర స్థాయిలో మా అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అనివార్యతను వివరించడం జరిగిందన్నారు. జేఏసీ వినతిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. 61 సంవత్సరాలు పై బడిన వీఆర్ఏలను సర్దుబాటు చేసి ఆ కుటుంబాలకు న్యాయం చేసేలా, అలాగే కారుణ్య నియామకాలను చేపట్టేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఇతర ఉన్నతాధికారులందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాల గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి దీమా వ్యక్తం చేశారు. అనతి కాలంలో అత్యధిక విజయాలు.. డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృఎష్ణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనతి కాలంలోనే అత్యధిక విజయాలు సాధించామని డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృఎష్ణ అన్నారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామానికో అధికారి చొప్పున 10,954 జీపీవో పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలని ఆయన అభివర్ణించారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు. నాడు చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థ నేడు పునర్నిర్మాణం అవుతుంది – టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి గతంలో చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థ ప్రస్తుతం మళ్ళీ పునర్నిర్మాణం అవుతుందన్నారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. వీఆర్వో, వీఆర్ఏల ఉద్యోగ జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. కానీ ప్రస్తుతం మన గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ మళ్లీ పురుడు పోసుకుంటుంది అన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృఎష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీజీఏ సెక్రటరీ జనరల్ సెక్రటరీ పూల్ సింగ్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శనం గౌడ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రాధ, సీసీఎల్ఏ అధ్యక్ష, కార్యదర్శులు కృఎష్ణ చైతన్య, రాంబాబు, కోశాధికారి మల్లేశం, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు, డిప్యూటీ కలెక్టర్లు గీత, సుధా, నిర్మల, తహసీల్దార్లు సరిత, హసీనాభేగం, విష్ణుసాగర్, ఉమ్మడి జిల్లా పరిధిలోని డిప్యూటీ తహసీల్దార్ అశోక్, భవాని, మహేష్, మర్రి ప్రదీప్ తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులు అనిల్ కుమార్, స్వామి, వినయ్ తో పాటు అధిక సంఖ్యలో ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

# భవిష్యత్తు ప్రపంచం కోసం

# బిమ్ స్టెక్ సమ్మిట్ 2025




## యువత అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు 2028 వరకు అమలులో ఉండేలా మాస్టర్ ప్లాన్‌లో 264 ప్రాజెక్టులు

**థాయ్లాండ్ప ర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ బిమ్స్టెక్ నేతలతో సమావేశం అయ్యారు. బిమ్స్టెక్ సదస్సు కోసం గురువారం ఆయన థాయ్లాండ్ రాజధాని బ్యాంకాక్ . . మెస్టెక్ దేశాలు బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, భూటన్, మయన్మార్ దేశాల అధినేతలతో భేటీ అయ్యారు. విభిన్న రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి తాము నిబద్ధతో పని చేస్తామని థాయ్ ప్రజల జీవితాల్లో రామాయణ ఇతిహాస గాథలు భాగమన్నారు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తమ ప్రయత్నాలతో ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు రావాలని ఆకాంక్షించారు. కాగా థాయ్లాండ్, మయన్మార్లో ఇటీవల భూకంపాల దాటికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ సదస్సుల్లో వాటి గురించి కూడా చర్చించనున్నారు. ఇప్పటికే భారత్ ఆయా దేశాలకు ప్రత్యేక విమానం ద్వారా సహాయ సామగ్రి అందజేసిన విషయం విదితమే...**

బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ–సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ (బిమ్ స్టెక్) సభ్య దేశాలైన భారత్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, మయన్మార్, భూటాన్ నాయకులు ఏప్రిల్ నాలుగున జరిగిన ఆరవ బిమ్ స్టెక్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో సభ్య దేశాలకు మద్దతుగా తీసుకున్న నింయాలు, యువత అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికల గురించి కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నారు. అలాగే ప్రపంచంలో శక్తివంతంగా ఎదగడానికి పరస్పర సహకారాన్ని ఈ దేశాలు ఎలా అందించుకోవాలో ఈ సమావేశంలో ప్రణాళికాబద్ధం చేసారు.

**సభ్య దేశాలకు మద్దతుగా తీసుకున్న నిర్ణయాలు:**

1)బిమ్ స్టెక్ చార్టర్ ఆమోదం: ఈ సమావేశంలో బిమ్ స్టెక్ చార్టర్ను అధికారికంగా ఆమోదించారు, దీని ద్వారా ఈ సమాఖ్యను చట్టబద్ధ సంస్థగా గుర్తించారు. ఈ చార్టర్లో ప్రధానంగా బే ఆఫ్ బెంగాల్ ప్రాంతంలో ఆర్థిక వృద్ధి మరియు సామాజిక పురోగతిని వేగవంతం చేయడం, బహుముఖ అనుసంధానాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాలు ఉన్నాయి. 2)సహకార రంగాల పునర్వ్యవస్థీకరణ: 14 సహ కార రంగాలను 7 ప్రధాన రంగాలుగా పునర్వ్యవస్థీకరించడానికి నిర్ణయం తీసుకున్నారు. ప్రతి సభ్య దేశం ఒక రంగానికి నాయకత్వం వహిస్తుంది. ఉదాహరణకు, భారత్ భద్రత మరియు శక్తి రంగాలకు నాయకత్వం వహిస్తుండగా, బంగ్లాదేశ్ వాణిజ్యం మరియు అభివృద్ధికి, శ్రీలంక విజ్ఞానం మరియు ఆవిష్కరణకు నాయకత్వం వహించనుంది.అలాగే , వాణిజ్యం, పెట్టుబడులు మరియు అభివృద్ధికి బంగ్లాదేశ్,పర్యావరణం మరియు వాతావరణ మార్పులకు భూటాన్, ఇలా ఒక్కో దేశం ఒక్కో ప్రధాన రంగంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ విధంగా, ప్రతిదేశం తమ ప్రత్యేకతను ఉపయోగించి ఇతర దేశాలకు మద్దతు ఇవ్వగలగడం ద్వారా ఒక సమతుల్య సహకారం ఏర్పడుతుంది.

3) రవాణా అనుసంధాన వ్యూహం : 2028 వరకు అమలులో ఉండే ఈ మాస్టర్ ప్లాన్లో 264 ప్రాజెక్టులు ఉన్నాయి, మొత్తం 126 బిలియన్ డాలర్ల పెట్టుబడితో, ఇందులో 55 బిలియన్ డాలర్ల విలువైన ప్రాజెక్టులు ఇప్పటికే అమలులో ఉన్నాయి. ఇది రవాణా, మౌలిక సదుపాయాలు, మరియు వ్యాపారాన్ని వేగవంతం చేస్తూ, ఈ ప్రాంతాన్ని ప్రపంచ మార్కెట్లకు మరింత సమీపంగా తీసుకెళ్తుంది.

4) నేర సంబంధిత విషయాలలో పరస్పర చట్ట సహాయం: సభ్య దేశాల మధ్య నేర సంబంధ విషయాల్లో పరస్పర సహకారాన్ని మెరుగుపరచడానికి ఒక ఒప్పందం కుదిరింది. దీనివల్ల దోపిడీ, మానవ అక్రమ రవాణా, మరియు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి అంతరాష్ట్ర నేరాల విచారణ మరియు న్యాయవిచారణలో సహకారం మరింత బలపడుతుంది. ఇది ఈ ప్రాంత భద్రతకు కీలకంగా మారుతుంది.

**యువత కోసం రూపొందించిన ప్రణాళికలు :** ఈ సమావేశంలో యువత భవిష్యత్తుపై కూడా విస్తృతంగా చర్చ జరిగింది. గుజరాత్లో జరిగిన బిమ్ స్టెక్ యువజన సమావేశం 2025 ఈ విషయంలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. ఈ సమావేశంలో సభ్య దేశాల యువతకు ఉన్న అవకాశాలు, సవాళ్ళు, వారి పాత్రను గురించి చర్చించారు. భారత ప్రభుత్వం యువత అభివృద్ధికి తమ నిబద్ధతను వ్యక్తం చేస్తూ, యువతతోపాటు దేశాల మధ్య సాంస్కృతిక మరియు విద్యా మార్పిడి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ప్రతిపాదించింది. భారత్ ఈ సమావేశంలో బిమ్ స్టెక్ స్టార్టప్ నెట్వర్కు ఏర్పరచాలని ప్రతిపాదించింది. ఇది సభ్య దేశాల యువతకు వ్యాపార, ఆవిష్కరణలో భాగస్వామ్య అవకాశాలను కల్పిస్తుంది. స్టార్టప్ల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, మరియు పెట్టుబడులు భాగస్వామ్యం చేయడం సాధ్యమవుతుంది. ఈ విధంగా యువత తన ఆలోచనలను వాణిజ్యంగా మలచుకోగలదు.

**బాంకాక్ విజన్ 2030:**

2025 ఏప్రిల్లో థాయిలాండ్లో జరిగిన బిమ్ స్టెక్ శిఖరాగ్ర సదస్సులో "బాంకాక్ విజన్ 2030" ప్రకటించబడింది. దీనిలో సభ్య దేశాల మధ్య అనుసంధానం, సుస్థిర అభివృద్ధి, మరియు సాంకేతిక సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ విజన్ ద్వారా బే ఆఫ్ బెంగాల్ ప్రాంతాన్ని ఆర్థిక మరియు సాంకేతిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**బిమ్ స్టెక్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు:**

2024 ఆగస్టులో బిమ్ స్టెక్ బిజినెస్ సమ్మిట్లో బిమ్ స్టెక్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు నిర్ణయించ బడింది. ప్రతి సభ్య దేశం నుండి ఒక వాణిజ్య మండలి ఇందులో సభ్యత్వం పొందుతుంది. ఇది బిమ్ స్టెక్ ఫ్రీ ట్రేడ్ ఏగ్రిమెంట్ అమలును వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ,న్యూఢిల్లీలో ఈ చాంబర్ సెక్రటేరియట్ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. అధ్యక్ష పదవి రోటేషన్ పద్ధతిలో ఉంటుంది.

**భారతదేశానికి ప్రయోజనాలు:**

బిమ్ స్టెక్ ద్వారా భారత్ తన పొరుగు దేశాలతో సంబంధాలను బలోపేతం చేయడంలో, ఆర్థిక మరియు సాంకేతిక సహకారాన్ని పెంచడంలో, మరియు తన ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది చైనా వంటి దేశాల ప్రాభావాన్ని సమతుల్యం చేయడంలో కూడా సహాయపడుతుంది. బిమ్ స్టెక్ ద్వారా సభ్య దేశాల మధ్య సహకారం, అనుసంధానం, మరియు అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని, బే ఆఫ్ బెంగాల్ ప్రాంతాన్ని ఆర్థిక మరియు సాంకేతిక కేంద్రంగా అభివృద్ధి చేయడం సాధ్యమవుతుంది.

**తేజస్వి హైదరాబాద్**

## బిమ్ స్టెక్ ఆవిర్భావం - లక్ష్యాలు

బిమ్ స్టెక్ 1997 జూన్ 6న బాంకాక్ డిక్లరేషన్ ద్వారా స్థాపించబడింది. ప్రారంభంలో, ఇది బంగ్లాదేశ్, భారత్, శ్రీలంక, థాయిలాండ్లతో ప్రారంభమైంది. అదే ఏడాది డిసెంబర్ 22న మయన్మార్ చేరింది. 2004 ఫిబ్రవరిలో నేపాల్ మరియు భూటాన్ సభ్యత్వం పొందడంతో, ఇది బిమ్ స్టెక్ (బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ–సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ ) గా పునఃనామకరణం చేయబడింది. బిమ్ స్టెక్ యొక్క ప్రధాన లక్ష్యాలు సభ్య దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించడం, వాణిజ్యం, పెట్టుబడులు, రవాణా, శక్తి, పర్యాటకం, మరియు మత్స్య పరిశ్రమ వంటి రంగాల్లో సహకారాన్ని మెరుగుపరచడం. ఈ సంస్థ దక్షిణాసియా మరియు ఆగ్నేయాసియా దేశాల మధ్య వంతెనగా పనిచేస్తుంది, ప్రాంతీయ సమగ్రతను పెంపొందిస్తుంది.














# ఢిల్లీ హ్యాట్రిక్ విజయం..

# చెన్నై హ్యాట్రిక్ ఓటమి

## 15 ఏళ్ల తర్వాత చెన్నైపై ఢిల్లీ తొలి విజయం..!







ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు మరో దారుణమైన ఓటమిని చవిచూసింది. ఇవాళ సొంత గడ్డపై దారుణంగా ఓడిపోయింది చెన్నై సూపర్ కింగ్స్. ఇవ్వాళ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య కీలక మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్లో చెన్నైపై దిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ లో అన్ని రంగాల్లో విఫలమైన చెన్నై సూపర్ కింగ్స్%ొా%.ఢిల్లీ చేతిలో 25 పరుగుల తేడాతో దారుణంగా ఓడిపోయింది. ఈ దెబ్బకు సొంత గడ్డపైన 15 సంవత్సరాల తర్వాత ఢిల్లీ చేతిలో ఓడిపోయిన.. చెత్త రికార్డు నమోదు చేసుకుంది చెన్నై సూపర్ కింగ్స్.

184 పరుగుల లక్ష్యఛేదనలో సీఎస్కే 158/5 స్కోరుకే పరిమితమైంది. విజయ్ శంకర్ (69లిబీ 54 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే పోరాడాడు. రచిన్ రవీంద్ర (3), డేవాన్ కాన్వే (13), రుతురాజ్ గైక్వాడ్ (5), శివమ్ దూబె (18), రవీంద్ర జడేజా (2) పరుగులు చేశారు. ఎంఎస్ ధోనీ (30బీ 26 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) నాటౌట్గా నిలిచాడు. దిల్లీ బౌలర్లలో విప్రాజ్ నిగమ్ 2, మిచెల్ స్టార్క్, ముకేశ్ కుమార్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. దిల్లీకి ఇది వరుసగా మూడో విజయం కాగా.. చెన్నైకి హ్యాట్రిక్ ఓటమి. దిల్లీ జట్టు 15 ఏళ్ల తర్వాత చెన్నైలో సీఎస్కేను ఓడించడం విశేషం.

టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన దిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (77బీ 51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సు) అర్ధ శతకంతో అదరగొట్టాడు.

అభిషేక్ పోరెల్ (33బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. అక్షర్ పటేల్ (21బీ 14 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), సమీర్ రిజ్వీ (20బీ 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ (22లిబీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. సీఎస్కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, మతీశా పతిరన చెరో వికెట్ తీశారు.

**వరుస ఓటములతో సతమతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ లో%ొా% ఒకే ఒక్క విజయాన్ని నమోదు చేసుకున్న చెన్నై సూపర్ కింగ్స్.. వరుసగా మూడు మ్యాచ్లో ఓడిపోయింది. మొత్తం నాలుగు మ్యాచులు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ టీం రెండు పాయింట్లు దక్కించుకొని పాయింట్స్ టేబుల్ లో 8వ స్థానంలో నిలిచింది. అలాగే మైనస్ రన్ రేట్లో%ొా% చెన్నై సూపర్ కింగ్స్ కొనసాగుతోంది.

**15 ఏళ్ల తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ గ్రాండ్ విక్టరీ:** చెన్నై సూపర్ కింగ్స్ జట్టు పైన చెపాక్ స్టేడియంలో 15 సంవత్సరాల తర్వాత విజయం సాధించింది ఢిల్లీ క్యాపిటల్స్. ఇవాళ 25 పరుగుల తేడాతో విజయం సాధించిన ఢిల్లీ క్యాపిటల్స్ 2010 సంవత్సరం తర్వాత విజయాన్ని నమోదు చేసుకుంది. 2010 సంవత్సరంలో ఇదే చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టును చిత్తు చేసింది ఢిల్లీ క్యాపిటల్స్. అప్పటినుంచి ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. కానీ ఇవాళ చెన్నైని చిత్తు చేసి విజయం సాధించింది ఢిల్లీ క్యాపిటల్స్.

**17 ఏళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు విక్టరీ :** చెన్నై సూపర్ కింగ్స్ బ్యాడ్ టైం నడుస్తోంది. మొన్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేతిలో చెన్నై సూపర్ కింగ్స్ ఓడిపోయిన సంగతి తెలిసిందే. దీంతో 17 ఏళ్ల తర్వాత తొలి విజయాన్ని నమోదు చేసింది బెంగళూరు. చెపాక్ స్టేడియంలో 2008 సంవత్సరంలో.. చెన్నై పై బెంగళూరు విజయం సాధించింది. ఇక మొన్న జరిగిన మ్యాచ్లో 17 సంవత్సరాల తర్వాత చెన్నైని చిత్తు చేసింది బెంగళూరు.

**పాయింట్స్ టేబుల్ లో దుమ్ము లేపిన ఢిల్లీ క్యాపిటల్స్ :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్లో ఢిల్లీ క్యాపిటల్స్ అదర గొడుతోంది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్లో విజయం సాధించిన ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్స్ టేబుల్ లో టాప్ లోకి వచ్చేసింది. మూడు మ్యాచ్లు గెలవడంతో ఆరు పాయింట్లు ఖాతాలో వేసుకుంది ఢిల్లీ క్యాపిటల్స్. దీంతో పంజాబ్ రెండవ స్థానానికి పడిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్ ఎనిమిదవ స్థానంలో కొనసాగుతోంది. చివర్లో సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు ఉంది.


# పంజాబ్పై రాజస్థాన్ రాయల్స్ విజయం

## రాణించిన యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్ - 50 పరుగుల తేడాతో విజయం

చండీగడ్: ఐపీఎల్ ) 18 సీజన్లో హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన పంజాబ్ కింగ్సుకు రాజస్థాన్ రాయల్స్ షాక్ ఇచ్చింది. పంజాబ్పై రాజస్థాన్ 50 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 206 పరుగుల లక్ష్యఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 155 పరుగులే చేసింది. నేహాల్ వధేరా (62), మ్యాక్స్వెల్ (30) పరుగులు చేశారు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 3, సందీప్ శర్మ 2, మహీశ్ తీక్షణ 2, కార్తికేయ, హసరంగ చెరో వికెట్ తీశారు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన రాజస్థాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ (67బీ 45 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సు) ఈ సీజన్లో తొలిసారి హాఫ్ సెంచరీ బాదాడు. చివర్లో రియాన్ పరాగ్ (43లిబీ 25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సు) మెరుపులు మెరిపించాడు. కెప్టెన్ సంజు శాంసన్ (38బీ 26 బంతుల్లో 6 ఫోర్లు) రాణించాడు. నితీష్ రాణా (12), హెట్మయర్ (20), ధ్రువ్ జురెల్ (13బీ 5 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) పరుగులు చేశారు. పంజాబ్ బౌలర్లలో ఫెర్గూసన్ 2, అర్ష్దీప్, మార్కో యాన్సెన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

జైస్వాల్, శాంసన్ రాజస్థాన్కు శుభారంభం అందించారు. ఈ జోడీ తొలి వికెట్కు 89 పరుగులు జోడించింది. యాన్సెన్ వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో జైస్వాల్ వరుసగా రెండు సిక్సు బాదాడు. మరోవైపు, శాంసన్ నిలకడగా బౌండరీలు రాబట్టాడు. 10 ఓవర్లకు రాజస్థాన్ వికెట్ నష్టపోకుండా 85 పరుగులు చేసింది. ఫెర్గూసన్ వేసిన 11వ ఓవర్లో శాంసన్.. శ్రేయస్కు క్యాచ్ ఇచ్చాడు. చాహల్ వేసిన 12వ ఓవర్లో జైస్వాల్ వరుసగా ఫోర్, సిక్స్ కొట్టాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ (40 బంతుల్లో) అందుకున్నాడు. స్టాయినిస్ బౌలింగ్లో వరుసగా సిక్స్, ఫోర్ కొట్టిన యశస్వి.. ఫెర్గూసన్ బౌలింగ్లో క్లీన్బౌల్డ్ అయ్యాడు. నితీశ్ రాణాను మార్కో యాన్సెన్ వెనక్కి పంపాడు. 15 ఓవర్లకు రాజస్థాన్ 142/3తో నిలవగా.. తర్వాత రియాన్ పరాగ్, హెట్మయర్ దూకుడు పెంచారు. అర్ష్దీప్ బౌలింగ్లో పరాగ్ రెండు ఫోర్లు కొట్టాడు. ఫెర్గూసన్ వేసిన 17వ ఓవర్లో హెట్మయర్ సిక్స్ బాదాడు. యాన్సెన్ వేసిన 18వ ఓవర్లో పరాగ్ వరుసగా రెండు సిక్సర్లు బాదేశాడు. అర్ష్దీప్ వేసిన 19వ ఓవర్లో హెట్మయర్.. మ్యాక్స్వెల్కు క్యాచ్ ఇచ్చాడు.





# 'మహాకాళి'తో ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లోకి అక్షయ్ ఖన్నా



ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌ను ప్రేక్షకులను పరిచయం చేసిన 'హను-మాన్' పాన్-ఇండియా విజయం తర్వాత, ఈ ఫ్రాంచైజీలోని నెక్స్ట్ ప్రాజెక్టుల కోసం దేశవ్యాప్తంగా అంచనాలు పెరుగుతున్నాయి. ఇంతకు ముందు ప్రకటించిన మూడవ ప్రాజెక్ట్ మహాకాళి PVCUలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. RKD స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఇటీవల 'చావా'లో తన పవర్ ఫుల్ నటనతో చెరగని ముద్ర వేసిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా 'మహాకాళి' తారాగణంలో చేరబోతున్నారు. ఈ చిత్రంలో అతని సూపర్ హీరో యూనివర్స్ కి కొత్త కోణాన్ని, డెప్త్ యాడ్ చేయబోతోంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో 'మహాకాళి' ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది, పౌరాణిక ఇతివృత్తాలను వినూత్నమైన సూపర్ హీరో కథలతో బ్లెండ్ చేస్తుంది. దర్శకుడు, కీలక తారాగణం, సహా మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో రివిల్ చేయనున్నారు.



# 'కౌసల్య తనయ రాఘవ' ట్రైలర్

మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీలు వచ్చి చాలా కాలమే అవుతోంది. ప్రస్తుతం వెండితెరపై మాస్, మసాలా, యాక్షన్, కామెడీ చిత్రాలే కనిపిస్తున్నాయి. కానీ స్వచ్ఛమైన వింటేజ్ విలేజ్ లవ్ ఎమోషనల్ డ్రామాలు కనిపించడం లేదు. ఆ లోటుని భర్తీ చేసేందుకు 'కౌసల్య తనయ రాఘవ' చిత్రం రాబోతోంది. రాజేష్ కొంచాడా, శ్రావణి శెట్టి నటీనటులుగా ఏఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ పై కుటుంబమంతా కలిసి చూసే మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా అడపా రత్నాకర్ నిర్మిస్తున్న ఈ మూవీకి స్వామి పట్నాయక్ కథ, కథనం, దర్శకత్వం బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, టీజర్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో శనివారం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఆర్కే నాయుడు, చంటి, నిర్మాత రత్నాకర్ సంయుక్తంగా ఈ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్‌ను ఓపెన్ చేసిన తీరు.. కథను చెప్పిన తీరు.. పాత్రల్ని పరిచయం చేసిన విధానం బాగుంది. సీతారాములు, రావణుడు అనే కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారని అర్థం అవుతోంది. ఓ ఊరు.. అందులో హీరో, హీరోయిన్, విలన్ పాత్ర.. అయితే ఈ చిత్రంలో మాత్రం ప్రేమతో పాటుగా మంచి సందేశాన్ని ఇచ్చినట్టుగా అనిపిస్తుంది. చదువు ముఖ్యమని అంతర్లీనంగా సందేశాన్ని ఇచ్చాడు దర్శకుడు. 80వ దశకంలో జరిగిన కథను తెరపై మరింత అందంగా మల్చినట్టు అనిపిస్తుంది.



# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' లవ్లీ మెలోడీ

టీవీ యాంకర్ టర్నడ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' వేసవిలో ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, సాంగ్స్ విడుదలయ్యాయి. మేకర్స్ ప్రియమార సాంగ్ రిలీజ్ చేశారు. రధన్ సాంగ్ మెలోడీ కంపోజ్ చేశారు. రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించారు. శరత్ సంతోష్, లిప్సిక భాష్యం వోకల్స్ మెలోడీగా పనిచేశారు. ప్రదీప్ దీపికల కెమిస్ట్రీ, ఆన్-స్క్రీన్ పై చూశాక ప్రేక్షకులను మెప్పిస్తుందో లేదో చెప్పాలి. ప్రదీప్ తొలి చిత్రం లాగానే, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి విడుదలకు ముందే మ్యూజికల్‌గా హిట్ అవుతుందో లేదో చూడాలి. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్ గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్.

# త్వరలో అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'



అవార్డు విన్నింగ్ మూవీ ముత్తయ్య త్వరలో ఈటీవీ విన్ లో ప్రీమియర్ కు రెడీ అవుతోంది. సినిమాల్లో నటించాలనే కలగనే 70 ఏళ్ల వృద్ధుడి కథను తెరపై హృద్యంగా ఆవిష్కరించిందీ సినిమా. తన కలను నెరవేర్చుకునే క్రమంలో ఎన్నో అడ్డంకులు అధిగమించిన అతని జర్నీ ఎంతో స్ఫూర్తిని పంచుతుంది. ముత్తయ్య సినిమాను దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. ఈ చిత్రాన్ని హైలైఫ్ ఎంటర్‌టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. బలగం, బాపు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మౌనికా బొమ్మ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ముత్తయ్య సినిమా లండన్ లోని యుకె ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్లో వరల్డ్ ప్రీమియర్ గా ప్రదర్శితమైంది. 28వ కోల్ కతా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఇండియన్ లాంగ్వేజెస్ కేటగిరీలో ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, దుబాయ్ లోని మెటా ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ తొలి దర్శకుడు, ఇండిక్ చిత్రోత్సవాల్లో ఉత్తమ చిత్రం అవార్డులను గెలుచుకుంది. ఇది సౌత్ ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మాంట్రియల్ (కెనడా), హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ (న్యూ ఢిల్లీ) ఇండియా, ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ అల్బెర్టా (కెనడా), థర్డ్ యాక్షన్ ఫిల్మ్ ఫెస్టివల్ (కెనడా), సినిమాకింగ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (బంగ్లాదేశ్), ఇస్చియా గ్లోబల్ ఫెస్టివల్ (ఇటలీ)లలో కూడా ప్రదర్శించబడింది. ఈటీవీ విన్ లో ఈ చిత్రం ప్రీమియర్ కాబోతున్న సందర్భంగా దర్శకుడు భాస్కర్ మౌర్య మాట్లాడుతూ ఈటీవీ విన్ ద్వారా ముత్తయ్య చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం సంతోషంగా ఉంది. నా మొదటి సినిమా ముత్తయ్య అనేక చలన చిత్రోత్సవాలలో గొప్ప గుర్తింపు పొందినందుకు ఆనందంగా ఉంది. పలు అవార్డ్స్ మా మూవీకి దక్కాయి. ప్రేక్షకులు ముత్తయ్య సినిమాను ఆదరిస్తారని నమ్మకం ఉంది. కె సుధాకర్ రెడ్డి, కొత్త నటుడు అరుణ్ రాజ్ అద్భుతంగా నటించారు. అన్నారు.

# 'మ్యాడ్ స్క్వేర్' లాంటి సినిమాలు మరిన్ని రావాలి



ఈ వేసవికి ప్రేక్షకులకు వినోదాల విందుని అందిస్తూ, సంచలన విజయం సాధించిన చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందిన ఈ 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వుల జల్లు కురిపిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లతో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో విజయోత్సవ వేడుకను నిర్వహించారు నిర్మాతలు. ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అభిమానుల కోలాహలం నడుమ ఘనంగా జరిగిన ఈ వేడుకలో చిత్ర బృందం పాల్గొని తమ సంతోషాన్ని పంచుకుంది. ఎన్టీఆర్ మాట్లాడుతూ, "అభిమాన సోదరులందరికీ నమస్కారం. చాలాకాలం అయిపోయింది మిమ్మల్ని ఇలా కలిసి. ఈరోజు నాగవంశీ పుణ్యాన మనం ఇలా కలుసుకోగలిగాం. నవ్వించడం అనేది చాలా గొప్ప వరం. మనకు ఎన్నో బాధలున్నా, ఎన్ని కష్టాలున్నా ఒక మనిషి వచ్చి మనల్ని నవ్వించగలిగితే ఈ కష్టాల నుంచి బయటకు వెళ్ళిపోదాం కదా అనే ఆలోచన మన అందరికీ ఉంటుంది. అలా నవ్వించగలిగిన మనిషి చాలా అరుదుగా దొరుకుతారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ గా మనకు దొరికాడు ఇక్కడ. మ్యాడ్ 2 తో ఇంతటి భారీ విజయాన్ని అందుకున్న కళ్యాణ్ కి కంగ్రాచులేషన్స్. ఒక చిత్రాన్ని హిట్ చేసిన తర్వాత సీక్వెల్‌గా అంతకంటే గొప్పగా ప్రేక్షకులను రంజింపజేయడం చాలా కష్టం. కానీ కళ్యాణ్ అది సాధించగలిగాడు. ఎందుకంటే ఆయనది స్వచ్ఛమైన హృదయం. మీ గుండె ఆ స్వచ్ఛతను ఎప్పటికీ కోల్పోవద్దు. నాకు తెలిసి ఒక దర్శకుడికి కావాల్సిన గొప్ప గుణం అది. చాలా ప్యూర్‌గా కథను రాయగలగాలి. ఇలాంటి చిత్రాలు ఇంకెన్నో చేయాలని, మీ కెరీర్ లో అభివృద్ధి చెందాలని ఆ దేవుడిని మనసారా కోరుకుంటున్నాను. ఇలాంటి దర్శకుడికి అండగా నిలిచిన ఈ సినిమాకి పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరికీ కంగ్రాట్స్. ముఖ్యంగా ఫాదర్ రోల్ చేసిన మురళీధర్ అద్భుతంగా నటించారు. ఒక క్యారెక్టర్‌ని దర్శకుడు ఊహించుకొని రాసుకున్నప్పుడు దానిని నిజమైన పర్ఫామెన్స్ యాక్టర్ ఇవ్వగలిగినప్పుడు ఆ కిక్ ఎంత ఉంటుందో ఒక యాక్టర్‌గా నాకు తెలుసు. ఈ సినిమాకి పిల్లర్‌లా నిలిచిన మురళీధర్‌కి కంగ్రాట్స్. అలాగే ఆంథోనీ.

# "హృదయ కాలేయం" కి 11 ఏళ్ళు



"హృదయకాలేయం" సినిమాతో బర్నింగ్ స్టార్‌గా ప్రేక్షకుల అభిమానం పొందారు సంపూర్ణేష్ బాబు. దర్శకుడు సాయిరాజేశ్ రూపొందించిన ఈ సినిమా 11 ఏళ్ల కిందట రిలీజై సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమా 11వ యానివర్సరీ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో సంపూర్ణేష్ బాబు మీడియా మిత్రులతో మాట్లాడారు. బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ - సినిమా కల సాకారం చేసుకునేందుకు వందలాది మంది ప్రయత్నిస్తుంటారు. వారిలో నాకు ఒకరిగా అవకాశం, గుర్తింపు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా. నరసింహా చారిగా చిన్న పల్లెటూరి నుంచి వచ్చిన నన్ను హృదయకాలేయం సినిమాతో సంపూర్ణేష్ బాబుగా మార్చారు సాయి రాజేశ్ అన్న. ఆయనకు రుణపడి ఉంటాను. సాయి రాజేశ్ అన్న, ఆయన అమృత ప్రొడక్షన్స్ నాకు ఎప్పుడూ అండగా ఉంటాయి. సాయి రాజేశ్ అన్న కొంత టైమ్ పట్టినా నాతో మూవీ చేస్తా అన్నారు. హృదయ కాలేయం రిలీజ్ టైమ్ లో దర్శకులు రాజమౌళి చేసిన ట్వీట్ వల్ల నాకు ఎంతో గుర్తింపు దక్కింది. ఎప్పుడు కలిసినా రాజమౌళి సంపూ ఎలా ఉన్నావు అని పలకరిస్తారు. ఆయన సినిమాలో అవకాశం వస్తే అంతకంటే కావాల్సింది ఏముంది. హృదయ కాలేయం టైమ్ లో సందీప్ కిషన్ అన్న, మారుతి, తమ్మారెడ్డి భరద్వాజ ఎంతో సపోర్ట్ చేశారు. 11 ఏళ్లయినా ఇప్పటికీ హృదయ కాలేయం సినిమా గురించి ప్రేక్ష కులు మాట్లాడుకోవడం సంతోషంగా ఉంది. ఈ 11 ఏళ్లలో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించాను.

# వారియర్ లుక్‌లో నేషనల్ క్రష్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇవాళ రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విషెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ 'రేయి లోలోతుల' రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో రశ్మిక వారియర్ లుక్‌లో గన్, కత్తితో పవర్ ఫుల్‌గా కనిపిస్తోంది. 'రేయి లోలోతుల' పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు. ఈ పాటలో వచ్చే పోయెమ్‌ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. 'రేయి లోలోతుల' పాట ఎలా ఉందో చూస్తే - 'రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే, మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగమాగెనే, యెద జారెనే మనసా..' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట.

# 'అరి' నుంచి 'భగ భగ..' లిరికల్

ఆర్ వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, డా.తిమ్మప్ప నాయుడు పురిమెట్ల %ల్ఞాష్ట్ర.ఙ% నిర్మిస్తున్న సినిమా 'అరి'. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "పేపర్ బాయ్" చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన జయశంకర్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ 'అరి' సినిమా నుంచి 'భగ భగ..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'భగ భగ..' లిరికల్ సాంగ్ చాలా బాగుందన్న నాగ్ అశ్విన్...మూవీ టీమ్ కు తన బెస్ట్ విషెస్ అందించారు.



ఈ పాటను అనూప్ రూబెన్స్ బీట్ కంపోజ్ చేయగా..వనమాలి లిరిక్స్ రాశారు. షణ్ముక ప్రియ, రోహిత్ పీవీఎన్ఎస్ ఇంటెన్స్ గా పాడారు. 'భగ భగ..' సాంగ్ ఎలా ఉందో చూస్తే - 'మనిషేనా నువ్వు, ఏమైపోతున్నావు, మృగమల్లె మారి దిగజారి పోయావు, భగ భగ భగ భగ మండే నీలో ఏదో సెగ, అంతులేని ఏంటి దగా, మనిషేనా నువ్వు, ఏమైపోతున్నావు, మృగమల్లె మారి దిగజారి పోయావు..' అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. అరి' సినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల సిద్ధమవుతోంది.




**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**